సూర్య 19వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గురువారం | 8 జనవరి 2026 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 79
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య మాసం బహుళ పక్షం చవితి ఉ.10.43, మఖ సా.4.04, వర్జ్యం రా.12.11 నుండి 1.48 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.44 నుంచి 12.28 వరకు

## పెట్టుబడి వీడియోలు
# నకిలీవి

● నిర్మలా సీతారామన్ పేరిట సామాజిక మాధ్యమాలలో ప్రచారం ● స్పందించిన ఫ్యాక్ట్ చెక్ ● కేంద్రం కానీ, ఆర్థిక మంత్రికానీ ప్రోత్సహించడం లేదని వెల్లడి

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేరిట కొన్ని పెట్టుబడి వీడియోలు వైరల్ అవుతున్నాయి ఆమె కొన్ని పెట్టుబడి పథకాలకు ప్రచారం కల్పిస్తున్నట్టుగా వాటిల్లో ఉంది. దీనిపై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోకు చెందిన ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పందించింది. "సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోన్న ఆ వీడియోలు నకిలీవి. ఎలాంటి పెట్టుబడి పథకాలను కేంద్రం కానీ, ఆర్థిక మంత్రికానీ ప్రోత్సహించడం లేదు. అధికారిక పోర్టళ్లు, ఆర్బీఐ, సెబీ వంటి నియంత్రణ సంస్థల ద్వారా ఇలాంటి ప్రచారంలోని నిజానిజాలను ధ్రువీకరించుకోవాలి. అలాంటి ప్రకటనల్లో కనిపించే లింక్స్ను క్లిక్ చేసేముందు పరిశీలించుకోవాలి.



6 లో

## వెనెజువెలా ప్రజల శ్రేయస్సును
# భారత్ కోరుకుంటోంది



●అక్కడి పరిణామాలు ఆందోళనకరం ●'అమెరికా, వెనెజువెలా ప్రభుత్వాలు చర్చించాలి ● ప్రజల శ్రేయస్సు, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి ● భారత విదేశాంగ మంత్రి జైశంకర్ సూచన

వివరాలు-6లో

## భారత ప్రధాని మోడీ నాపట్ల
# సంతోషంగా లేరు

● భారత్ టారిఫ్‌లపై మరోసారి మాట్లాడిన ట్రంప్ ● అధిక సుంకాల కారణంగా మోడీలో ఆందోళన ● నావల్లే రష్యా నుంచి చమురు కొనుగోలును చాలా వరకు తగ్గించింది ● మా ఆంక్షలు రష్యాను తీవ్రంగా బాధిస్తున్నాయంటూ ట్రంప్ వ్యాఖ్యలు



6 లో

## ఇందిరమ్మ ఇళ్లు రానివారికి
# గుడ్‌న్యూస్

### త్వరలోనే మరో విడత..
### మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

ఇందిరమ్మ ఇళ్లు రాని వారికి తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. త్వరలోనే మరో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు చేయనున్నట్లు ప్రకటించింది. ఇక ఇప్పటికే మంజూరైన ఇళ్లను త్వరగా పూర్తి చేసేలా అధికారులను పరుగులు పెట్టిస్తోంది. మరోవైపు.. మార్చి నెలాఖరు నాటికి మోడల్ కాలనీని పూర్తి చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు.



2 లో

## రాహుల్ గాంధీపై కేటీఆర్
# దిగజారుడు వ్యాఖ్యలు

● దిగజారిన రాజకీయానికి నిదర్శనం
● మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్



2 లో

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై మాజీ మంత్రి కేటీఆర్ ఉపయోగించిన భాష తీవ్రంగా అభ్యంతరకరమని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. రాజకీయ విమర్శలకు ఒక హద్దు ఉంటుందని, ఆ హద్దును దాటుతూ వ్యక్తిగత దూషణలకు దిగడం కేటీఆర్ అసహనం పరాకాష్టకు చేరినట్టు స్పష్టం చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ఇటీవలి వరుస ఓటములతో ఓపిక కోల్పోయిన కేటీఆర్, రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా తాను "పెద్దోడు" అయిపోయినట్టుగా భావిస్తున్నారని ఎద్దేవా చేశారు.

## మా ప్రభుత్వం వరంగల్‌ను రెండో
# రాజధానిగా చూస్తోంది



2 లో

వరంగల్‌ను తమ ప్రభుత్వం రాష్ట్రానికి రెండో రాజధానిగా చూస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మంత్రి సీతక్క తో కలిసి హనుమకొండలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉమ్మడి వరంగల్ జిల్లాలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నామని పేర్కొన్నారు. భద్రకాళి ఆలయ పునరుద్ధరణ, మాడవీధుల పనులు త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. ఇక కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను అభివృద్ధి చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. వరంగల్‌లో నాలుగు, డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రూ.4 వేల కోట్ల నిధుల విడుదలకు అనుమతినిచ్చిందని తెలిపారు.

## జనవరి 13 నుండి అంతర్జాతీయ
# కైట్ స్వీట్ ఫెస్టివల్

● హాట్ ఎయిర్ బెలూన్ షో, డ్రోన్ షో - 2026 నిర్వహిస్తాం
● పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



2 లో

హైదరాబాద్ గ్లోబల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇందులో భాగంగానే ప్రతి యేటా కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని ఈసారి జనవరి 13-15వ తేదీ వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌడ్స్ లో కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ నిర్వహించబోతున్నామని, జనవరి 13-14 తేదీల్లో గచ్చిబౌలిలో డ్రోన్ షో నిర్వహిచబోతున్నామని చెప్పారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## పొలంలోని చెత్తతో
## 'బయో-బిటుమెన్ల ఉత్పత్తి



6 లో

● ఇక తగలబెట్టాల్సిన పనిలేదు వేల కోట్లు, సంపాదించొచ్చు ● ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలచిన భారత్ ● కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ

రైతులు పంట కోశాక మిగిలిన గడ్డిని, చెత్తను ఏం చేయాలో తెలియక తగలబెడుతుంటారు. గడ్కరీ చెప్పిన ఆ గుడ్ న్యూస్ ఏంటంటే వాణిజ్య అవసరాల కోసం 'బయో-బిటుమెన్లను ఉత్పత్తి చేయడంలో భారతదేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలిచిందని గడ్కరీ ప్రకటించారు.

# ఆదివారమే కేంద్ర బడ్జెట్

● జనవరి 28 నుంచే పార్లమెంట్ సమావేశాలు! ● రెండు విడతల్లో జరగనున్న సమావేశాలు ● జనవరి 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత ● మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు రెండో విడత



పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈనెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. 2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర బడ్జెట్ను ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. ఈ మేరకు రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సారథ్యంలోని పార్లమెంటు వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అయితే తేదీలపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఈ బడ్జెట్ సమావేశాలు రెండు విడతల్లో జరగనున్నాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. తొలి విడత పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈనెల 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 13 వరకు, రెండోవిడత సమావేశాలు మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు జరగనున్నాయి.



3 లో

## ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాల
# ఇష్టారాజ్యం

● సంక్రాంతి సందర్భంగా భారీగా చార్జీల పెంపు ● పలు రూట్లలో నాలుగు రెట్ల పెంపు ● డిమాండ్‌ను సొమ్ము చేసుకుంటున్న పరిస్థితి ● అనుమతి, ఫిట్‌నెస్ లేకున్నా రాకపోకలు

పండుగ వేళ సొంతూళ్లకు వెళ్లి అయిన వారితో సంతోషంగా గడపాలనుకుంటున్న సిటీజనులకు చుక్కలు కనిపిస్తున్నాయి. టికెట్ల బుకింగ్ సమయంలోనే వారి ఆనందం ఆవిరవుతోంది. డిమాండ్ ఎక్కువగా ఉండడంతో ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానికి టికెట్ల ధరలు పెంచుతున్నాయి. సాధారణ రోజులతో పోలిస్తే మూడు, నాలుగు రెట్లు.. కొన్ని ట్రావెల్స్ ఐదు రెట్లు అంతకంటే ఎక్కువ మొత్తం వసూలు చేస్తున్నాయి.



7 లో



# ఇందిరమ్మ ఇళ్లు రానివారికి గుడ్‌న్యూస్

**త్వరలోనే మరో విడత.. మంత్రి పొంగులేటి కీలక ప్రకటన**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇందిరమ్మ ఇళ్లు రాని వారికి తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. త్వరలోనే మరో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు చేయనున్నట్లు ప్రకటించింది. ఇక ఇప్పటికే మంజూరైన ఇళ్లను త్వరగా పూర్తి చేసేలా అధికారులను పరుగులు పెట్టిస్తోంది. మరోవైపు.. మార్చి నెలాఖరు నాటికి మోడల్ కాలనీని పూర్తి చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన మంత్రులు పొంగులేటి, ఉత్తమ్.. అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గూడు లేని ప్రతి పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న భారీ ఇందిరమ్మ ఇళ్ల సముదాయాన్ని పరిశీలించారు. మార్చి 31వ తేదీ నాటికి 2,160 ఇళ్లతో కూడిన మోడల్ కాలనీని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాజకీయాలకు తావులేకుండా అర్హులైన పేదలకు మాత్రమే ఇళ్లు కేటాయిస్తామని ఈ సందర్భంగా మంత్రులు స్పష్టం చేశారు. మార్చి 31 నాటికి మోడల్ కాలనీ సిద్ధం: మంత్రి పొంగులేటి హుజూర్‌నగర్ సమీపంలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇళ్లను దేశానికే ఆదర్శంగా నిలిచే మోడల్ కాలనీగా తీర్చిదిద్దాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి మార్చి 31వ తేదీ నాటికి లబ్ధిదారులకు అందజేయాలని స్పష్టం చేశారు. ఈ నెలాఖరులోగా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్‌ను సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే రూ. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని.. ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ నెలలో మరో విడత ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖను నిర్వీర్యం చేసిందని.. తాము అధికారంలోకి రాగానే లబ్ధిదారులకు ప్రతి సోమవారం క్రమం తప్పకుండా బిల్లులు చెల్లిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా



మాట్లాడిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. 2012లో తాను మంత్రిగా ఉన్నప్పుడే ఈ ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగిందని గుర్తు చేశారు. గత 10 ఏళ్లలో నిలిచిపోయిన పనులను ఇప్పుడు తమ ప్రభుత్వం పూర్తి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కాలనీలో కేవలం ఇళ్లే కాకుండా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు వంటి అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కేవలం మెరిట్ ప్రాతిపదికన, రాజకీయాలకు అతీతంగా ఇళ్ల కేటాయింపు జరుగుతుందని స్పష్టం చేశారు.





# రాహుల్ గాంధీపై కేటీఆర్ వ్యాఖ్యలు

- దిగజారిన రాజకీయానికి నిదర్శనం
- మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై మాజీ మంత్రి కేటీఆర్ ఉపయోగించిన భాష తీవ్రంగా అభ్యంతరకరమని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. రాజకీయ విమర్శలకు ఒక హద్దు ఉంటుందని, ఆ హద్దును దాటుతూ వ్యక్తిగత దూషణలకు దిగడం కేటీఆర్ అసహనం పరాకాష్టకు చేరినట్టు స్పష్టం చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ఇటీవలి వరుస ఓటములతో ఓపిక కోల్పోయిన కేటీఆర్, రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా తాను "పెద్దోడు" అయిపోయినట్టుగా భావిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు-ప్రతివిమర్శలు సహజమని, కానీ వ్యక్తిగత తీవ్రతతో, మనసుకు సంబంధించిన అంశాలపై అనుచిత భాష వాడటం రాజకీయ శిష్టాచారానికి విరుద్ధమని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమని మంత్రి గుర్తుచేశారు. స్వేచ్ఛా సమరంలో, అనంతరం దేశ ఐక్యత కోసం ప్రాణాలర్పించిన మహనీయుల వారసత్వం ఆ కుటుంబమని పేర్కొన్నారు. అలాంటి నాయకుడిపై దిగజారిన భాషతో విమర్శించడం ద్వారా కేటీఆర్ తన గౌరవాన్నే కోల్పోతున్నారని హెచ్చరించారు. "రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు ఉంటాయి. విధానాలపై పోరాటం చేయాలి. కానీ అసహనం, ఫ్రస్టేషన్‌ను భాష రూపంలో బయటపెట్టడం ద్వారా ప్రజల ముందు మీ నిజ స్వరూపమే బయటపడుతోంది" అని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ తరహా వ్యాఖ్యలను తక్షణమే మానుకోవాలని ఆయన సూచించారు. రాహుల్ గాంధీపై ఇలాంటి విమర్శలు కొనసాగిస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని మంత్రి హెచ్చరించారు. ఇప్పటికే ప్రజలు అనేకసార్లు కేటీఆర్‌కు బుద్ధి చెప్పారని గుర్తుచేస్తూ, భవిష్యత్తులోనైనా బాధ్యతాయుతంగా మాట్లాడాలని సూచించారు.

# జనవరి 13 నుండి అంతర్జాతీయ కైట్ స్వీట్ ఫెస్టివల్

- హాట్ ఎయిర్ బెలూన్ షో, డ్రోన్ షో - 2026 నిర్వహిస్తాం
- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ గ్లోబల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇందులో భాగంగానే ప్రతి యేటా కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని ఈసారి జనవరి 13-15వ తేదీ వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ నిర్వహించబోతున్నామని, జనవరి 13-14 తేదీల్లో గచ్చిబౌలిలో డ్రోన్ షో నిర్వహించబోతున్నామని చెప్పారు. ఇవాళ సచివాలయంలో మీడియాతో మాట్లాడిన మంత్రి.. కైట్ ఫెస్టివల్‌లో 19 దేశాలకు చెందిన 40 మంది పాల్గొంటారని, డ్రోన్ షో లో భాగంగా ఆకాశ్యానికి ఎదో! ఈజీ డ్రోన్లతో గగనతల విన్యాసాలు ఉంటాయని, తెలంగాణ పర్యాటక ప్రాంతాల డిజిటల్ ప్రదర్శన ఉంటుందని చెప్పారు. ఈ ఏడాది కొత్తగా జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ నిర్వహిస్తామన్నారు. ఈ ఈవెంట్స్ కు అందరూ రావాలని పిలుపునిచ్చారు. బతుకమ్మ పండగలో గిన్నిస్ బుక్ రికార్డు సాధించామన్నారు. పర్యాటక రంగంలో తెలంగాణ వెనుకబడి ఉందని రాష్ట్రంలో కనీస అవసరాలు లేని ప్రాంతాలు చాలా ఉన్నాయని మంత్రి చెప్పారు. టూరిజంలో ప్రపంచ దేశాలను ఆకర్షించాలన్నారు. పెట్టుబడులు ఆకర్షించి వివిధ ప్రాంతాలు అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. పర్యాటక, మెడికల్, ఎకో, టెంపుల్, టూరిజంలో పెట్టుబడుల ఆకర్షిస్తామని చెప్పారు. పర్యాటక రంగాన్ని బలోపేతం చేస్తున్నామని ప్రైవేట్ సంపదను ప్రజలకు దగ్గర చేస్తున్నామన్నారు. ప్రపంచంలో చాలా దేశాలు టూరిజంపై ఆధారపడ్డాయని తెలంగాణ మాత్రం అడుగున ఉన్నామన్నారు. రాష్ట్రంలో గొప్ప గొప్ప కట్టడాలు పర్యాటకులకు తెలియజేయాలన్నారు.

**పర్యాటకం:** ఆర్థిక, సామాజిక చుక్కాని

పర్యాటకం అంటే కేవలం వినోదం కాదు, ఇది రాష్ట్ర ఆర్థిక రంగానికి చుక్కాని. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిస్తూ రెవెన్యూను, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తుంది. పటిష్టమైన అభివృద్ధి ప్రత్యక్షంగా, పరోక్షంగా వివిధ రంగాలను ప్రభావితం చేస్తుంది. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు అవకాశమిస్తుంది. ప్రపంచాన్ని కొత్తగా చూడటం ఎలాగో నేర్పుతుంది. హోటళ్లు, రవాణా, రిటైల్ షాపులు దీనిపై ఆధారపడి లబ్ధి పొందుతాయి. అంతేకాదు 'క్రాస్ కల్చరల్ ఇంటరాక్షన్' ఇది వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, నేపథ్యాలు ఉన్నవారి మధ్య బంధం బలపడేలా చేస్తుంది. పర్యాటకం కోసం ఏర్పాటు చేసే రహదారులు, ఎయిర్‌పోర్టులు, తాగునీరు, పారిశుధ్య సేవల అభివృద్ధి స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది.

**తెలంగాణ పర్యాటక మహర్దశ - సాధించిన విజయాలు**

నూతన పర్యాటక విధానం (2025-2030): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్త సమతుల్య అభివృద్ధి కోసం 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను (ఎస్‌టిఏ) గుర్తించాం. లి భారీ పెట్టుబడులు: టూరిజం కాంక్లేవ్, గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ. 22,324 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా సుమారు 90,000 ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం. రికార్డుల వైభవం: బతుకమ్మ ఉత్సవాల్లో 19.44 మీటర్ల ఆతిపెద్ద బతుకమ్మ, 1,354 మంది మహిళలతో నృత్యం ద్వారా రెండు గిన్నిస్ రికార్డులు సాధించి తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశాం. సురక్షిత రాష్ట్రం: మిస్ వరల్డ్ వేడుకలు, గ్లోబల్ సమ్మిట్‌ల నిర్వహణతో తెలంగాణ పెట్టుబడులకే కాదు, వ్యాపారానికి, పర్యటనకు అత్యంత "సురక్షితమైన రాష్ట్రం" అని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.

**సంక్రాంతి సంబరాలు - 2026 కార్యక్రమాలు**

మన పండుగలు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఈ సంక్రాంతికి "అతిథి దేవోభవ" అనే ఆతిథ్య సంస్కారంతో ఆతిథ్య రంగం సిద్ధంగా ఉంది. అంతర్జాతీయ పతంగుల పండుగ (జనవరి 13-15) సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఈ ఉత్సవంలో ఇండోనేషియా, ఆస్ట్రేలియా, కెనడా, శ్రీలంక, కంబోడియా, థయిలాండ్, కొరియా, జపాన్, పోర్చుగల్, వియత్నాం, మలేషియా, ఇటలీ, స్విట్జర్లాండ్, అల్జీరియా, సింగపూర్, రష్యా, ఉక్రెయిన్ & ఫ్రాన్స్ వంటి 19 దేశాలకు చెందిన 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అలాగే భారతదేశంలోని 15 రాష్ట్రాల నుండి 55 మంది జాతీయ కైట్ ఫ్లయర్స్ పాల్గొంటారు. రాత్రి వేళ ఆకాశంలో వెలుగులు విరజిమ్మే "నైట్ ఫ్లైయింగ్" కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణ. తెలంగాణ స్థానిక సంస్కృతిని ప్రోత్సహించేలా రాష్ట్ర సాంప్రదాయ కళా రూపాలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. వేదిక వద్ద సుమారు 100 చేనేత, హస్తకళల స్టాల్స్, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల రుచులతో కూడిన 60 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నాం.

**మిఠాయిల పండుగ:**

కల్చర్ లాంగ్వేజ్ ఇండియన్ కన్వెన్షన్ సహకారంతో జరిగే ఈ ఉత్సవంలో ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడిన వారు తమ ఇళ్లలో తయారు చేసిన 1,200 కంటే ఎక్కువ రకాల మిఠాయిలను ప్రదర్శిస్తారు. హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ - జనవరి 16-18:



పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జనవరి 16 నుండి 18 వరకు నిర్వహించబడుతుంది. బెల్జియం, దేశాలనుండి నుంచి వచ్చే అంతర్జాతీయ స్థాయి 15 బెలూన్లతో ప్రదర్శన. మొదటి రోజు హైదరాబాద్ శివార్లలో, సాయంత్రం వేళ పరేడ్ గ్రౌండ్స్‌లో "నైట్ గ్లో బెలూన్ల" ప్రదర్శన ఉంటుంది.

**డ్రోన్‌షో - జనవరి 16-17**

జనవరి 16 & 17 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలో అత్యాధునిక డ్రోన్లు, మల్టీ-కలర్ లైట్లు, గగనతల విన్యాసాలతో ఈ షో సాగనుంది. ఇది భారతీయ సాంస్కృతిక వారసత్వం నుండి ఆధునిక ఆవిష్కరణల వరకు సాగిన ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది. ముఖ్య అంశాలు: ఎల్‌ఈడీ-లైట్లతో కూడిన రేసింగ్, భారీ స్క్రీన్‌పై లైవ్ వీడియో ఫీడ్స్, డ్రోన్లతో సాకర్ ఆట &తెలంగాణ పర్యాటక ప్రాంతాల ప్రదర్శన చెప్పబడుతుంది.

**2026 లక్ష్యాలు:** హెలి టూరిజం: హైదరాబాద్ - సోమశిల - శ్రీశైలం సర్క్యూట్‌లో పూర్తిస్థాయి హెలి టూరిజం సేవలు అందుబాటులోకి వస్తాయి. వెడ్డింగ్ డెస్టినేషన్స్: నాగార్జున సాగర్, సోమశిల, బస్వాపూర్ ప్రాంతాలను ప్రపంచ స్థాయి వెడ్డింగ్ డెస్టినేషన్లుగా తీర్చిదిద్దడం.

**మెడికల్ టూరిజం:** హైదరాబాద్‌ను గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్‌గా మార్చడానికి ప్రత్యేక సౌకర్యాల కల్పన.

పర్యాటకుల భద్రత కోసం "టూరిస్ట్ పోలీసు",

పర్యాటకం అంటే కేవలం సందర్శన కాదు, అది ఒక అనుభూతి. అది మనల్ని మూసధోరణుల నుంచి బయటపడేలా చేసి, మానసిక వికాసానికి, ఉత్సాహానికి దోహదపడుతుంది. వారసత్వ కట్టడాల పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ మా ప్రభుత్వ బాధ్యత. మన పర్యాటకానికి యువత, టెక్కీలు, మీడియా, సెలబ్రిటీలు మరియు ఇన్ఫ్లుయెన్సర్లు రాయబారులుగా మారి "తెలంగాణ జరూర్ ఆనా" (తెలంగాణకు తప్పక రండి) అనే ఆత్మీయ పిలుపును ప్రపంచానికి చాటాలని కోరుతున్నాను అని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.

## మా ప్రభుత్వం వరంగల్‌ను రెండో రాజధానిగా చూస్తోంది

**మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వరంగల్‌ను తమ ప్రభుత్వం రాష్ట్రానికి రెండో రాజధానిగా చూస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మంత్రి సీతక్క తో కలిసి హనుమకొండలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నామని పేర్కొన్నారు. భద్రకాళి ఆలయ పునరుద్ధరణ, మాడవీధుల పనులు త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. ఇక కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును అభివృద్ధి చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. వరంగల్‌లో నాలుగు, డ్రైనేజ్ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రూ.4 వేల కోట్ల నిధుల విడుదలకు అనుమతినిచ్చిందని తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు సంబంధించి భూసేకరణ కార్యక్రమం రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ చేసిన పర్యవేక్షణ పూర్తి అయిందని, అందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. వరంగల్ పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన కార్పొరేట్ కు దీటుగా ఆసుపత్రి నిర్మాణాన్ని ఎలా పూర్తి చేయాలనే అంశంపై ఇవాళ సమావేశంలో చర్చించామని అన్నారు. నాటి ప్రభుత్వం ఆర్భాటంగా మొదలుపెట్టిన ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు అందజేస్తామని తెలిపారు. వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించిన భూసేకరణ నిలిచిపోయిందని, త్వరలోనే ఆ విషయంపై కూడా చర్చిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## సీఎం కప్-2025 సెకండ్ ఎడిషన్ పోస్టర్‌ను

# ఆవిష్కరించిన సీఎం

**పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సీఎం కప్-2025 సెకండ్ ఎడిషన్ పోస్టర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, పాల్గొన్నారు. ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామ స్థాయి, 28 నుంచి31 వరకు మండల స్థాయి, ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయి, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయి, ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతాయి. శాట్స్ మొత్తం 44 రకాల క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నది.

## యుద్ధ ప్రాతిపదికన మేడారం ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేశాం..!



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : యుద్ధ ప్రాతిపదికన మేడారం ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తయ్యాయని మంత్రి సీతక్క అన్నారు. ఆలయ పునర్నిర్మాణ పనులకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 19న ఉదయం 7 గంటలకు మేడారం ఆలయాన్ని సీఎం ప్రారంభిస్తారని వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై జరిగిన రివ్యూ మీటింగ్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వరంగల్ జిల్లా అభివృద్ధికి రేవంత్ రెడ్డి ఎంతో సహకరిస్తున్నారన్న సీతక్క మేడారం మహాజాతరకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు. హైదరాబాద్ తో పోల్చుకొని హైదరాబాద్ తర్వాత మన అంత స్థాయిలో డెవలప్ చేసే విధంగా ఒక సంకల్పాన్ని పెట్టుకొని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతోటి ఎయిర్ పోర్ట్ ను కూడా ఇక్కడికి తీసుకురావడం.. వారికి ఉమ్మడి వరంగల్ జిల్లా గారి మీద ఉన్నటువంటి అభిమానానికి నిదర్శనం అన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో కబడ్డీకి మంచి ఆదరణ

- క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోన్న ప్రభుత్వం
- భద్రాద్రి కొత్తగూడెంలో జాతీయ కబడ్డీ పోటీలను ప్రారంభించిన మంత్రులు వాకిటి శ్రీహరి, సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 69 వ ఎస్ జి ఎఫ్ అండర్ 17 బాలుర జాతీయ కబడ్డీ ఛాంపియన్ షిప్ ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏడుళ్ల బయ్యారం లో కంది చారిటబుల్ ట్రస్ట్, మోరి టెక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఇక్కడి వాతావరణాన్ని చూస్తుంటే సంక్రాంతి పండగ ముందే వచ్చినట్లున్నారు. బయ్యారం లో జరిగే కబడ్డీ ని దేశం మొత్తం చూసేలా చేయాలన్నారు. గతేడాది నవంబర్ లో ఇదే వేదిక పై రాష్ట్ర స్థాయి బాలబాలిక కబడ్డీ పోటీలు విజయవంతంగా నిర్వహించారని మంత్రి గుర్తు చేశారు. దేశం నలుమూలల నుండి వచ్చిన 33 జట్లు బయ్యారం లో కబడ్డీ ఆట లో పాల్గొనడం ఆనందదాయకమన్నారు. మట్టి వాసనతో కూడిన అద్భుతమైన క్రీడ కబడ్డీ అన్నారు. కబడ్డీ కేవలం ఆట మాత్రమే కాదు అది మన దేశ సంస్కృతిలో ఒక భాగం అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టిన ఈ క్రీడ కు నేడు పట్టణ ప్రాంతాల్లో, జాతీయ అంతర్జాతీయ స్థాయి లో గుర్తింపు వచ్చిందన్నారు. కబడ్డీ ఆట ను చూసేవారికి కూడా ఉత్సాహం వస్తుందని తెలిపారు. కబడ్డీ ఆడటానికి కేవలం శారీరక బలం మాత్రమే కాకుండా ప్రత్యర్థి నుండి వేగంగా ఎలా తప్పించుకోవాలో కూడా అవసరం అని అభిప్రాయపడ్డారు. కబడ్డీ ఆటకు ఏకాగ్రత, క్రమశిక్షణ చాలా అవసరమన్నారు. కబడ్డీ ఆట కు ఇప్పుడు భారత దేశం లో క్రికెట్ కు ఉన్నంత ఆదరణ ఉందని,క్రికెట్‌లో లాగా కబడ్డీ లో ప్రో కబడ్డీ లీగ్ లు కూడా వచ్చాయన్నారు. కబడ్డీ ఆట తో కూడా మంచి గుర్తింపు పొందవచ్చని మంత్రి తెలియజేశారు. ఈ పోటీల్లో ముందుగా మధ్యప్రదేశ్, హరియాణా జట్ల మధ్య జరిగే పోటీ ని లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి తో పాటు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, రాహుల్, నిర్వాహకులు విశ్వ భరత్ రెడ్డి లు పాల్గొన్నారు.

## 5 రోజుల అసెంబ్లీలో బీసీల ఊసెత్తని పాలక ప్రతిపక్షాలు!

- 42% బీసీ రిజర్వేషన్లపై ఎందుకీ దోబూచులాట?
- అధికారంలో ఉన్నా బాధ్యత లేదు ప్రతిపక్షంలో ఉన్నా పోరాటం లేదు!
- కోట్లాది బీసీ కుటుంబాల ఆకాంక్షలు సభ గడపలకే పరిమితమా
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఐదు రోజుల పాటు సాగిన తెలంగాణ శాసనసభ సమావేశాలు ముగిశాయి. కానీ రాష్ట్ర జనాభాలో అత్యధిక వాటా ఉన్న బీసీ వర్గాల కీలక సమస్య ఐ 42 శాతం రిజర్వేషన్ల అంశం మాత్రం సభలో దాదాపు చర్చకే రాలేదు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అయినా, ప్రధాన ప్రతిపక్షం అయినా ఈ అంశంపై స్పష్టమైన వైఖరి ప్రదర్శించడంలో ఘోరంగా విఫలమయ్యాయని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో అసెంబ్లీ సమావేశాల దాకా వచ్చేసరికి గాలిలో కలిసిపోయాయని విమర్శించారు. బీసీ సంక్షేమమని చెప్పే పెద్ద మాటలు చెప్పిన నాయకులు, సభలో మాత్రం నోరు విప్పకపోవడం అవమానకరమని తెలిపారు. ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ప్రతిపక్షం కూడా బీసీ రిజర్వేషన్ల అంశాన్ని గట్టిగా లేవనెత్తకపోవడం తీవ్ర చర్చకు దారితీసిందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అమలు చేయని పార్టీలో ప్రతిపక్షంలోకి వచ్చాకైనా ఎందుకు పోరాడటం లేదు?" అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చి, అదే బీసీల హక్కుల విషయానికి వచ్చే సరికి పాలకప్రతిపక్షాలు ఒకరినొకరు తప్పించుకునే డోబూచులాట రాజకీయాలు ఆడుతున్నాయని విమర్శించారు. రిజర్వేషన్ల అంశం కేంద్రానికి లేఖలు, కోర్టు కేసులు, అధ్యయనాల పేరుతో వాయిదా పడుతూనే ఉందని, ప్రత్యేకించి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోవడం బీసీల్లో తీవ్ర అసంతృప్తికి కారణమవుతున్నాయన్నారు. "ఎన్నికల దగ్గర పడితే హామీలు అసెంబ్లీకి వచ్చేసరికి మౌనం" అనే ప్రస్తుతం రాజకీయ పార్టీల వైఖరని మండిపడ్డారు.

**బీసీ ఉద్యమానికి కొత్త దశ?**

అసెంబ్లీ సమావేశాల్లో న్యాయం జరగకపోవడంతో బీసీల దశలని ఎంపీ ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ఉద్ధృతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో తమ సంఖ్యాబలం ఉన్నప్పటికీ హక్కులు సాధించుకోలేకపోతున్నామన్న ఆవేదన బీసీ యువతలో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. 42% బీసీ రిజర్వేషన్లపై స్పష్టమైన తీర్మానం ఎప్పుడు? అసెంబ్లీ వేదికగా బీసీల హక్కులపై నిజమైన చర్చ ఎప్పుడు? ఈ ప్రశ్నలకు పాలకప్రతిపక్షాలు సమాధానం చెప్పే దాకా బీసీల అసంతృప్తి రాజకీయ భూకంపంగా మారే అవకాశముందని గవ్వల భరత్ కుమార్ హెచ్చరించారు.

# సుప్రీం కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా రేవంత్ సర్కార్

- ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి
- దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్డమూరి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఎస్సీ వర్గీకరణ పైన 2025 న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కు వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్, చంద్రబాబు టీడీపీ, ఎన్డీఏ సర్కార్ చేసిన ఎస్సీ వర్గీకరణ చట్టం ను తక్షణమే రద్దు చేయాలని దళిత బహుజన పార్టీ (డిబిపి) జాతీయ అధ్యక్షులు :సుప్రీం కోర్టు అడ్వకేట్ వడ్డమూరి. కృష్ణ స్వరూప్ డిమాండ్ చేశారు. ఆర్టికల్ 341 ని పార్లమెంట్ సవరించకుండా ఎస్సీ వర్గీకరణ చేసుకొనే అధికారం లేదన్నప్పటికీ.. ఏ పవ వర్గీకరణ రాష్ట్రాలు చేసుకొనే సమయం లో అమికలల్ సర్వే చేయాలని.. ప్రస్తుత ఎస్సీ కుల.. ఉప కులాల జనాభా లెక్కలు.. వారి విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబాటు తనం, ప్రాతినిధ్యం అవకాశాలను పరిగణలోకి తీసుకోవాలని సుప్రీం కోర్టు తన జడ్జిమెంట్ లో స్పష్టంగా చెప్పినప్పటికీ.. 2011 జనాభా లెక్కల ప్రకారం రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేసి ఎస్సీ జాబితా లోని 58 కులాల బోషిక ను డెబ్బతీ సారిని అందోళన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు ఆదేశాలను సైతం దిక్కరించటాని కృష్ణ స్వరూప్ తెలిపారు. అక్రమంగా చేసిన ఎస్సీ వర్గీకరణ చట్టం ను రద్దు చేయాలని సుప్రీం కోర్టు లో రివ్యూ పిటిషన్.. మరియు హైదరాబాద్, అమరావతి రెండు హై కోర్టు ల్లో ను పెండింగ్ లో ఉందన్నారు.సుప్రీం కోర్టు ఆదేశాలకు వ్యతిరేకం గా వర్గీకరణ చట్టం చేయడాని బాధ్యులు అవి రెండు రాష్ట్ర సర్కార్ సీఎం ల మీద కోర్టు దిక్కరణ క్రింద కేసులు నమోదు చేసి ప్రస్తుత ఎస్సీ వర్గీకరణ చట్టం ను రద్దు చేసేవరకు దళిత బహుజన పార్టీ పోరాటం చేస్తుందని డిమాండ్ చేశారు. ఎస్సీ కులాల వర్గీకరణ చేసి 58 కులాల విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాకుండా మనువాద దొంగట సర్కార్ లు కుట్ర చేసారని తెలిపారు. వర్గీకరణ ను రద్దు చేయాలని రెండు సర్కార్ లను డిమాండ్ చేస్తూ మార్చి 31 న చలో హైదరాబాద్.. అమరావతి లో సచివాలయం వద్ద నిరసన చే పడతామని తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమం నిర్వహణ కోసం ఈ నెలాఖరు లో వివిధ పక్షలు తో ఐక్య కార్యచరణ సమావేశం నిర్వహిస్తామని కృష్ణ స్వరూప్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్.. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి. ఎస్. రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లు నక్కా దేవేందర్. పి. మోహన్ రావు,దళిత బహుజన పార్టీ నాయకులు చిట్టెటి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# మంచు దుప్పట్లో కొండలు

- ఘాట్ రోడ్డు మలుపులు
- అబ్బురపరిచే హార్స్లీహిల్స్ అందాలు
- కిటకిటలాడుతున్న ఆంధ్రా ఊటీ
- సముద్ర మట్టానికి 4 వేల 312 అడుగుల ఎత్తులో హార్స్లీ

కడప: ఘాట్ రోడ్డు మలుపులు, మంచు దుప్పట్లో కొండల్లో ఆకాశ హర్మ్యాల స్వాగతం పలికే నీలగిరి వృక్షాలు, ఆహ్లాదం నింపే బోటింగ్, ఎటు చూసినా పరవశింపజేసే పచ్చదనం, పర్యాటకులు పరవశించి పోయేలా చేసే ప్రకృతి వీటన్నిటికీ అడ్డా మన ఊటీ హార్సిలీహిల్స్. శీతాకాలం కావడంతో మంచుతో ముసుగేసుకొని ఇక్కడి అందాలు రా.. రమ్మని ప్రకృతి ప్రేమికులను పిలుస్తున్నాయి. ప్రతి సంవత్సరం ఈ సీజన్‌లో పర్యాటకుల సందడి మొదలవుతుంది. ఫిబ్రవరి వరకు ఈ తాకిడి అలాగే కొనసాగుతుంది.

ఎన్నో ప్రత్యేకతలు : అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం కోటావూరు పంచాయతీలో ఉన్న హార్సిలీహిల్స్ సముద్రమట్టానికి 4,312 అడుగుల ఎత్తులో ఉంటుంది. ఎల్లప్పుడూ మంచు కురుస్తూ ఉండటంతో నిత్యం చలి మాత్రం వణికిస్తుంది. ఘాట్ రోడ్డులో ఉదయం సైతం లైట్లు వేసుకుని వాహనాలపై ప్రయాణాలు చేయాల్సి ఉంటుంది. గత సంవత్సరం పుష్కలంగా కురిసిన వర్షాలతో కొండపై పచ్చదనం పరుచుకుంది. ఉదయం, సాయంత్రం మంచు పడుతుండి, మధ్యాహ్నం మాత్రం ఎండ ఉంటుంది. ఇది పర్యాటకులకు కొత్త అనుభూతిని మిగులుస్తుంది. అటవీ మార్గం నుంచి కొండపైకి ట్రెక్కింగ్ కు యువత కోకొల్లలుగా తరలివస్తారు.

బెస్ట్ షూటింగ్ స్పాట్‌గా హార్సిలీ: కాగా గత సంవత్సరం హార్సిలీహిల్స్‌కు ఉత్తమ షూటింగ్ స్పాట్‌గా గుర్తింపును ఇచ్చి గౌరవించడంతో సినిమా, టీవీ పరిశ్రమ దృష్టి ఈ పర్యాటక కేంద్రంపై ఫోకస్ చేస్తున్నారు. అన్నమయ్య జిల్లా బి. కొత్తకోట మండలం కోటావూరు రెవెన్యూ గ్రామంలో సముద్ర మట్టానికి 4 వేల 312 అడుగుల ఎత్తులో ఉన్న ఈ హిల్ స్టేషన్‌ను ఆంధ్రా ఊటీగా ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. కడప జిల్లా కలెక్టర్‌గా 1863-67 మధ్యకాలంలో పని చేసిన సర్ రాబర్ట్ హార్సిలీ ఈ కొండపై ఉన్న వాతావరణానికి ఆకర్షితుడై వేసవి విడిది కేంద్రంగా దీనిని గుర్తించి అభివృద్ధి చేశారు.

ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సులు :

చిత్తూరు-128, చెన్నై- 250, మదనపల్లె- 28, బి.కొత్తకోట నుండి 27 కిలోమీటర్లు, తిరుపతి, బెంగళూరు నుంచి 150 కిలోమీటర్ల దూరంలో హార్సిలీహిల్స్



ఉంది.బి.కొత్తకోట, మదనపల్లె, హార్సిలీహిల్స్ క్రాస్ నుంచి బస్సులు, అద్దె టాక్సీలు అందుబాటులో ఉంటాయి.కడిరి, అనంతపురం నుంచి వచ్చే పర్యాటకులు కాండ్లమడుగు క్రాస్ మీదుగా కొండపైకి వెళ్లాలి. రాయచోటి, మదనపల్లె నుంచి వచ్చే వారు అంగళ్లు బైపాస్ మీదుగా ప్రయాణించాలి. పీలేరు, వాల్మీకిపురం నుంచి వచ్చే వారు అంగళ్లు బైపాస్ మీదుగా ప్రయాణించాలి. హిందూపురం, చేలూరు, బెంగళూరు వైపు నుంచి వచ్చే పర్యాటకులు బి.కొత్తకోట చేరుకోవచ్చు. మదనపల్లె నుంచి హార్సిలీహిల్స్‌కు కాండ్లమడుగు, అంగళ్లు మీదుగా రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సులు తిరుగుతాయి.

చూడాల్సిన ప్రాంతాలు : హిల్స్‌పై కొత్త, పాత వ్యూపాయింట్లు, గవర్నర్ బంగ్లా, ఏనుగు మల్లమ్మ ఆలయం, గాలిబండ, మినీజంతు ప్రదర్శనశాల, మొసళ్ల పార్కు, మానస సరోవరంలో బోటింగ్, పర్యావరణ అధ్యయన కేంద్రం, పర్యాటకశాఖ ప్రాంగణంలో స్విమ్మింగ్ పూల్, అడ్వెంచర్ యాక్టివిటీ, ఫిట్నెస్, గంగోత్రి చెరువును తప్పక చూడాల్సిందే.

వసతి ఇలా : పర్యాటక శాఖ అతిథి గృహాల్లో 60 గదుల వరకు ఉన్నాయి. వాటి స్థాయిని అనుసరించి రోజుకు అద్దె రూ.1,313 నుంచి రూ.7,508 వరకు ఉంటుంది. అటవీ శాఖకు సంబంధించిన అతిథి గదులు 11 ఉన్నాయి. అద్దె రోజుకు రూ.3,300 ఉంటుంది. ఆన్‌లైన్ ద్వారా ఆయా గదులను ముందస్తుగా బుకింగ్ చేసుకోవచ్చు. ప్రైవేటు అతిథి గృహాలు కూడా అందుబాటులో ఉంటాయి.




# మనదే అధికారం బీజేపీలోకి తిరిగి రండి



- కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ సొంత కుటుంబానికే భారం అయింది
- బీఆర్ఎస్ ఎందుకు తోకముడిచింది?
- సీఎం మాట్లాడితే 20 మంది ఎమ్మెల్యేలు ఉండరా? అని ప్రశ్న

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో ప్రజా సమస్యల విషయంలో పదేళ్ల బీఆర్ఎస్ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని ఇక రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని అందువల్ల బీజేపీని వీడిన వారు తిరిగి వెనక్కి రావాలని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు మా వైపు నుంచి జరిగిన ఒకటి అర సంఘటనల వల్ల కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది తప్ప ఇది కాంగ్రెస్ బలమో, రేవంత్ రెడ్డి పోరాటం కాదన్నారు. బీజేపీ అధికారానికి మరో 10 అడుగుల దూరంలో ఉండగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వివేక్ వెంకట స్వామి వంటి నాయకులు వేర్వేరు కారణాలతో బీజేపీని వీడటంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. బీజేపీ నుంచి కాంగ్రెస్?కు వలసపోయిన నాయకులకు అక్కడ ఏం గుర్తింపు ఉందో ఓసారి ఆలోచన చేసుకోండి. మీకు అక్కడ ఏం లాభం జరుగుతుందో ఆలోచించుకోండి. భవిష్యత్?లో తెలంగాణ సమాజం కోసం నిలబడేది బీజేపీ మాత్రమేనని అందువల్ల బీజేపీని వీడి కాంగ్రెస్?లో చేరిన వారు తిరిగి బీజేపీలోకి రావాలని పిలుపునిచ్చారు. ఇవాళ నాంపల్లిలోని బీజేపీ స్టేట్ కార్యాలయంలో రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు.

**బీఆర్ఎస్ సొంత కుటుంబానికే భారం అయింది:**
బీజేపీలో పాత కొత్త లీడర్లు అనే మాట ఉండదని కండువా కప్పుకున్న నాటి నుంచే వారు మా కుటుంబం అన్నారు. పాత కొత్త అనేది కేవలం మీడియా సృష్టే అన్నారు. కుటుంబంలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటామని బీజేపీ పార్టీ సిద్ధాంతాలు ఇష్టపడి పనిచేసేవారినందరిని స్వాగతిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలకు విశ్వాసం పోయిందని, ఇక బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజలకు భారం అయిందన్నారు. వాళ్ల సొంత కుటుంబ సభ్యులకే ఆ పార్టీ భారంగా మారింది. అందుకే తలోదారిలో వెళ్తున్నారు. మిగిలింది తెలంగాణకోసం కొట్లాడేది బీజేపీ మాత్రమేనన్నారు. మొక్కుబడిగా అసెంబ్లీ సమావేశాలు: అసెంబ్లీ శీతాకాల సమావేశాలు మొక్కుబడిగా నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంటే ఇక ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అసెంబ్లీ సమావేశాలను ఎందుకు బాయ్?కాట్ చేశారో వారికైనా అర్థమైందా అని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పాత్ర పోషించడంలో ఐదు రోజులు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో నూటికి నూరు శాతం విఫలమైందన్నారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు మా సార్ లేస్తే ఎలా ఉంటుందో చూడాలన్నారు. కానీ సభ అయిపోయినా సార్ ఇంకా లేవ్వలేదు, సభకు రాలేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ అంటేనే నీళ్లు, నిధులు, నియామకాలు అంటాం. అలాంటిది కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర శాసనసభలో మంచి చర్చ జరిపి ఈ పదేళ్లలో ఏం జరిగిందో ప్రజలకు వివరించాల్సి పాలక పక్షం మీనమేషాలు లెక్కిస్తే, మేమే ప్రతిపక్షం అని చెప్పుకున్న వాళ్లు సభ నుంచి పారిపోయారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎందుకు తోకముడిచింది? ఐదురోజుల సభలో కృష్ణా జలాలు, హిల్ట్ భూములపై ప్రధానంగా చర్చ జరిగుతుంటే బీఆర్ఎస్ ఎందుకు తోకముడుచుకు పారిపోయిందని రఘునందన్ రావు ప్రశ్నించారు. సభలో బీజేపీ సభ్యుల సంఖ్య తక్కువగానే ఉన్నాం. ఉన్న ఎనిమిది మంది మా సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ కార్నర్ చేసేందుకు గట్టిగా కొట్లాడామన్నారు. ఈ సందర్భంగా మా బీజేపీ శాసనసభా పక్ష నేతను, సభ్యులను అభినందిస్తున్నానన్నారు. ఎంత మందిమి ఉన్నామన్నది కాదు పాలక పక్షన్ని ఎలా నిలదీశామన్నదే ముఖ్యం అన్నారు. ఎంఐఎం అధికారంలో ఎవరుంటే వారికి తొత్తులుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకే తాను ముక్కలు అని ప్రజాసమస్యలపై పోరాడాల్సి వస్తే కేవలం బీజేపీ సభ్యులు మాత్రమే ప్రజా గొంతుకగా నిలబడ్డారని ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలన్నారు. భవిష్యత్ లో ప్రతిపక్షమైనా పాలక పక్షమైనా మాకే అవకాశం ఇవ్వాలని కోరారు.

సీఎం మాట్లాడితే 20 మంది ఎమ్మెల్యేలు ఉండరా?
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతుంటే 20 మంది ఎమ్మెల్యేలు కూడా సభలో లేరని ఇది కాంగ్రెస్ పరిస్థితి అన్నారు. రేవంత్ రెడ్డినో, కాంగ్రెస్ పార్టీ గుర్తునో చూసి ఈ ప్రభుత్వం అధికారంలోకి రాలేదు. కృష్ణజలాలు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలపై సభలో చర్చ జరుగుతుంటే రేవంత్ రెడ్డి పక్కన 65 మంది ఎమ్మెల్యేలు ఉండాల్సిన చోట 20 మంది కూడా లేరని సెటైర్ వేశారు. అధికార పక్షం తప్పులు చేస్తే నిలదీయాల్సిన ప్రతిపక్షం వ్యక్తిగత పంతాలు, పట్టింపులకు పోయి సభ నుంచి పారిపోయారు. అంటే పాలమూరుపై ఇటు రేవంత్ రెడ్డికి అటు కేసీఆర్?కు పట్టింపు లేదని దుయ్యబట్టారు. వీరి పట్టింపల్లా నువ్వెంత అంటే నేనెంత అనే వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో భవిష్యత్?లో ఏ ఎన్నికలు వచ్చినా బీజేపీని ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్ఐటి కాస్త సీఐటిగా మార్చారు:
ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ తెలుగు టీవీ సీరియల్ మాదిరిగా నడుస్తోందని ఒకటో సిట్ అయిపోయి రెండో సిట్ వచ్చిందని భవిష్యత్?లో మూడు, నాలుగో సిట్లు వచ్చేటట్లు ఉందని విమర్శించారు. కేసు దర్యాప్తు చూస్తుంటే కొండను తవ్వి ఎలుకను కూడా పట్టేలా కనిపించడం లేదన్నారు. ఊరికేనే గంటల తరబడి ప్రశ్నిస్తున్నామని టీవీలకు బ్రేకింగ్?లు ఇస్తున్నారని విమర్శించారు. సాంకేతిక ఆధారాలు లేకుండా ఎన్ని గంటలు ప్రశ్నిస్తే ఏం లాభం అన్నారు. మొబైల్ నెట్ వర్క్ సంస్థలను ప్రశ్నించి ఎవరెవరి నంబర్లు ట్యాప్ చేయమని చెప్పారని నోటీసులు ఇస్తే సరి కదా అన్నారు. ప్రతిపక్షంలో ఉండగా నా ఫోన్ ట్యాపింగ్ కు గురైందన్న రేవంత్ రెడ్డి సీఎం కాగానే తన ఫోన్ ట్యాప్ అయితే సిట్ పిలిచేది కదా అని అంటున్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ఏం మాట్లాడారు సీఎంగా ఏం మాట్లాడుతున్నారని నిలదీశారు. ఈ కేసులో అందరి వేళ్లు కేసీఆర్ వైపు చూపిస్తే ఆ ఒక్కడి అరెస్టు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (ఎస్ఐటి) కాస్తా కాంగ్రెస్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సీఐటి) గా మారిపోయిందని ఎద్దేవా చేశారు. ఒక నటుడి సినిమాకు ఒక రూల్ మరో నటుడి సినిమాకు మరో రూల్ ఎలా ఉంటుందన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై

# మంత్రి పొంగులేటి సమీక్ష

**ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, యూరియా, ధాన్య సేకరణ, ఎయిర్ పోర్ట్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్‌పై ఆరా**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కార్యక్రమాల పై మంత్రి పొంగులేటి సమీక్ష చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై హన్మకొండ లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయం ఐడిఓసిలో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, 2 బీ హెచ్కే గృహాలు, భూ భారతి, యూరియా, ధాన్య సేకరణ, ఎయిర్ పోర్ట్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్ రింగ్ రోడ్డు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, భద్రకాళి మాడవీధులు, సూపర్ స్పెషాలిటి హాస్పిటల్, వరద నివారణ పనులు తదితర అంశాలపై ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం.నరేందర్ రెడ్డి, లోక్ సభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కే ఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవరెడ్డి, మురళీ నాయక్, గండ్ర సత్యనారాయణ, పల్లా రాజేశ్వర్ రెడ్డి కుడా చైర్మెన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ పిడి విపి.గౌతం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరిష్, రాహుల్, షేక్ రిజ్వాన్ బాషా, అద్వైత్ కుమార్, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సమగ్రాభివృద్ధికి జాగృతి బ్లూప్రింట్

- పుష్కరకాల తెలంగాణ రాష్ట్రం - సంపూర్ణ అధ్యయనం సహా అన్ని కీలక అంశాలపై స్టడీ
- రాజకీయ పార్టీల రాజ్యాంగాల అధ్యయనానికి ప్రత్యేక కమిటీ
- ఈనెల 17న జాగృతి స్టీరింగ్ కమిటీకి నివేదిక ఇవ్వనున్న కమిటీలు
- కమిటీల నివేదిక ఆధారంగా ప్రజాక్షత్రంలోకి జాగృతి వెళ్లేలా నిర్ణయం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రెండు దశాబ్దాలుగా తెలంగాణ సాంస్కృతిక వికాసానికి, చారిత్రక వారసత్వ సంపద పరిరక్షణకు, వివిధ వర్గాల ప్రజల సంక్షమానికి కృషి చేస్తోన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాష్ట్రంలోని అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అడుగులు వేయనున్నది. తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం బ్లూ ప్రింట్ రూపొందించడంలో నిమగ్నమయ్యింది. జాగృతి జనంబాటలో భాగంగా ప్రజాక్షత్రంలోకి వెళ్తోన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారికి ఉద్యమకారులు, వివిధ వర్గాల ప్రజల నుంచి తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వం అవసరమని సూచనలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రస్ఫుటింపజేసేలా రాజకీయ కార్యాచరణ ప్రకటిస్తానని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో స్వీయ రాజకీయ శక్తిగా నిలుస్తామని కవిత గారు స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గం మంగళవారం (ఈనెల 6న) సమావేశం అయి భవిష్యత్ కార్యాచరణపై చర్చించింది. ప్రజాస్వామిక పద్ధతిలో అన్నివర్గాల ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలింపజేస్తూ కమిటీలు ఏర్పాటు చేసి వాటి నివేదికల ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో జాగృతి ముఖ్య నాయకులు బుధవారం సమావేశమై "పుష్కరకాల తెలంగాణ రాష్ట్రం ఉ సంపూర్ణ అధ్యయనం" సహా 30 కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దేశంలోని, రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీల రాజ్యాంగాలను స్టడీ చేసి జాగృతికి ప్రజాస్వామ్యబద్ధమైన, పటిష్టమైన రాజ్యాంగాన్ని రూపొందించడానికి న్యాయ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశారు.

ఎడ్యుకేషన్, హెల్త్, ఎంప్లాయిమెంట్, రైతు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ సాధికారత, కార్మిక, సింగరేణి, కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, లిటరేచర్, హిస్టరీ ఉ హెరిటేజ్, ఎంప్లాయీస్, టీచర్స్, మహిళా సాధికారత, శిశు సంక్షమం, యూత్ ఎంపవర్మెంట్, ఆన్ లైన్ కంటెంట్, ఉద్యమకారుల సంక్షమం, ఇరిగేషన్, బడ్జెట్ ఎనాలిసిస్, మైనార్టీల సాధికారత, వలస (గల్ఫ్) కార్మికుల సంక్షమం, స్టూడెంట్స్, రెవెన్యూ రిఫార్మ్స్ విభాగాల్లో విద్యావంతులు, నిపుణులతో కమిటీలు ఏర్పాటు చేశారు. ఒక్కో కమిటీలో ముగ్గురు నుంచి నలుగురు సభ్యులను నియమించారు. ప్రతి కమిటీలో విధిగా విద్యావంతులైన మహిళా నాయకులకు అవకాశం ఇచ్చారు. కమిటీల బాధ్యులు రానున్న పది రోజుల పాటు వారికి అప్పగించిన రంగాల్లో రాష్ట్రవ్యాప్తంగా అధ్యయనం చేసి నివేదిక రూపొందిస్తారు. తమ నివేదికలను ఈనెల 17వ తేదీన జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ అధ్యక్షతన నియమించిన స్టీరింగ్ కమిటీకి సమర్పిస్తారు. స్టీరింగ్ కమిటీ నివేదికపై జాగృతి రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గం మరోసారి సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై అందరి అభిప్రాయలను పరిగణలోకి తీసుకొని నిర్ణయం తీసుకుంటుంది.

# జి రాం జీ కొత్త చట్టం రద్దు చేయాలి

- పాత ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ చేయాలి
- పేదల పొట్ట కొట్టి గ్రామీణ పెట్టుబడిదారులు , భూస్వాముల జేబులు నింపడం కోసమే జి రామ్ జి చట్టం
- అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బిజెపి మోడీ ప్రభుత్వం తెచ్చిన జి రామ్ జి చట్టం రద్దుచేసి పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరణ చేసేదాకా దేశవ్యాప్తంగా ఆందోళన ప్రచారం నిర్వహిస్తామని, పేదల పొట్ట కొట్టి గ్రామీణ భూస్వాములు పెట్టుబడిదారుల జేబులు నింపడం కోసమే కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో భాగలింగంపల్లి సుందరయ్య పార్క్ వద్ద జి రామ్ జి చట్టం కాపీలను దగ్ధం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు గ్రామీణ ఉపాధి హామీ చట్టం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో 90 శాతం నిధులతో నడిచేది ప్రస్తుతం 60 శాతం నిధులు మాత్రమే ఇస్తాం మిగతా 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వాలని నిర్ణయం చేశారు . ఆర్థికంగా దెబ్బ కొట్టి రాష్ట్ర ప్రభుత్వాలనే లొంగదీసుకోవాలని కుట్ర దీనిలో దాగి ఉన్నది 40% నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వకపోతే కేంద్ర ప్రభుత్వం ఆటోమేటిగ్గా నిధులను ఆపు చేసే అవకాశం ఉన్నది.

ఇప్పటికే నిధుల కొరతతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధులు ఇస్తారని గ్యారెంటీ లేదు. ఫలితంగా ఈ పనిని గ్రామీణ ప్రాంతంలో ఎత్తివేయాలని కుట్ర జరుగుతున్నది. 125 రోజులు పని దినాలు పెంచినట్లే పెంచి 60 రోజుల పనిని వ్యవసాయ సీజన్ లో బందు పెట్టాలని నిర్ణయం చేశారు.

ఈ నిర్ణయం పని హక్కును దెబ్బతీస్తున్నది. ఉపాధి హామీ మౌలిక చట్టాన్ని దెబ్బతీసే కొట్ర దేనిలో ఉన్నది. ఎలాంటి పనులు చేయాలి అనేది కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. ఇది ప్రజల భాగస్వామ్యాన్ని, గ్రామపంచాయతీ పాత్రను పూర్తిగా రద్దు చేశారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు రాష్ట్ర నాయకులు బి ప్రసాద్ పొన్నం వెంకటేశ్వరరావు, నారి అయిలయ్య, కొండమడుగు నరసింహ , సాంబశివ , అన్నవరపు కనకయ్య బొప్పని పద్మ, ములకలపల్లి రాములు , రాళ్లబండి శశిధర్ , కందుకూరి జగన్ ఎం వెంకటయ్య, నరసింహులు, గోపాల్, పెద్ది వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు బీసీల పక్షపాతి

- బీసీ రక్షణ చట్టం బిల్లు తేవడం హర్షణీయం
- బాబు చేసిన కృషి ప్రశంసనీయం - చరిత్రాత్మకం
- ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. ఎన్. మారేష్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీ రక్షణ చట్టం" బిల్లు తెచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషి ప్రశంసనీయం – చరిత్రాత్మకం అని జాతీయ బీసీ సంక్షమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ సభా అధ్యక్షతన విజయవాడలో గురునానక్ కాలనీ లో మీడియా సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారు మాట్లాడుతూ "బీసీ రక్షణ చట్టం" బిల్లు తెచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషి ప్రశంసనీయం – చరిత్రాత్మకం బీసీలపై అత్యాచారాలు – దాడులు దౌర్జన్యాలు ఉ బోగస్ కేసులు అరికట్టడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెచ్చిన బీసీ "రక్షణ చట్టం" దేశానికి ఆదర్శమని జాతీయ బి.సి సంక్షమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఎన్నికల వాగ్దాన ప్రకారం ఈ చట్టం తెచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషి ప్రశంసనీయం. చరిత్రాత్మకం ఇంతవరకు దేశంలో ఏ రాష్ట్రంలో ఇలాంటి చట్టాన్ని ఏ ప్రభుత్వం తీసుకు రాలేదన్నారు. ఈ ఘనత చంద్రబాబుకు దక్కుతుంది. పూర్తిస్థాయిలో చొరవ తీసుకున్న విద్యాశాఖ మంత్రికు లోకేష్ ను అభినందించారు.ఎస్సీ/ఎస్టీలకు ఉన్న అట్రాసిటీల చట్టం (షెడ్యూల్డ్ కాస్ట్స్ అండ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్) యాక్ట్, 1989) మాదిరిగా బీసీలకు కూడా పరిరక్షణ చట్టం తీసుకురావాలని, ఈ చట్టం అమలు ద్వారా బీసీలపై జరుగుతున్న దాడులు, హింసలు, వివక్షలను అరికట్టవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ చట్టం తేవడంతో బి.సి.లలో ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. ఈ కులాలపై దాడులు ఉ దౌర్జన్యాలు, అకృత్యాలు, అత్యాచారాలు తగ్గుతాయి. బోగస్ కేసులు తగ్గుతాయి.

కేసులు కూడా బి.సి.లపై పెట్టడం తగ్గుతుంది. బి.సి.లపై దౌర్జన్యాలు ఉ దాడులు ఇన్నిసంవత్సరాలుగా జరుతున్న పట్టించుకొనే వారు లేకుండా పోయారు. గత 30 సంవత్సరాలుగా బోగస్ కేసులతో దొరల, భూస్వాముల దౌర్జన్యాలతో వేలాదిమంది బి.సి.లు అష్ట ఉ కష్టాలు పడ్డారు. జైలు పాలయ్యారు. భారతదేశంలో ఎస్సీ/ఎస్టీలపై జరిగే దాడులను అరికట్టేందుకు 1989లో తీసుకువచ్చిన అట్రాసిటీల చట్టం ఫలితాలు ఇచ్చింది. బీసీలపై జరిగే హింసలకు ప్రత్యేక డేటా లేకపోయినా, బీసీ కమిషన్ హియరింగ్‌లలో వెల్లడైనట్లుగా, బీసీలు కూడా ఇలాంటి హరాస్‌మెంట్‌లకు గురవుతున్నారు. సంచార జాతుల బీసీలు ఎస్సీ/ఎస్టీల కంటే మరింత వెనుకబడి ఉండి, దాడులకు గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో బీసీలు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీల చట్టం కింద తప్పుడు కేసులకు గురవుతున్నారు.

ఈ చట్టం అమలు ద్వారా బీసీలకు రక్షణ కల్పించడమే కాకుండా, సమాజంలో కుల వివక్షలను తగ్గించవచ్చు. తెలంగాణలో ఇటీవలి కుల గణన సర్వేలో బీసీలు 50%కి పైగా ఉన్నట్లు అంచనా వేయబడింది, కానీ వారి సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనం కొనసాగుతోంది. జాతీయ స్థాయిలో బీసీల రక్షణకు ఈ చట్టం అవసరం, ఎందుకంటే బీసీలు సమాజంలో హింసలు రిపోర్ట్ కాకుండా మిగిలిపోతున్నాయి. ప్రభుత్వం బీసీల 42% రిజర్వేషన్ వంటి వాగ్దానాలను అమలు చేస్తున్నట్లుగానే, ఈ చట్టాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఇది సామాజిక న్యాయానికి, ప్రజాస్వామ్య విలువలకు మేలు చేస్తుందని అన్నారు.

ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారేష్ మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు పెట్టి చట్టారూపం దాల్చాలని కోరుతున్నాం బీసీ రక్షణ చట్టం గురించి 140 బిసి కులాలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తాము బీసీ సంఘాల ఆధ్వర్యంలో చంద్రబాబు గారికి ఘన సన్మానం ఏర్పాటు చేయబోతున్నామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో జక్క శ్రీనివాస్ యాదవ్ యార్లగడ్డ సందీప్ఎ,ల్ల బాబు,తోకల రవి నరసింహారావు, నాగభూషణం తో పాటు పలువురుకుల సంఘ నాయకులు పాల్గొన్నారు

# 42% రిజర్వేషన్లే లక్ష్యం బీసీల ఐక్యతే మార్గం

- విభజన రాజకీయాలకు చెక్ పెడదాం
- హక్కుల కోసం సమిష్టి పోరాటానికి జాతీయ బీసీ సంక్షమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం పిలుపు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో బీసీ జనాభా సంఖ్యకు తగిన న్యాయం ఇప్పటికీ దక్కడం లేదన్న ఆవేదన మరోసారి భగ్గుమంటోందని జాతీయ బీసీ సంక్షమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం వ్యాఖ్యానించారు. రాష్ట్ర జనాభాలో సుమారు 52 శాతం ఉన్న బీసీ వర్గాలకు కేవలం 23 శాతం రిజర్వేషన్లు కొనసాగుతుండటం తీవ్ర అన్యాయమని బీసీ సంఘాలు, మేధావులు, ప్రజాసంఘాలు స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా సాగుతున్న పోరాటాల ఫలితంగా 42 శాతం రిజర్వేషన్ల డిమాండ్ ప్రధాన అజెండాగా మారినా పాలకులు మాత్రం మాటలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. ప్రతి ఎన్నికల సమయంలో బీసీల ఓట్ల కోసం రాజకీయ పార్టీలు పోటాపోటీగా హామీలు ఇస్తున్నా, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలు గాలిలో కలిసిపోతున్నాయని ఆరోపించారు. అసెంబ్లీ, లోక్‌సభ, స్థానిక సంస్థల ఎన్నికలన్నింటిలోనూ బీసీలే కీలకంగా ఉన్నా నిర్ణయాల సమయంలో మాత్రం బీసీలను పక్కన పెట్టడం ఆనవాయితీగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**విభజించి పాలించాలన్న వ్యూహం ఉ అప్రమత్తం కావాలి**
బీసీల మధ్య ఉపకులాల పేరుతో, ప్రాంతాల పేరుతో చీలికలు తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని గుజ్జ సత్యం ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే రాజకీయ పార్టీలకు లాభంగా మారుతుందని, అందుకే బీసీలు "మేమంతా ఒకటే" అన్న స్పష్టమైన సంకల్పంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. బీసీలు విడివిడిగా పోరాడితే ఫలితం శూన్యమని, ఐక్యంగా నిలబడితేనే 42 శాతం రిజర్వేషన్ల లక్ష్యం సాధ్యమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

42% రిజర్వేషన్లు ఉ రాజ్యాంగబద్ధమైన హక్కు
సుప్రీంకోర్టు తీర్పులు, జాతీయ కమిషన్ల సూచనలు, రాష్ట్రాల అనుభవాలూ అన్నీ బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో బీసీలకు అధిక శాతం రిజర్వేషన్లు అమలవుతున్నప్పుడు, తెలంగాణలో మాత్రం ఎందుకు సాధ్యం కావడం లేదన్న ప్రశ్నకు ప్రభుత్వాల దగ్గర సమాధానం లేదని అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనం
గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పిన పాలకులు, చివరికి న్యాయపరమైన అడ్డంకుల పేరుతో వెనక్కి తగ్గారని, ఈ వైఖరితో బీసీ సమాజంలో తీవ్ర అసంతృప్తి నెలకొంది అని పేర్కొన్నారు.

**ఒకే వేదికా ఒకే పోరాటం :** ఇప్పుడు అవసరం రాజకీయ పార్టీల వెనుక నడవడం కాదూ బీసీలు తమ స్వంత శక్తిని గుర్తించి, ఒకే వేదికపై ఐక్యంగా ఉద్యమించడమే అని గుజ్జ సత్యం పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమావేశాలు, సదస్సులు, నిరసనలు నిర్వహించి 42 శాతం రిజర్వేషన్ల డిమాండ్‌ను ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్ బీసీల చేతుల్లోనే 42 శాతం రిజర్వేషన్లు కేవలం ఒక డిమాండ్ మాత్రమే కాదూ అది బీసీల భవిష్యత్, వారి సామాజికఉఆర్థిక గౌరవానికి సంబంధించిన అంశమని గుజ్జ సత్యం పేర్కొన్నారు. ఇప్పటికైనా బీసీలు ఐక్యంగా నిలబడి, తమ రాజకీయ శక్తిని సద్వినియోగం చేసుకోకపోతే రాబోయే తరాలకు కూడా అన్యాయం తప్పదని గుజ్జ సత్యం హెచ్చరించారు.

# ఐబొమ్మ రవికి షాక్

## బెయిల్ పిటిషన్లను కొట్టివేసిన కోర్టు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సినిమాల పైరసీ కేసులో అరెస్టైన ఇమంది రవి అలియాస్ ఐ బొమ్మ రవికి నాంపల్లి కోర్టు షాక్ ఇచ్చింది. అతడి బెయిల్ పిటిషన్లను కొట్టి వేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో అతడిపై ఐదు కేసులు నమోదు అయ్యాయి. ఈ ఐదు కేసుల్లో తనకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ రవి కోర్టును ఆశ్రయించాడు. తాజాగా, ఈ బెయిల్ పిటిషన్‌లపై నాంపల్లి కోర్టు విచారణ జరిపింది. కేసు దర్యాప్తు దశలో ఉందని, అతను విదేశాల్లో పౌరసత్వం కలిగి ఉన్నాడని పోలీసులు కోర్టుకు తెలిపారు. బెయిల్ ఇస్తే దేశం దాటిపోయే అవకాశం ఉందని కోర్టుకు విన్నవించారు. దీంతో కోర్టు రవి బెయిల్ పిటిషన్‌లను కొట్టి వేసింది. ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టును పోలీసులు గత బుధవారం కోర్టుకు సమర్పించారు. అందులో కీలక అంశాలు వెలుగు చూశాయి. ఐబొమ్మ రవి రెండు రకాలుగా సినిమా ప్రింట్‌అబశ్రీశ్రీలను కొనుగోలు చేశాడు.

నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఐబొమ్మ రవి తన సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు తెలుసుకున్నారు.

# ఆదివారమే కేంద్ర బడ్జెట్

- జనవరి 28 నుంచే పార్లమెంట్ సమావేశాలు!
- రెండు విడతల్లో జరగనున్న సమావేశాలు
- జనవరి 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత
- మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు రెండో విడత



న్యూఢిల్లీ : పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈనెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. 2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర బడ్జెట్ను ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. ఈ మేరకు రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సారథ్యంలోని పార్లమెంటు వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అయితే తేదీలపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

ఈ బడ్జెట్ సమావేశాలు రెండు విడతల్లో జరగనున్నాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. తొలి విడత పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈనెల 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 13 వరకు, రెండోవిడత సమావేశాలు మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు జరగనున్నాయి. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి ఒకటో తేదీన ఆదివారం వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఇటీవలికాలంలో కేంద్ర బడ్జెట్‌ను ఆదివారం ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి అని తెలుస్తోంది. ఈనెల 28న పార్లమెంటు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అయితే ఈనెల 29న ప్రభుత్వం ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టనుంది. అయితే ఒకప్పుడు ఫిబ్రవరి నెల చివరి రోజు బడ్జెట్ ప్రవేశపెట్టే సంప్రదాయం ఉండేది. అయితే దాన్ని 2017లో ఫిబ్రవరి 1కి మార్చారు. అయితే, ఈ సారి ఫిబ్రవరి నెలలో మొదటి తేదీ ఆదివారం కావడంతో బడ్జెట్ ప్రవేశపెట్టే అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. స్టాక్ మార్కెట్ సహా ఇతర ఆర్థిక కార్యకలాపాలేవీ ఆ రోజు జరగవు. దీంతో బడ్జెట్ ప్రవేశపెట్టే తేదీ ఏమైనా మారుస్తారా? అన్న విషయంపై చర్చ జరుగుతోంది. అయితే, ఈ తేదీ మార్చకూడదని ప్రభుత్వం భావిస్తోందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

మరోవైపు జనవరి 30, 31 తేదీల్లో సెలవులు రానున్నాయి. రెండో దశ సమావేశాలు మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగే అవకాశం ఉంది. వరుసగా తొమ్మిదోసారి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. అత్యధికంగా బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రిగా మొరార్జీ దేశాయ్ రికార్డు ఉంది. ఆయన రెండు దఫాల్లో 10 సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు


**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్, కూకట్‌పల్లి జోన్
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

**నిట్ నెం.09/GHMC/KPZ/CTO/2025-26,** **తేది: 07-01-2026**

**క్ర.సంఖ్య: 1. పని పేరు:** కూకట్‌పల్లి జోన్ జిహెచ్‌ఎంసిలో ఎస్టీఎఫ్ బృందాల కోసం ఆరు నెలల కాలానికి సిబ్బందిని మరియు యంత్రాలను అందించడం. **అంచనా వ్యయం: 55.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/ఆఖరి తేది మరియు సమయం :** 07-01-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి 15-01-2026 ఉ॥ 11.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ డి. గోవర్ధన్ గౌడ్, చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్, GHMC, కూకట్‌పల్లి జోన్ సెల్ నెం.:7337367270. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును

సం/- **చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్, కూకట్‌పల్లి జోన్**

**DIPR.RO.No.13263-PP/CL/Advt/1/2025-26 , Dt: 07-01-2026**



**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ** hmda Growing Global

4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్
HMDA **చట్టం 2008 యొక్క సెక్షన్ 15 (4) ప్రకారం బహిరంగ ప్రకటన**

**(G.O.Ms.No. 286 MA&UD Dept, Dated: 23.12.2025**

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథరిటీ చట్టం, 2008 (2008 నాటి చట్టం నెం. 8)లోని సెక్షన్ 15లోని సబ్-సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించి, ప్రభుత్వం ఈ చట్టంలోని సదరు సబ్-సెక్షన్ (1) ప్రకారం అవసరమైన విధంగా, G.O.Ms.No.33 MA, తేదీ: 24.01.2013 ద్వారా ప్రభుత్వం ఆమోదించిన MDP-2031లో నిర్దేశించిన భూ వినియోగంలోకి ఈ క్రింది మార్పును చేస్తుంది.

మెదక్ జిల్లా, ముడుచింతలపల్లి (మండలం), సంపన్‌బోలె (గ్రామం)లో సర్వే నెం. 70/2లో ఉన్న 29172.21 చదరపు మీటర్ల విస్తీర్ణంలో గల స్థలం, ఇందులో రహదారికి ప్రభావితమైన ప్రాంతం 361.03 చదరపు మీటర్లు మరియు నికర స్థల విస్తీర్ణం 28811.18 చదరపు మీటర్లు ఉంది. ఈ స్థలం ప్రస్తుతం G.O.Ms.No.33, MA & UD, తేదీ: 24.01.2013 ద్వారా నోటిఫై చేయబడిన MDP-2031లో పరిరక్షణ వినియోగ జోన్‌గా కేటాయించబడింది. ఇప్పుడు ఈ స్థలం రెడ్డ కేటగిరీ కింద ఇన్సులిన్ అనలాగ్స్ మైక్రోబియల్, GLP మరియు ఎంజైమ్స్ మైక్రోబియల్ & మోనోక్లోనల్ యాంటీబాడీస్ మామాలియన్ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి ఉత్పాదక వినియోగ జోన్‌గా కేటాయించబడింది.

పైన పేర్కొన్న వివరాలు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉన్నాయి.

**DIPR.RO.No.13242-PP/CL/Advt/1/2024-25 , Dt: 07-01-2026** సం/- **ప్లానింగ్ ఆఫీసర్, (RC) HMDA**

## యూరోప్‌తో భారత్ వ్యూహాత్మక అడుగులు!

భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తాజాగా ల్బంబర్గ్ దేశంలో జరిపిన పర్యటన రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో కీలక మైలురాయిగా నిలిచింది. ఈ పర్యటనలో భాగంగా ఆయన ల్బంబర్గ్ ప్రధాన మంత్రి లూక్ ఫ్రైడెన్‌తో సమావేశమై వివిధ రంగాలలో పరస్పర సహకారంపై సుదీర్ఘంగా చర్చించారు. ఆర్థిక సేవలు, పెట్టుబడులు, సాంకేతికత, ఆవిష్కరణల వంటి రంగాల్లో భారత్ – ల్బంబర్గ్ దేశాల మధ్య పెరుగుతున్న భాగస్వామ్యంపై ఈ చర్చలు ప్రధానంగా సాగాయి. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తరఫున జైశంకర్ ల్బంబర్గ్ ప్రధానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇరు దేశాల మధ్య ఉన్న పాత సంబంధాలను కొత్త పుంతలు తొక్కించే దిశగా ఈ భేటీ ఫలప్రదంగా సాగింది. ల్బంబర్గ్ పర్యటనకు ముందు జైశంకర్ ఫ్రాన్స్‌లో పర్యటించి పారిస్‌లో అంతర్జాతీయ ఇంధన సంస్థ కార్యనిర్వాహక డైరెక్టర్ ఫాతిహ్ బిరోల్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ ఇంధన పరిస్థితులు, చమురు మార్కెట్లు మరియు అణుశక్తి వంటి అంశాలపై వారు చర్చించారు. భారతదేశం అంతర్జాతీయ ఇంధన సంస్థలో పూర్తి స్థాయి సభ్యత్వం పొందేందుకు చూపుతున్న ఆసక్తిని మరియు ఆ దేశ అభివృద్ధికి లభిస్తున్న అంతర్జాతీయ మద్దతును జైశంకర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. అలాగే పారిస్‌లో భారత్ మరియు ఫ్రాన్స్ యువ ప్రతిభావంతుల కార్యక్రమాల్లో పాల్గొని, మారుతున్న ప్రపంచ పరిస్థితులలో ఇరు దేశాల మధ్య సహకారం ఎంత కీలకమో వివరించారు. భారత్ –యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు నిర్ణయాత్మక దశకు చేరుకున్న తరుణంలో జైశంకర్ ల్బంబర్గ్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ల్బంబర్గ్ వంటి దేశాలతో బలమైన ద్వైపాక్షిక సంబంధాలు ఉండటం వల్ల యూరోపియన్ యూనియన్‌తో భారత్ జరిపే చర్చలు మరింత బలం చేకూరుతుంది. ల్బంబర్గ్ ప్రధాన మంత్రి లూక్ ఫ్రైడెన్ భారత్ మరియు యూరోపియన్ యూనియన్ సంబంధాల బలోపేతానికి అందిస్తున్న మద్దతును జైశంకర్ అభినందించారు. ఆర్థిక లావాదేవీలు మరియు సాంకేతిక పరిజ్ఞాన మార్పిడిలో ల్బంబర్గ్ ఐరోపా ఖండంలో ఒక ముఖ్యమైన కేంద్రంగా ఉన్నందున, ఈ పర్యటన భారతీయ పెట్టుబడులకు మరియు పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాలను కల్పిస్తుంది. భారత్ , ల్బంబర్గ్ దేశాల మధ్య 1948 నుంచే దౌత్య సంబంధాలు ఉన్నాయి. 2002లో ల్బంబర్గ్ భారత్‌లో తన రాయబార కార్యాలయాన్ని ప్రారంభించింది. జైశంకర్ తన పర్యటనలో ల్బంబర్గ్‌లోని భారతీయ సమాజంతో కూడా సమావేశమయ్యారు. విదేశాల్లో ఉంటున్న భారతీయులు ఇరు దేశాల మధ్య వారధిగా ఉంటూ సంబంధాలను ఎలా మెరుగుపరుస్తున్నారో ఆయన కొనియాడారు. మొత్తం మీద ఆరు రోజుల పాటు సాగిన ఈ ఫ్రాన్స్ మరియు ల్బంబర్గ్ పర్యటనలు ఐరోపా దేశాలతో భారతదేశం యొక్క వ్యూహాత్మక మరియు దౌత్య సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో విజయం సాధించాయి.

భారతదేశం, ల్బంబర్గ్ మధ్య ఉన్న ఈ దృఢమైన సంబంధం కేవలం ఆర్థిక అంశాలకే పరిమితం కాకుండా రక్షణ మరియు అంతరిక్ష పరిశోధన వంటి వ్యూహాత్మక రంగాలకు కూడా విస్తరిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసు వ్యవస్థలో వస్తున్న మార్పుల నేపథ్యంలో ఐరోపా దేశాలతో భారత్ జరుపుతున్న ఇటువంటి చర్చలు దేశీయ తయారీ రంగానికి ఎంతో మేలు చేస్తాయి. ల్బంబర్గ్ వంటి దేశాలు అత్యాధునిక ఆర్థిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉండటం వల్ల భారతీయ బ్యాంకింగ్ మరియు డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలు అంతర్జాతీయ స్థాయిలో మరింతగా విస్తరించడానికి అవకాశం ఏర్పడుతుంది. జైశంకర్ పర్యటన ద్వారా అటువంటి సాంకేతిక సహకారాన్ని పెంపొందించుకోవడమే కాకుండా భారత్‌లో విదేశీ పెట్టుబడుల ప్రవాహాన్ని పెంచేందుకు అవసరమైన భరోసాను కూడా కల్పించారు. మరోవైపు యూరోపియన్ యూనియన్‌తో భారత్ తలపెట్టిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరితే భారతీయ వస్తువులకు ఐరోపా మార్కెట్లలో పన్ను రాయితీలు లభించడంతో పాటు ఎగుమతులు భారీగా పెరిగే అవకాశం ఉంది. ల్బంబర్గ్ ప్రధాని ఈ విషయంలో సానుకూలంగా స్పందించడం భారత్ చేస్తున్న దౌత్య ప్రయత్నాలకు దక్కిన గొప్ప విజయంగా భావించవచ్చు. ఐరోపాలోని ముఖ్య దేశాలతో జైశంకర్ జరుపుతున్న ఈ వరుస సమావేశాలు అంతర్జాతీయ వేదికలపై భారతదేశం యొక్క గళాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయి. దీనివల్ల పర్యావరణ పరిరక్షణ మరియు స్థిరమైన అభివృద్ధి వంటి అంశాల్లో కూడా ప్రపంచ దేశాలతో కలిసి భారత్ సమర్థవంతంగా పనిచేయడానికి మార్గం సుగమమైంది.

అంతేకాకుండా ఈ పర్యటనలో భాగంగా జరిగిన చర్చలు మేధో సంపత్తి హక్కులు మరియు స్టార్టప్ రంగాల్లో పరస్పర సహకారానికి పునాది వేశాయి. భారతదేశంలోని యువ పారిశ్రామికవేత్తలు ల్బంబర్గ్ వంటి దేశాల్లో ఉన్న మార్కెట్ అవకాశాలను వాడుకోవడానికి ఇరు దేశాల మధ్య కుదిరిన ప్రాథమిక అంగీకారాలు దోహదపడతాయి. ముఖ్యంగా సెమీకండక్టర్లు మరియు హరిత ఇంధన వనరుల అభివృద్ధిలో ఐరోపా దేశాల సహకారం భారతదేశ స్వయం సమృద్ధి లక్ష్యానికి తోడ్పడుతుంది. విదేశాంగ మంత్రి పర్యటన ద్వారా అటు ద్వైపాక్షికంగా మరియు ఇటు యూరోపియన్ యూనియన్ స్థాయిలో భారతదేశ ప్రయోజనాలను కాపాడటంలో కీలక పురోగతి సాధించినట్లయింది. భారత్, ల్బంబర్గ్ మధ్య భవిష్యత్తులో మరింతలోతైన సహకారం నెలకొల్పడానికి అనేక అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా పర్యావరణ అనుకూల ఆర్థిక వ్యవస్థను నిర్మించడంలో ల్బంబర్గ్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. భారత కంపెనీలు తమ హరిత ఇంధన ప్రాజెక్టుల కోసం అవసరమైన నిధులను ల్బంబర్గ్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ద్వారా సమీకరించుకోవడానికి ఇప్పటికే మార్గం సుగమమైంది. రాబోయే రోజుల్లో సుస్థిర ఆర్థిక విధానాలు మరియు పర్యావరణహిత పెట్టుబడుల రంగంలో ఇరు దేశాలు ఉమ్మడి కార్యాచరణను రూపొందించుకోనున్నాయి. అలాగే భారతదేశ అభివృద్ధి చేసిన డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరియు యూపీఐ వంటి సాంకేతికతలను ల్బంబర్గ్ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానించడం ద్వారా డిజిటల్ చెల్లింపుల రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చు. వీసా సంబంధిత అంశాల గురించి మాట్లాడితే ప్రస్తుతం భారతీయ పౌరులు ల్బంబర్గ్ సందర్శించడానికి ముందస్తుగా షెంజెన్ వీసా పొందవలసి ఉంటుంది. భారతీయులకు ల్బంబర్గ్ చేరుకున్నాక వీసా ఇచ్చే (వీసా ఆన్ అరైవల్) సదుపాయం ప్రస్తుతం అందుబాటులో లేదు. అయితే జైశంకర్ పర్యటనలో భాగంగా వీసా ప్రక్రియను మరింత సులభతరం చేయడం మరియు వ్యాపారవేత్తలు, విద్యార్థులు, నిపుణుల కోసం వీసా మంజూరులో జాప్యాన్ని తగ్గించే అంశాలపై చర్చలు జరిగాయి. యూరోపియన్ యూనియన్‌తో భారత్ జరుపుతున్న చర్చలు సఫలమైతే భవిష్యత్తులో భారతీయ పర్యాటకులు మరియు నిపుణులకు మరింత సులభతరమైన వీసా నిబంధనలు వచ్చే అవకాశం ఉంది.అంతరిక్ష రంగంలో కూడా భారత్ మరియు ల్బంబర్గ్ మధ్య భాగస్వామ్యం బలపడుతోంది. ఇప్పటికే ల్బంబర్గ్ కు చెందిన ఉపగ్రహాలను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ విజయవంతంగా ప్రయోగించింది. భవిష్యత్తులో అంతరిక్ష వనరుల వినియోగం మరియు ఉపగ్రహ ఆధారిత సేవలలో భారత్ తన నైపుణ్యాన్ని ల్బంబర్గ్ తో పంచుకోవడానికి సిద్ధంగా ఉంది. సైబర్ భద్రత మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాల్లో ఉమ్మడి పరిశోధనలు చేయడం ద్వారా రెండు దేశాలు సాంకేతిక సవాళ్లను ఎదుర్కోవచ్చు. ఈ ద్వైపాక్షిక సంబంధాలు కేవలం ప్రభుత్వాల స్థాయిలోనే కాకుండా ప్రైవేట్ రంగంలో కూడా విస్తరించినప్పుడు మాత్రమే పూర్తి స్థాయి ప్రయోజనాలు అందుతాయి.విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ల్బంబర్గ్ పర్యటన భారత దౌత్య రంగంలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖించింది. భౌగోళికంగా చిన్న దేశమైనప్పటికీ, ఆర్థిక మరియు సాంకేతిక రంగాలలో ప్రపంచ స్థాయి ప్రాముఖ్యత కలిగిన ల్బంబర్గ్‌తో భారత్ తన బంధాన్ని బలోపేతం చేసుకోవడం వ్యూహాత్మకంగా ఎంతో కీలకం. ఈ పర్యటన ద్వారా అటు ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడటమే కాకుండా, యూరోపియన్ యూనియన్‌తో భారత్ జరుపుతున్న చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందానికి బలమైన మద్దతు లభించింది. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న ఈ విశ్వాసం భవిష్యత్తులో పెట్టుబడులు, అత్యాధునిక సాంకేతికత మరియు ప్రజల మధ్య సంబంధాలను సరికొత్త శిఖరాలకు చేరుస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కోవడంలో మరియు సుస్థిర ఆర్థిక వృద్ధిని సాధించడంలో భారత్–ల్బంబర్గ్ భాగస్వామ్యం రాబోయే కాలంలో ఒక ఆదర్శవంతమైన నమూనాగా నిలవనుంది.

# పాకిస్థాన్ కుట్ర.. భారత యువతే టార్గెట్!

- భారత్‌ను బలహీనపరచాలని చూస్తున్న దాయాది దేశం
- భౌతిక విధ్వంసం తో పాటు భారతదేశ సామాజిక సామరస్యాన్ని దెబ్బతీయడం లక్ష్యం
- దేశ అంతర్గత భద్రతను దెబ్బతీసేందుకు ఆరంభించిన 'నిశ్శబ్ద యుద్ధం'
- పబ్జీ లేదా ఫ్రీ ఫైర్ వంటి ఆటలలోయువతతో అపరిచితుల సన్నిహితం
- టెక్నాలజీపై పట్టున్న టీనేజర్లను తమ వలలో వేసుకుంటున్న వైనం

తేజస్విని
హైదరాబాద్



భారతదేశం నేడు ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి కలిగిన దేశంగా ఎదుగుతోంది. మన దేశాభివృద్ధికి మూలస్తంభాలైన ఈ యువతను నీరుగార్చడం ద్వారా భారత్‌ను బలహీనపరచాలని పొరుగు దేశం పాకిస్థాన్, దాని గూఢచారి సంస్థ ఐఎస్ఐ దశాబ్దాలుగా కుట్రలు పన్నుతున్నాయి. సరిహద్దుల్లో నేరుగా యుద్ధం చేసి గెలవలేమని గ్రహించిన పాక్, ఇప్పుడు మన దేశ అంతర్గత భద్రతను దెబ్బతీసేందుకు 'నిశ్శబ్ద యుద్ధం' ప్రకటిస్తోంది. ఇందులో భాగంగానే మన టీనేజర్లను లక్ష్యంగా చేసుకుని వారి మెదళ్లను విషపూరితం చేస్తోంది. ఈ కుట్ర వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం కేవలం భౌతిక విధ్వంసం మాత్రమే కాదు, భారతదేశ సామాజిక సామరస్యాన్ని దెబ్బతీయడం. యువతలో దేశం పట్ల నమ్మకాన్ని పోగొట్టి, వారిని తీవ్రవాద భావజాలం వైపు మళ్లించడం ద్వారా దేశాన్ని లోపలి నుండే కుళ్ళిపోయేలా చేయాలని ఐఎస్ఐ చూస్తోంది. దీనికోసం వారు టెక్నాలజీని, సోషల్ మీడియాను ఆయుధాలుగా వాడుకుంటున్నారు. ఒకప్పుడు సరిహద్దుల దగ్గర మాత్రమే ఉండే ఈ ముప్పు, నేడు ప్రతి ఒక్కరి చేతిలో ఉన్న మొబైల్ ఫోన్ ద్వారా మన ఇంట్లోకి ప్రవేశించింది.ప్రస్తుత తరుణంలో (2024–2026 మధ్య) ఈ స్లీపర్ సెల్స్ కార్యకలాపాలు కొత్త పుంతలు తొక్కాయి. అమాయక యువతను కేవలం ఏజెంట్లుగా మాత్రమే కాకుండా, దేశ వ్యతిరేక సమాచారాన్ని వ్యాప్తి చేసే సాధనాలుగా వాడుకుంటున్నారు. ఇది దేశ భద్రతకు ఒక పెద్ద సవాలుగా మారింది.

**కుట్రల చరిత్ర –పరిణామం:** పాకిస్థాన్ ఐఎస్ఐ ఈ స్లీపర్ సెల్స్ వ్యూహాన్ని నిన్న మొన్న ప్రారంభించింది కాదు. 1980ల చివరలో కాశ్మీర్ లోయలో స్థానిక యువతను ఆయుధాల వైపు మళ్లించడం ద్వారా దీనికి బీజం పడింది. అప్పట్లో కేవలం సరిహద్దులకు ఆనుకుని ఉన్న రాష్ట్రాల్లోనే ఈ ప్రభావం ఉండేది. కానీ 1993 ముంబై పేలుళ్ల సమయంలో, స్థానిక గూఢచారుల వ్యవస్థ ఎంత పటిష్టంగా ఉందో భారత్‌కు తెలిసొచ్చింది. అప్పటి నుండి ఐఎస్ఐ తన నెట్‌వర్క్‌ను దేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా విస్తరించడం మొదలుపెట్టింది.2000వ సంవత్సరంలో ఇంటర్నెట్ వినియోగం పెరగడంతో, ఐఎస్ఐ తన పద్ధతులను డిజిటల్ రూపంలోకి మార్చుకుంది. 2008 ముంబై దాడుల (26/11) సమయంలో ఉగ్రవాదులకు స్థానిక సమాచారం అందించడంలో ఈ స్లీపర్ సెల్స్ కీలక పాత్ర పోషించాయి. అప్పట్లో కేవలం నిరక్షరాస్యులు లేదా నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకునేవారు. కానీ ఇప్పుడు చదువుకున్న వారు, టెక్నాలజీపై పట్టున్న టీనేజర్లను కూడా తమ వలలో వేసుకుంటున్నారు. గత కొన్నేళ్లుగా పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ చితికిపోవడంతో, వారు భారీ ఎత్తున సైనిక దాడులు చేయలేక, ఇలాంటి తక్కువ ఖర్చుతో కూడిన 'హైబ్రిడ్ వార్ఫ'పై దృష్టి పెట్టారు. విదేశాల్లో ఉంటున్న ఏజెంట్ల ద్వారా నిధులను మళ్లించడం, భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థను దెబ్బతీయడం వంటి పనులను ఈ స్లీపర్ సెల్స్ ద్వారా చేయిస్తున్నారు. ఇది క్రమంగా ఒక విష వలయంలా విస్తరించి దేశ భద్రతకు పెను సవాలుగా మారింది.

**టీనేజర్లను టార్గెట్ చేసే విధానాలు:**

**ఆన్‌లైన్ గూఢచర్యం :** ఐఎస్ఐ ఏజెంట్లు ప్రస్తుతం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, మరియు టెలిగ్రామ్ వంటి యాప్‌లను వేదికగా చేసుకుంటున్నారు. టీనేజర్లకు ఆకర్షణీయమైన అమ్మాయిల ఫోటోలతో స్నేహం చేసి (హనీ ట్రాప్), వారి నుండి సున్నితమైన సమాచారాన్ని సేకరిస్తారు. మొదట చిన్న చిన్న సహాయాలు అడిగి, ఆ తర్వాత వారిని పూర్తిగా తమ గుప్పిట్లోకి తీసుకుంటారు. ఒకసారి ఆ వలలో చిక్కుకున్నాక, భయం లేదా డబ్బు ఆశ చూపి వారిని ఏజెంట్లుగా మారుస్తారు.ఆన్‌లైన్ గేమింగ్ అనేది ఇప్పుడు ఒక ప్రమాదకరమైన మలుపుగా మారింది. పబ్జీ లేదా ఫ్రీ ఫైర్ వంటి ఆటలలో కలిసే అపరిచితులు, టీనేజర్లతో సన్నిహితంగా మెలగుతూ మెల్లగా వారిలో దేశ వ్యతిరేక ఆలోచనలు నాటుతున్నారు. ముఖ్యంగా ప్రభుత్వంపై ఉండే చిన్న చిన్న అసంతృప్తులను ఆసరాగా చేసుకుని, మతపరమైన ఉన్మాదాన్ని నూరిపోస్తున్నారు. ఇలాంటి వారు సమాజంలో చాలా సాధారణంగా కనిపిస్తూనే, తెర వెనుక దేశ రహస్యాలను పాకిస్థాన్‌కు చేరవేస్తుంటారు.వీరు చేసే మరో ప్రధాన పని 'డిజిటల్ ప్రచారం'. భారతదేశానికి వ్యతిరేకంగా తప్పుడు వార్తలను సృష్టించి, వాటిని వైరల్ చేయడం ద్వారా దేశంలో అశాంతిని నెలకొల్పుతారు. ఏదైనా చిన్న గొడవ జరిగినప్పుడు దాన్ని మతపరమైన రంగు పూసి, యువతను రెచ్చగొట్టి వీధుల్లోకి వచ్చేలా చేస్తారు. తద్వారా పోలీసుల దృష్టి మరల్చి, ఆ సమయంలో పెద్ద విధ్వంసాలకు ప్లాన్ చేస్తారు.

**కార్యకలాపాల తీరు :** ఒక టీనేజర్ ఐఎస్ఐ వలలో చిక్కుకున్న తర్వాత, వారిని నేరుగా బాంబులు పెట్టమని అడగరు. మొదట వారిని మానసిక సిద్ధం చేయడానికి చిన్న చిన్న పనులు అప్పగిస్తారు. ఉదాహరణకు, స్థానిక పోలీస్ స్టేషన్ లేదా ఆర్మీ క్యాంప్ ఫోటోలు తీయమనడం, రైల్వే ట్రాక్‌ల కదలికలను గమనించమనడం వంటివి చేస్తారు. యువతకు ఇవి కేవలం ఒక సాహసంలా అనిపిస్తాయి, కానీ ఈ చిన్న సమాచారమే పెద్ద దాడులకు పునాది అవుతుంది. ఆ తర్వాత దశలో, వీరిని 'క్యాష్ కొరియర్ల'గా వాడుకుంటారు. హవాలా మార్గంలో వచ్చే డబ్బును లేదా నకిలీ కరెన్సీని ఒక చోటు నుండి మరో చోటుకు చేరవేయడం వంటి పనులు వీరికి అప్పగిస్తారు. ఈ క్రమంలో యువతకు భారీగా నగదును ఆశ చూపి, వారు విలాసవంతమైన జీవితానికి అలవాటు పడేలా చేస్తారు. ఒక్కసారి డబ్బు రుచి మరిగిన యువత, ఆ తర్వాత ఐఎస్ఐ చెప్పే ఏ పనికైనా వెనకాడరు.చివరి దశలో, వీరిని 'లోన్ ఉల్ఫ్' దాడులకు సిద్ధం చేస్తారు. అంటే, ఎవరి సహాయం లేకుండా ఒంటరిగానే జనసమూహం ఉన్న చోట దాడులు చేయడం లేదా మతపరమైన ఉద్రిక్తతలు సృష్టించడం. దీనివల్ల నిఘా సంస్థలకు ముందే సమాచారం అందడం కష్టమవుతుంది. ఈ విధంగా ఒక సాధారణ విద్యార్థిని దేశానికి వ్యతిరేకంగా పోరాడే తీవ్రవాదిగా మార్చడంలో ఐఎస్ఐ అత్యంత క్రూరమైన పద్ధతులను అవలంబిస్తోంది.

**రక్షణ రహస్యాల చోరీ మరియు సైబర్ యుద్ధం :** ప్రస్తుతం యుద్ధం కేవలం సరిహద్దుల్లోనే కాదు, కంప్యూటర్ స్క్రీన్లపై కూడా జరుగుతోంది. భారతదేశంలోని రక్షణ శాఖకు చెందిన క్షిపణి ప్రయోగాలు, యుద్ధ విమానాల తయారీ కేంద్రాల సమాచారాన్ని దొంగిలించడానికి ఐఎస్ఐ ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా యువ హ్యాకర్లను ఆకర్షించి, వారి ద్వారా ప్రభుత్వ వెబ్‌సైట్లలోకి మాల్వేర్‌లను పంపిస్తున్నారు. టీనేజర్లు తెలియకుండానే తమ ఫోన్లలో ఇన్‌స్టాల్ చేసుకునే కొన్ని గేమ్స్ లేదా థర్డ్ పార్టీ యాప్‌ల ద్వారా వారి ఫోన్లను రిమోట్ కంట్రోల్ చేస్తారు. ఆ ఫోన్ మైక్రోఫోన్ లేదా కెమెరాను ఆన్ చేసి, మన ఇంటి లోపల లేదా కార్యాలయాల్లో జరిగే రహస్య సంభాషణలను రికార్డ్ చేస్తారు. ఇది ఒక భయంకరమైన గూఢచారి వ్యవస్థ, దీనికి ఎటువంటి సరిహద్దులు లేవు.

ముఖ్యంగా భారత సైనికుల కుటుంబ సభ్యులైన యువతను టార్గెట్ చేయడం ద్వారా, ఆ సైనికుల విధులు మరియు వారు ఎక్కడ మోహరించారో తెలుసుకుంటున్నారు. హనీ ట్రాప్ ద్వారా సైనికులను లోబర్చుకోవడమే కాకుండా, వారి పిల్లల ద్వారా రహస్యాలను సేకరించడం ఐఎస్ఐ చేస్తున్న అత్యంత నీచమైన కుట్రలలో ఒకటి. దీనివల్ల దేశ రక్షణ కవచంలో రంధ్రాలు పడే ప్రమాదం ఉంది.

**స్లీపర్ సెల్స్ ఎంత ప్రమాదకరం? :** స్లీపర్ సెల్స్ అనేవి భారతదేశ అంతర్గత భద్రతలో ఒక 'క్యాన్సర్ల' వంటివి. వీరు దాడులు జరిగే వరకు ఎవరికీ అనుమానం రాకుండా సాధారణ జీవితాన్ని గడుపుతారు. విద్యార్థులుగా, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా లేదా సాధారణ కార్మికులుగా నటిస్తూ దేశవ్యాప్తంగా విస్తరిస్తారు. వీరు చేసే గూఢచర్యం వల్ల భారత సైన్యం కదలికలు, రక్షణ వ్యవస్థల రహస్యాలు శత్రువులకు చేరుతున్నాయి. ఇది యుద్ధ సమయంలో దేశానికి కోలుకోలేని దెబ్బ తీస్తుంది. ఈ ఏజెంట్లు కేవలం సమాచార సేకరణకే పరిమితం కాకుండా, దేశంలో నకిలీ కరెన్సీని చెలామణి చేయడంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. దీనివల్ల దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది. అలాగే మాదకద్రవ్యాల సరఫరా ద్వారా యువతను వ్యసనపరులుగా మార్చి, వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. డ్రగ్స్ అమ్మడం ద్వారా వచ్చిన డబ్బును తిరిగి ఉగ్రవాద కార్యకలాపాలకు వాడుకుంటారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఈ స్లీపర్ సెల్స్ నెట్‌వర్క్ ఎంత బలంగా ఉందంటే, ఎక్కడో పాకిస్థాన్‌లో కూర్చున్న హ్యాండ్లర్లు, భారత్‌లోని ఒక మారుమూల గ్రామంలో ఉన్న టీనేజర్‌ను ప్రభావితం చేయగలుగుతున్నారు. వీరు ఏ క్షణంలోనైనా క్రియాశీలకంగా మారి బాంబు పేలుళ్లు లేదా విద్వేషపూరిత దాడులకు పాల్పడవచ్చు. వీరిని గుర్తించడం నిఘా సంస్థలకు కూడా ఒక పెద్ద సవాలుగా మారింది.

**గత చరిత్ర నుండి భారత్ నేర్చుకోవాల్సిన పాఠాలు:** భారతదేశం 1993 ముంబై వరుస పేలుళ్ల నుండి 2019 పుల్వామా దాడి వరకు అనేక చేదు అనుభవాలను ఎదుర్కొంది. ఈ ప్రతి దాడిలోనూ ఒక సాధారణ అంశం ఉంది, అది స్థానిక సహకారం. స్థానికంగా ఎవరైనా సహాయం చేయకుండా బయట దేశం నుండి వచ్చిన వారు ఇంత పెద్ద దాడులు చేయలేరు. ఈవిషయాన్ని మనం గమనించాలి. గతం మనకు నేర్పిన పాఠం ఏమిటంటే, శత్రువు బయట కంటే మన మధ్యే ఎక్కువగా ఉన్నాడని.2001 పార్లమెంట్ దాడి సమయంలో కూడా స్లీపర్ సెల్స్ వ్యవస్థ ఎంత బలంగా ఉందో చూశాము. ఆ సమయంలో సమాచార మార్పిడికి సాధారణ ఫోన్లు వాడేవారు, కానీ ఇప్పుడు వారు ఎన్‌క్రిప్టెడ్ యాప్‌లను వాడుతున్నారు. కాబట్టి మన నిఘా సంస్థలు కూడా తమ సాంకేతికతను ఆధునీకరించుకోవాలి. గతంలో జరిగిన తప్పుల నుండి నేర్చుకుని, దేశంలోని ప్రతి ప్రధాన నగరాన్ని సీసీటీవీ నెట్‌వర్క్‌తో అనుసంధానించడమే కాకుండా, డేటా అనలిటిక్స్ ద్వారా అనుమానాస్పద కదలికలను గుర్తించాలి.ప్రజలలో చైతన్యం తీసుకురావడంలో మనం గతంలో విఫలమయ్యాము. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. 'నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ల' నేతృత్వంలో ఒక పటిష్టమైన యంత్రాంగం పనిచేస్తోంది. అయితే, ఇది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. 1971 యుద్ధంలో దేశ ప్రజలంతా ఎలాగైతే సైన్యా నికి అండగా నిలిచారో, ఇప్పుడు ఈ డిజిటల్ యుద్ధంలో కూడా ప్రతి పౌరుడు ఒక సైబరు సైనికుడిలా మారి దేశ వ్యతిరేక శక్తులను అడ్డుకోవాలి.

**భారతదేశం ఏం చేయాలి?** గతంలో జరిగిన అనేక ఉగ్రదాడులను విశ్లేషిస్తే, మన నిఘా వ్యవస్థలోని లోపాలను శత్రువులు ఎలా వాడుకున్నారో అర్థమవుతుంది. ఇప్పుడు భారత్ ముందస్తు చర్యలు తీసుకోవడం చాలా అవసరం. ప్రతి పౌరుడు, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల డిజిటల్ ప్రవర్తనను గమనించాలి. సైబర్ పోలీసులు సోషల్ మీడియాలోని అనుమానాస్పద ఖాతాలపై నిరంతరం డేగ కన్ను ఉంచాలి. కృత్రిమ మేధస్సు వంటి అధునాతన సాంకేతికతను ఉపయోగించి ఇలాంటి కుట్రలను ముందే పసిగట్టాలి. పాఠశాలలు మరియు కళాశాలల్లో దేశ భక్తితో పాటు 'సైబర్ సెక్యూరిటీ'పై అవగాహన పెంచాలి. అపరిచితులతో ఆన్‌లైన్ స్నేహాలు ఎంత ప్రమాదకరమో విద్యార్థులకు వివరించాలి. యువతలో దేశం పట్ల గౌరవాన్ని పెంపొందించేలా ప్రత్యేక కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం కూడా చట్టాలను మరింత కఠినతరం చేసి, దేశద్రోహ కార్యకలాపాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు పడేలా చూడాలి. అంతేకాకుండా, సరిహద్దు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రజలు 'కమ్యూనిటీ పోలీసింగ్'లో భాగస్వాములు కావాలి. మీ చుట్టుపక్కల ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే లేదా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. భారతీయ నిఘా సంస్థలైన ఐబి, రా,ఎన్ఐఏ ల మధ్య సమన్వయం పెరగాలి. సమాచార మార్పి డి వేగంగా జరిగితేనే ఇటువంటి కుట్రలను మొగ్గలోనే తుంచివేయగలం. కేవలం సరిహద్దుల్లో కాపలా కాసే సైనికులే దేశాన్ని రక్షిస్తారనుకోవడం పొరపాటు. నేటి డిజిటల్ యుగంలో, మొబైల్ ఫోన్ వాడుతున్న ప్రతి యువకుడు, ప్రతి పౌరుడు ఒక అప్రమత్తమైన సైనికుడిలా వ్యవహరించాలి. సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మకుండా, అపరిచితుల ప్రలోభాలకు లొంగకుండా ఉండటమే మనం దేశానికి చేసే గొప్ప సేవ. యువతలో జాతీయ భావం, నైతిక విలువలు పెంపొందించడం ద్వారా మాత్రమే ఐఎస్ఐ వంటి సంస్థలు విసిరే విషపు గాలాలను మనం తెంచగలము.భారతదేశం యొక్క సమగ్రత మరియు సార్వభౌమాధికారం మనందరి చేతుల్లో ఉంది. ప్రభుత్వం, నిఘా సంస్థలు మరియు ప్రజలు – ఈ ముగ్గురూ ఒకే తాటిపై నిలబడితే పాకిస్థాన్ పన్నే ఎటువంటి కుట్రలైనా పటాపంచలు కాక తప్పదు. మన యువత మేధస్సు దేశ నిర్మాణానికి ఉపయోగపడాలే తప్ప, విధ్వంసానికి కాదు. అప్రమత్తతే మన ఆయుధం – ఐక్యత మన బలం. శత్రువు కుట్రలను తిప్పికొడదాం, నవ భారత నిర్మాణంలో భాగస్వాములవుదాం.

# పర్యావరణహిత ఉపాధి వైపు అడుగులు

- వ్యర్థాల నిర్వహణ, పునరుత్పాదక ఇంధనంలపై అవగాహన అవస్యం
- ప్రపంచ సుస్థిర ప్రమాణాలకు అనుగుణంగా దీర్ఘకాలిక ఉపాధి అవకాశాలు
- శ్రామిక శక్తిలోకి యువ జనాభా ప్రవేశించే ఆస్కారాలు
- విద్యుత్ చలనశీలత పైనే దృష్టి సారించాల్సిన అవసరం



- డా. సునీల్ కుమార్ పోతన,
9985011936

పర్యావరణ నాణ్యత, పునరుద్ధరన, సుస్థిర ఆర్థిక వృద్ధికి మద్దతు ఇచ్చే ఉపాధి అవకాశాలను పర్యావరణహిత ఉపాధిగా పరిగణిస్తారు. సుస్థిర వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ చలనశీలత, ఇంధన సామర్థ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాలలో పర్యావరణహిత ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. పర్యావరణహిత ఉద్యోగాలలో యువత చేరేందుకు అంతర్జాతీయ కార్మిక సంస్థ, ఐక్యరాజ్య సమితి పర్యావరణ కార్యక్రమం, ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి కృషి చేస్తున్నాయి. లింక్డ్ఇన్ గ్లోబల్ గ్రీన్ స్కిల్స్ రిపోర్ట్ 2025 ప్రకారం, సరఫరా కంటే పర్యావరణహిత నైపుణ్యత ఉన్న కార్మికులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ వేగంగా పెరుగుతూనే ఉంది. 2024 – 2025 మధ్య, ఈ రంగంలో 7.7 శాతం ఉపాధి పెరిగింది. పర్యావరణహిత నైపుణ్యత ఉన్న నిపుణులను సాంప్రదాయేతర రంగాలలో ఎక్కువగా నియమిస్తున్నారు. 2030 నాటికి ఐక్యరాజ్యసమితి పెట్టుకున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యలను సాధించేందుకు యజమానులు, ప్రభుత్వాలు, యువత, విద్యా భాగస్వాములను గ్రీన్ జాబ్స్ ఫర్ యూత్ ఒప్పందం ఒకచోటకు చేర్చుతోంది.

భారతదేశంలో, పెరుగుతున్న పర్యావరణ సవాళ్లు, వాతావరణ నిబద్ధతలు, వేగవంతమైన పట్టణీకరణ, సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి నేపథ్యంలో పర్యావరణహిత ఉపాధి ప్రాముఖ్యత పెరుగుతోంది. 2070 నాటికి కర్బన ఉద్గారరహిత దేశంగా మారడానికి, పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని గణనీయంగా విస్తరించడానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. భారతదేశంలో పెద్ద సంఖ్యలో శ్రామిక శక్తిలోకి యువ జనాభా ప్రవేశించడంతో పర్యావరణహిత ఉపాధి ఔచిత్యాన్ని మరింత పెంచుతుంది. పర్యావరణ స్థిరత్వానికి మద్దతు ఇస్తూ భవిష్యత్ సాంకేతికతలు, పర్యావరణహిత ఉపాధి రంగం అందిస్తోంది. పునరుత్పాదక ఇంధన పరిశ్రమ ఒక్కటే పది లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలను ఇస్తుందని అంచనా. సౌర విద్యుత్, జల విద్యుత్, పవన విద్యుత్, బయోమాస్, బయోఎనర్జీలలో గణనీయమైన ఉపాధి లభిస్తుంది. అభివృద్ధి చెందుతున్న ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలలో ఉపాధి పొందాలని జెన్–జెడ్ తరం ఆలోచిస్తోంది. గడిచిన రెండేళ్లలో పర్యావరణహిత ఉపాధి రంగం వేగంగా వృద్ధి చెందిందని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. వ్యర్థాల నిర్వహణ, స్థిరమైన నిర్మాణం, నీటి సంరక్షణ, పర్యావరణహిత ఉద్యోగాలు విస్తరిస్తున్నాయి. ఈ రంగంలో ఇంజనీర్లు, టెక్నీషియన్లు, ప్రాజెక్ట్ మేనేజర్లు, పర్యావరణ విశ్లేషకులు, ఫీల్డ్ వర్కర్లు అవసరం. భారతదేశంలో గ్రీన్ రోల్స్ కోసం మొత్తం నియామకం గత రెండు సంవత్సరాలలో 40 శాతానికి పైగా పెరిగింది, ఇది పరిశ్రమలు మరియు ప్రాంతాలలో పెరుగుతున్న డిమాండ్‌ను ప్రతిబింబిస్తుంది.

**కీలక చోదకాలు :** భారతదేశంలో పర్యావరణహిత ఉద్యోగాల వేగవంతమైన విస్తరణకు అనేక అంశాలు కారణమవుతున్నాయి. పునరుత్పాదక శక్తి, ఎలక్ట్రిక్ వాహనాలు, ఇంధన సామర్థ్యం, సుస్థిర మౌలిక సదుపాయాలకు బలమైన మద్దతు ఇచ్చేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి.పర్యావరణహిత పెట్టుబడులు, ఉపాధిని నేషనల్ సోలార్ మిషన్, నేషనల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ మిషన్, వివిధ రాష్ట్ర స్థాయి వాతావరణ కార్యాచరణ ప్రణాళికలు గణనీయంగా పెంచాయి. సాంకేతిక పురోగతి మరొక ప్రధాన కారణం. డిజిటల్ టెక్నాలజీలు, స్మార్ట్ గ్రిడ్‌లు, ఎనర్జీ స్టోరేజ్ వ్యవస్థలు సాంకేతిక నైపుణ్యాన్ని, పర్యావరణ పరిజ్ఞానంతో కలిపే కొత్త ఉద్యోగాలను సృష్టిస్తోంది. ప్రైవేట్ రంగ భాగస్వామ్యం, క్లీన్ ఎనర్జీ, సుస్థిరత ప్రాజెక్టులలో విదేశీ పెట్టుబడిని ఆకర్షిస్తోంది. దేశంలో యువత, యువ నిపుణులకు కొదవలేదు. సామాజిక బాధ్యత, నూతన ఆవిష్కరణలు, దీర్ఘకాలిక ఉపాధి వంటి సానుకూల అంశాలు ఆకర్షణీయంగా నిలుస్తున్నాయి. మెట్రోపాలిటన్ నగరాలతో పోలిస్తే టైర్–2 , టైర్–3 నగరాలలోనే పర్యావరణహిత ఉద్యోగరంగం విస్తరిస్తోంది, ప్రాంతీయ ఉపాధి సమతుల్యతను మెరుగుపరుస్తోంది.

**పునరుత్పాదక ఇంధన రంగం :** భారతదేశంలో పర్యావరణహిత ఉపాధిలో పునరుత్పాదక ఇంధన రంగం ఆధిపత్యం చెలాయిస్తోంది. సౌర విద్యుత్ ఉత్పాదనలో అనేక లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి. గ్రామీణ, ఉప–పట్టణ ప్రాంతాలలో గణనీయమైన ఉపాధిని పవన విద్యుత్, జల విద్యుత్, బయోఎనర్జీ వాహన పర్యావరణ వ్యవస్థ. ఎలక్ట్రిక్ వాహన తయారీ, బ్యాటరీ ఉత్పత్తి, ఛార్జింగ్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, బ్యాటరీ రీసైక్లింగ్, సంబంధిత పరిశోధన అభివృద్ధి కార్యకలాపాలలో ఉపాధి సృష్టించబడుతోంది. స్థిరమైన నిర్మాణం, పర్యావరణహిత భవనాలు మరొక ముఖ్యమైనకారణం. ఇంధన–సమర్థవంతమైన భవనాలు, స్మార్ట్ సిటీలు, ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, ప్రాజెక్ట్ నిర్వహణ, పర్యావరణ సమ్మతిలో ఉపాధిని వాతావరణ–స్థితిస్థాపక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు సృష్టిస్తున్నాయి. ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, ప్లాస్టిక్ రీసైక్లింగ్‌తో సహా వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ కూడా ముఖ్యమైన గ్రీన్ ఉపాధి రంగాలుగా అభివృద్ధి చెందుతున్నాయి. సేంద్రీయ వ్యవసాయం, సహజ వనరుల నిర్వహణ స్థిరమైన వ్యవసాయం, అటవీ, నీటి సంరక్షణ, భూమి పునరుద్ధరణలో పర్యావరణ ఉద్యోగాలను అందిస్తూనే ఉన్నాయి.

**ఉపాధి సామర్థ్యం :** రాబోయే దశాబ్దాలలో భారతదేశ పర్యావరణహిత ఉపాధి రంగం గణనీయంగా విస్తరిస్తుందని అంచనా.

2027ఉ28 ఆర్థిక సంవత్సరం నాటికి పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ చలనశీలత, వాతావరణ మౌలిక సదుపా యాలలో పెట్టుబడులు వేగవంతం కావడంతో భారతదేశం డెబ్బై లక్షలకు పైగా అదనపు ఉద్యోగాలను సృష్టించగలదని భావిస్తున్నారు. 2047 నాటికి ఐదు కోట్ల ఉద్యోగాలను పర్యావరణహిత ఉపాధి రంగం సృష్టించగలదని దీర్ఘకాలిక అంచనా. ఈ అంచనా లక్ష్యన్ని సాధించేందుకు పర్యావరణహిత సాంకేతికతను, నైపుణ్య అభివృద్ధి, వృత్తి శిక్షణ, విద్యపై దృష్టి సారించాలి. నైపుణ్యాల అంతరాన్ని తగ్గించాలి. ఆర్థిక స్థితిస్థాపకత, పర్యావరణ పరిరక్షణను నిర్ధారించడంలో పర్యావరణ అనుకూల ఉద్యోగాలు కీలక పాత్ర పోషిస్తాయి. భారతదేశ భవిష్యత్తు వృద్ధి కథలో హరిత ఉద్యోగాల పరివర్తన సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడానికి విద్య, నైపుణ్యా ల శిక్షణ, విధాన సమన్వయాన్ని బలోపేతం చేయడం చాలా అవసరం. ఆర్థిక, పర్యావరణ వ్యూహంలో భాగంగాపర్యావరణహిత ఉద్యోగాలను సృష్టించడం తప్పనిసరి. పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ చలనశీలత, సుస్థిర మౌలిక సదుపాయాలు, పర్యావరణ సేవలలో ఉపాధిలో బలమైన వృద్ధిని ప్రస్తుత గణాంకాలు చూపిస్తున్నాయి. సాంకేతిక ఆవిష్కరణలు, పెరుగుతున్న యువత భాగస్వామ్యంతో పర్యావరణహిత ఉపాధిలో ప్రపంచస్థాయిలో భారతదేశం ఎదగడానికి మంచి అవకాశం ఉంది.

## వంటింటిని స్మార్ట్ గా మార్చబోతున్న ఏఐ టెక్నాలజీ

ఇప్పటికే వైద్యరంగం నుంచి వాణిజ్య రంగం వరకూ ఇలా ప్రతి రంగం ఏఐ ఆధీనంలోకి వచ్చిన విషయం మనందరికి విధితమే.అయితే తాజాగా వంటింట్లో సైతం తమ మాయాజాలం ప్రదర్శించేందుకు (ఏఐ ) అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిద్ధంగా ఉండటాన్ని బట్టి ఖచ్చితంగా కృత్రిమ మేధ మానవ మేధను తలదన్నే స్థాయికి ఎదుగుతోంది అనే మాట సత్య దూరం కాదు.ఇంతకాలం బొగ్గుల కుంపట్ల నుంచి గ్యాస్ స్టౌవ్ ల వరకు సాగిన వంటింటి ప్రస్థానం ఇప్పుడు కొత్త మలుపు తీసుకుంటుండటం ఓ చెప్పుకొదగ్గ విశేషం.అంటే ఇదివరకు శ్రమకు మారుపేరైనా వంటింటి పని ఏఐ పుణ్యమా అని స్మార్ట్ గా మారబోతుంది అన్న మాట. అందులో భాగంగా స్మార్ట్ స్టౌవ్ లు,ఓవెన్లు,రిఫ్రిజిరేటర్ల లో ఏఐ తో పనిచేసే పరికరాలు మనకు స్వాగతం చెప్పబోతుండటం ఎంతైనా హర్షణీయమైన పరిణామం.అంతేకాదు అతిత్వరలో ఏఐ రోబోలు ఇంటి మనుషులుగా మారి వండి వారుస్తాయి,అలాగే షెఫ్,సర్వెంట్ గా ఇలా రక రకాల పాత్రల్లో సేవలను అందించేందుకు ఈ రోబో లు సంసిద్ధంగా ఉండటాన్ని బట్టి ' పాత ఒక రోత కొత్త ఒక వింత ' లా మనకు ఖచ్చితంగా అన్పించి తీరుతుంది అన్న మాట.ఇక వంటలను వేగవంతం చేయడం,రకరకాల రెసిపీలతో వండి పెట్టడమే లక్ష్యంగా చేసుకొని రూపొందిన ' కోడీ 29 ' కుకింగ్ రోబో ఆప్షన్స్ బట్టి 1500 వంటకాలను అందించడంతో పాటు,ఇది 21 రకాల మోడ్స్ తో పనిచేస్తుంది.అంతర్ నిర్మితంగా వున్న డిస్ ప్లేలో,కృత్రిమ మేథస్సు సాయంతో ఇది బహు బాగా ఉపయోగపడటం అనేది ఎంతైనా ఈ ఆధునిక కాలంలో టెక్నాలజీ ఎలా కొత్త పుంతలు తొక్కుతున్నదో అనే దానికి ప్రత్యక్ష నిదర్శనం వంటింట్లోకి ఈ రోబో ల ప్రవేశం అనే మాట అక్షర సత్యం.ఇలా (ఏఐ) అర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పాకశాస్రంలో సైతం ప్రవేశం గావించి భవిష్యత్ లో వంటశాలలన్నీ ఏఐ వశమైతే డేటా గొప్యతకు భంగం వాటిల్లడం,ఉద్యోగ భద్రతకు భరోసా లేకపోవడం,వంటల తయారీలో మానవ ప్రాధాన్యత తగ్గడం,మనుషుల మధ్య ఆర్థిక,సామాజిక అంతరాలు పెరగడం వంటి ఎన్నో సమస్యలు తలేత్తవచ్చని సామాజికవేత్తల్లో ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో,అలాంటి ఆందోళనలు ఏమి అవసరం లేదని ఆ సవాళ్ళను ఏఐ అధిగమిస్తుందని కూడా చాలామంది ధీమా వ్యక్తం చేస్తుండటం ఓ గొప్ప శుభ పరిణామమే మరీ. ఏదిఏమైనా మనిషి శ్రమను ప్రతిస్థాయిలో తగ్గించడానికి రోబో ల తయారీలో ఎన్నో ప్రయోగాలు,నూతన ఆవిష్కరణలు జరుగడం,ఇంకా జరుగుతూనే ఉండటాన్ని బట్టి ఇక నుంచి ఏఐల ప్రవేశం ప్రతి రంగంలో అత్యవసరం అనే వాస్తవం మన కళ్ళ ముందు సాక్షత్కరిస్తున్నది.అంతేకాదు పాఠాలు చెప్పే టీచర్ల దగ్గర నుంచి యుద్ధం చేసే సైనికుల వరకు ఇలా ప్రతి రంగంలోనూ మనిషి శారీరక శ్రమకు,కష్టానికి రీప్లేస్ మెంట్ కావాలంటే అది ఒక్క రోబో తోనే సాధ్యమన్నట్లుగా దూసుకుపోతున్నది ప్రస్తుత ఆధునిక టెక్నాలజీతో కూడిన ఏఐ.ఏమైనా మనిషి సామాన్యంగా చేయగలిగే పనులు అయిన ఆమ్లెట్ లేదా దోసె పెనంపై వేసి కాల్చడమా,పాలలో కాఫీ పొడి వేసి కలిపి కాఫీ పెట్టడమా,అలాగే ఒక బరువైన వస్తువును ఒక చోట నుండి మరో చోటికి తరలించడం,ఇలా మనిషి చేయగలిగే ఇత్యాది పనులన్నింటిని ఒక మరబొమ్మ నేర్చుకోవడం అంటే మాటలు కాదు.అయితే ఇప్పటికే అనేక రంగాలలో 'అసాధ్యాల్ని సుసాధ్యం చేసిన' రోబో మరమనుషులకు శిక్షణ ఇస్తే వంటింటి పనులు సైతం అవి నేర్చుకోవడం ఏమంత కష్టం కాబోదు.అన్నింటికి మించి భవిష్యత్ లో ఏఐ రోబో వంటింటికి వస్తే మానవమాత్రులం అయిన మనం వంట గదిలోకి అడుగుపెట్టాల్సిన పనే ఉండదు. హోటల్స్ లో ఆర్డర్ ఇచ్చినట్లు మెనూ చూసుకుని ఆర్డర్ ఇచ్చుకోవడమే తరువాయిమరీ!ఏఐ నా మజానా!

– బుగ్గన మధుసూదనరెడ్డి,( 9000369660),

## మారుతున్న పనిసంస్కృతి భవిష్యత్ దిశా నిర్దేశం దృక్పథం



రెండు వేల ఇరవై ఐదు సంవత్సరం పని ప్రపంచం స్థిరత్వం కంటే నిరంతర మార్పు ప్రధాన లక్షణంగా నిలిచింది; ఆర్థిక అనిశ్చితి, ఉద్యోగుల అంచనాల మార్పు, మిశ్రమ పని విధానం పరిపక్వత, శ్రేయస్సుపై బాధ్యత వంటి అంశాలు సంస్థలను మళ్లీ మళ్లీ సర్దుబాటు చేసుకునేలా చేశాయి. విభిన్న తరాలు, ఆశయాలు, నైపుణ్యాలను కలిగిన ఉద్యోగులను సమానంగా విలువచేసే సమగ్రత వ్యూహాత్మక అవసరంగా మారింది. నాయకత్వ లోతు, నమ్మకం, న్యాయం, అభివృద్ధి అవకాశాలే ఉద్యోగ నిలుపుదలకు మూలంగా నిలిచాయి. సాంకేతిక మార్పుల వేగంతో నైపుణ్యాభివృద్ధి తప్పనిసరి అయి, నియామకానికి మించి అంతర్గత పునర్నైపుణ్యమే ప్రధాన వ్యూహంగా ఎదిగింది. ఉద్యోగ అనుభవం ప్రతి పరస్పర చర్యలో కనిపించే కొలిచే ప్రమాణంగా మారగా, కృత్రిమ మేధస్సు మరియు విశ్లేషణ సామర్థ్యాలు మానవ కోణాన్ని కేంద్రములో ఉంచుతూ సంస్థల పనితీరును వేగవంతం చేశాయి. మృదువైన పదవీవిరమణ, సౌకర్యవంతమైన పని విధానాలు, కొత్త కార్మిక చట్టాల ద్వారా రక్షణ పెరుగుతూ, రెండు వేల ఇరవై ఆరు దిశగా భవిష్యత్తుకు సిద్ధమైన, సమగ్రతతో కూడిన కార్యాలయాలే విజయానికి మార్గమని ఈ దశ స్పష్టం చేసింది.

## షియోమీ రెడ్‌మి నోట్ 15 5జీ,ప్యాడ్ 2 ప్రో విడుదల



షియోమీ ఇండియా భారతీయ వినియోగదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రెడ్మీ నోట్ పదిహేను ఫైవ్ జీ మరియు రెడ్మీ ప్యాడ్ రెండు ప్రోలను విడుదల చేసింది. ఈ రెండు పరికరాలు బలమైన పనితీరు దీర్ఘకాల బ్యాటరీ సామర్థ్యం ఆకర్షణీయమైన డిస్ప్లే మరియు వినోదానికి అనుకూలమైన ఆడియో అనుభూతిని అందిస్తాయి. రెడ్మీ నోట్ పదిహేను ఫైవ్ జీ రోజువారీ ప్రయాణం పని వినోదం వంటి అవసరాలకు తట్టుకునే దృఢమైన రూపకల్పనతో పాటు మెరుగైన కెమెరా అనుభూతిని ఇస్తుంది. మరోవైపు రెడ్మీ ప్యాడ్ రెండు ప్రో పెద్ద తెర మల్టీటాస్కింగ్ చదువు వినోదం మరియు సృజనాత్మక పనులకు అనువుగా రూపొందించబడింది. షియోమీ హైపర్ ఓఎస్ ద్వారా ఇతర పరికరాలతో అనుసంధానం మెరుగ్గా ఉండగా దీర్ఘకాల సాఫ్ట్‌వేర్ మరియు భద్రతా నవీకరణలు వినియోగదారులకు నమ్మకాన్ని కలిగిస్తాయి.

## అల్ట్రా విలాస వాహనాలకు పెరుగుతున్న ఆదరణ




లెక్సస్ ఇండియా రెండు వేల ఇరవై ఐదు సంవత్సరాన్ని బలమైన విక్రయాలతో ముగించింది. ముఖ్యంగా ఎల్ ఎం మరియు ఎల్ ఎక్స్ వంటి అత్యంత విలాస వాహనాలకు దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఆదరణ కనిపించింది. ఈ రెండు మోడళ్లు కలిపి గణనీయమైన వృద్ధిని సాధించడంతో పాటు మొత్తం విక్రయాల్లో ముఖ్యమైన వాటాను అందించాయి. అదే సమయంలో ఆర్ ఎక్స్ మోడల్ కూడా స్థిరమైన వృద్ధితో లగ్జరీ ఎస్ యూ వీ విభాగంలో బ్రాండ్ స్థాయిని మరింత బలోపేతం చేసింది. అత్యున్నత సౌకర్యాలు ఆధునిక సాంకేతికత శక్తివంతమైన పనితీరు మరియు విలాస అనుభూతిని కోరుకునే వినియోగదారుల అభిరుచులు ఈ ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. వినియోగదారుల నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే సంవత్సరాల్లో మరింత ప్రత్యేకమైన అనుభవాలను అందించేందుకు కట్టుబడి ఉందని సంస్థ వెల్లడించింది.

## ఇన్ఫోసిస్-ఏడబ్ల్యూఎస్ జెనరేటివ్ ఏఐ భాగస్వామ్యం




ఇన్ఫోసిస్ సంస్థ అమెజాన్ వెబ్ సేవలు కలిసి సంస్థల్లో సృజనాత్మక కృత్రిమ మేధస్సు వినియోగాన్ని వేగవంతం చేస్తున్నాయి. ఈ భాగస్వామ్యంతో ఇన్ఫోసిస్ టోపాజ్ ద్వారా సాఫ్ట్‌వేర్ అభివృద్ధి మానవ వనరుల నిర్వహణ నియామకం విక్రయాలు మరియు సరఫరాదారుల నిర్వహణ వంటి కీలక విభాగాల్లో ఆటోమేషన్ సామర్థ్యం పెరుగుతోంది. కోడ్ తయారీ లోపాల గుర్తింపు పరీక్షలు మరియు పాత వ్యవస్థల ఆధునీకరణ వంటి ప్రక్రియలు మరింత వేగంగా ఖచ్చితంగా జరుగుతున్నాయి. వివిధ పరిశ్రమలకు అనువైన ఆధునిక పరిష్కారాల ద్వారా వినియోగదారుల అనుభవం మెరుగుపడుతూ ఉత్పాదకత పెరుగుతోంది. ఈ సహకారం ద్వారా సంస్థలు చురుకుదనం నవీనత మరియు దీర్ఘకాల విలువను సాధించే దిశగా ముందుకు సాగుతున్నాయి.

## బిమ్‌స్టెక్ దేశాలకు క్యాన్సర్ సంరక్షణ శిక్షణ



విశాఖపట్నంలో టాటా మెమోరియల్ కేంద్రానికి చెందిన హోమీ భాభా క్యాన్సర్ ఆసుపత్రిలో బిమ్స్‌టెక్ దేశాలకు చెందిన క్యాన్సర్ సంరక్షణ నిపుణుల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం రెండో దశ ప్రారంభమైంది. విదేశాంగ మంత్రిత్వ శాఖ సహకారంతో నిర్వహిస్తున్న ఈ నాలుగు వారాల కార్యక్రమంలో బంగ్లాదేశ్ భూటాన్ మయన్మార్ శ్రీలంక థాయిలాండ్ నేపాల్ దేశాల నుంచి ముప్పై ఐదు మంది నిపుణులు పాల్గొంటున్నారు. క్యాన్సర్ వ్యాధి పెరుగుతున్న నేపథ్యంలో నాణ్యమైన చికిత్స అందుబాటులో తేడాలను తగ్గించేందుకు నైపుణ్యాభివృద్ధి సామర్థ్య నిర్మాణంపై ఈ కార్యక్రమం దృష్టి సారించింది. క్యాన్సర్ నిర్ధారణ సర్జరీ ఉపశమన చికిత్స నివారణ మరియు రేడియేషన్ వంటి కీలక విభాగాల్లో శిక్షణ అందిస్తూ భారత్ ప్రాంతీయ ఆరోగ్య సహకారంలో తన పాత్రను మరింత బలోపేతం చేస్తోంది.

## పినాకా ఆయుధ వ్యవస్థ నవీకరణ ఒప్పందం



టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ భారత సేనకు పినాకా మల్టిపుల్ లాంచ్ రాకెట్ సిస్టమ్ (ఎంఎల్ఆర్ఎస్) మరియు బ్యాటరీ కమాండ్ పోస్ట్‌లను నవీకరించేందుకు కోసం సరఫరా ఆర్డర్ పొందింది. 510 అడ్వాన్స్‌డ్ బేస్ వర్క్‌షాప్‌తో కలిసి ప్రారంభ దశలో కొన్ని యూనిట్లపై పైలట్ సమగ్ర పరిశీలన జరిగింది. తర్వాత మిగిలిన యూనిట్లు సేనా వర్క్‌షాప్ ద్వారా భర్తీ, టాటా అవసరమైన భాగాలు, సాంకేతిక మద్దతు. దీని ద్వారా భారతీయ రక్షణ తయారీలో స్వావలంబన మరియు ముఖ్యమైన భూయుద్ధ సామర్థ్యం మరింత బలోపేతం అవుతుంది.

# మూడో రోజూ నష్టాల్లోనే స్టాక్ మార్కెట్ సూచీలు

### సెన్సెక్స్ 102.20 పాయింట్ల నష్టం-నిఫ్టీ 37.95 పాయింట్ల నష్టం-డాలరుతో రూపాయి మారకం విలువ 89.87

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ నష్టాల్లో ముగిశాయి. భౌగోళిక ఉద్రిక్తతలు, ట్రంప్ టారిఫ్ హెచ్చరికలు ప్రతికూల ప్రభావం చూపాయి.

దీనికితోడు ఎఫ్ఐఐల విక్రయాలు, త్రైమాసిక ఫలితాల సీజన్ వేళ మదుపర్లు అప్రమత్తత పాటించడమూ మరో కారణం. ఆటోమొబైల్, ఆయిల్ గ్యాస్ షేర్లు సూచీలు నష్టాలు చవిచూడగా.. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ షేర్లు రాణించాయి.



సెన్సెక్స్ ఉదయం 84,620.40 పాయింట్ల (క్రితం ముగింపు 85,063.34) వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. చివరకి 102.20 పాయింట్ల నష్టంతో 84,961.14 వద్ద ముగిసింది. నిఫ్టీ 37.95 పాయింట్ల నష్టంతో 26,140.75 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 89.87గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో మారుతీ సుజుకీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్ పాసింజర్ వెహికల్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టైటాన్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, సన్‌ఫార్మా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 60.38 డాలర్లు, బంగారం ఔన్సు 4,464.01 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి.

# లార్డ్ మార్క్ 153 యుఎస్ - ఎఫ్ డిఏ

### లిస్టెడ్ ఉత్పత్తులతో ఉన్న సంస్థల్లో ఒకటిగా మారింది




భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వైవిధ్యభరితమైన సమ్మేళన సంస్థలలో ఒకటైన లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, 153 ఆర్థోసర్జికల్ ఉత్పత్తులను కవర్ చేసే యుఎస్ –ఎఫ్ డిఏ రిజిస్ట్రేషన్లను పొందే కంపెనీలలో ఒకటిగా అవతరించడం ద్వారా ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది, ఇది భారతీయ వైద్య పరికరాల తయారీదారులకు కొత్త బెంచ్‌మార్క్‌ను ఏర్పాటు చేసింది.

ఈ విజయంపై వ్యాఖ్యానిస్తూ, లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సచ్చిదానంద్ ఉపాధ్యాయ్ మాట్లాడుతూ, "ఈ వైలురాయి నియంత్రణ గుర్తింపుకు మించి విస్తరిస్తూ సాగుతుంది. ప్రపంచ స్థాయి వైద్య పరికరాలను భారతదేశం నుండి ప్రపంచ స్థాయిలో రూపొందించవచ్చు, తయారు చేయవచ్చు మరియు నియంత్రించవచ్చు అనే మా నమ్మకాన్ని ఇది బలోపేతం చేస్తుంది. 153 ఆర్థోసర్జికల్ ఉత్పత్తులకు యుఎస్ – ఎఫ్ డిఏ గుర్తింపు పొందిన కంపెనీలలో ఒకటిగా ఉండటం మా సిల్వాస్సా తయారీ వేదిక యొక్క బలం, మా నియంత్రణ క్రమశిక్షణ మరియు ప్రపంచవ్యాప్తంగా అనుకూలమైన ఆరోగ్య సంరక్షణ పరిష్కారాల విశ్వసనీయ వనరుగా భారతదేశాన్ని ఉంచాలనే మా దీర్ఘకాలిక దృక్పథన్ని ప్రతిబింబిస్తుంది." అన్నారు.

ఇది యునైటెడ్ స్టేట్స్, లాటిన్ అమెరికా మరియు మధ్యప్రాచ్యంతో సహా అధిక నియంత్రణ కలిగిన అంతర్జాతీయ మార్కెట్లకు లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ యొక్క ప్రాప్యతను గణనీయంగా బలపరుస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు ఖర్చుతో కూడుకున్నప్పటికీ నియంత్రణకు అనుగుణంగా ఉండే ఆర్థోపెడిక్ పరిష్కారాలను ఎక్కువగా కోరుకుంటున్నందున, సంస్థాగత సరఫరాలు, ఆసుపత్రి భాగస్వామ్యాలు మరియు పంపిణీదారుల నేతృత్వంలోని ఎగుమతులను విస్తరించడానికి కంపెనీ మంచి స్థితిలో ఉంది. యుఎస్ –ఆధారిత అనుబంధ సంస్థ లార్డ్స్ మార్క్ గ్లోబల్ ఎల్ ఎల్ సి ద్వారా, లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్, యుఎస్ – ఎఫ్ డిఏ గుర్తింపు పొందిన భారతీయ ఆరోగ్య సంరక్షణ తయారీదారుల ఎంపిక చేసిన సమూహంలో చేరింది, ఇది ప్రపంచ మెడ్‌టెక్ విలువ గొలుసులో భారతదేశం యొక్క పెరుగుతున్న ఉనికిని మరింత బలోపేతం చేస్తుంది.

# చిరంజీవి ఆశీర్వదించిన వరుణవి సరిగమప గ్రాండ్ ఫినాలే

### మెగాస్టార్ శనివారం రాత్రి 9 గంటలకు వరుణవికి ఆశీర్వాదం అందించనున్నారు

బుల్లితెరపై అత్యంత ప్రజాదరణ పొందిన జీ తెలుగు సింగింగ్ రియాలిటీ షో 'సరిగమప లిటిల్ చాంప్స్' తుది అంకానికి చేరుకుంది. ఈ మెగా గ్రాండ్ ఫినాలే జనవరి 10 (శనివారం) రాత్రి 9 గంటలకు ప్రసారం కానుంది.

ఈ సందర్భంగా విడుదలైన ప్రోమోలో మెగాస్టార్ చిరంజీవి అద్భుత ప్రతిభతో ఆకట్టుకుంటున్న చిన్నారి వరుణవిని కలిసి ఆశీర్వదించారు.

షో ఆరంభం నుంచీ తన గాత్రంతోనే కాకుండా బుజ్జిబుజ్జి మాటలతో ఎందరో అభిమానులను సంపాదించుకుంది వరుణవి. తన ముద్దుముద్దు మాటలతో, అద్భుతమైన గాత్రంతో మెగాస్టార్ చిరంజీవిని కూడా ఫిదా చేసింది. ముఖ్యంగా 'ఏం పిల్లో.. నీ ముక్కు మీద కోపం' అంటూ ఈ చిన్నారి పాడిన తీరుకు మెగాస్టార్ ముగ్ధులయ్యారు. వరుణవి ప్రతిభను చూసి




ఆశ్చర్యపోయిన ఆయన, ఆమె భవిష్యత్తు బాధ్యతను, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను తాను అందిస్తానని ఆమె తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. వరుణవి ప్రతిభను కొనియాడుతూ, ఆశీస్సులు అందజేశారు.

ఈ అపురూప కలయికలో సరిగమప లిటిల్ చాంప్స్ కార్యక్రమాన్ని హోస్ట్ చేస్తున్న యాంకర్ సుధీర్, జడ్జీలుగా వ్యవహరిస్తున్న దర్శకుడు అనిల్ రావిపూడి, సినీ గేయ రచయిత అనంత్ శ్రీరామ్ , వరుణవి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిన్నారి వరుణవి చిరంజీవితో కలిసి చేసిన అల్లరి మిస్ కాకుండా ఈ శనివారం రాత్రి 9 గంటలకు జీ తెలుగులో ప్రసారమయ్యే సరిగమప లిటిల్ చాంప్స్ గ్రాండ్ ఫినాలేలో చూసేయండి. ఈ సీజన్ టైటిల్ పోరులో ఎవరు గెలవనున్నారో తెలుసుకోండి!

అంతేకాదు, ఆదివారం సాయంత్రం 6 గంటలకు జీ తెలుగు అందిస్తున్న సంక్రాంతి స్పెషల్ 'సంక్రాంతి అల్లుళ్లు పండగకి వస్తున్నారు' ఈవెంట్ ప్రసారం కానుంది.

ఈ వారంతం జీ తెలుగు అందిస్తున్న వినోదాన్ని మీరూ మిస్ కాకుండా చూడండి!

# ఆక్సిస్ బ్యాంక్ స్ప్లాష్ 2025 ప్రతిభా పోటీ



ఆక్సిస్ బ్యాంక్ తన వార్షిక ఆర్ట్, క్రాఫ్ట్, సాహితీ పోటీ స్ప్లాష్ 2025ను విజయవంతంగా నిర్వహించింది. దేశంలో 995 పాఠశాలల్లో 2.66 లక్షలకు పైగా విద్యార్థులు 'స్వప్నాలు' అనే ప్రధాన అంశం. ఈ పోటీ ద్వారా చిన్నారులు తమ సృజనాత్మకతను, కలల ప్రతిఫలాలను వ్యక్తీకరించడానికి ప్రోత్సాహం పొందారు.

దక్షిణ ప్రాంతంలో హైదరాబాద్, బెంగళూరు, గుంటూరు, బగలకోట్, విశాఖపట్నం, కడప, నెల్లూరు వంటి 308 పాఠశాలల్లో పోటీ జరిగింది. 7ఉ10 ఏళ్ల వయసున్న విద్యార్థులు 'నా కలల జీవితంలో ఒక రోజు' అంశంపై, 11ఉ14 ఏళ్ల విద్యార్థులు 'నేను కలలు కని భవిష్యత్తు' అంశంపై ఎంట్రీలు సమర్పించారు.

పోటీతో పాటుగా, 'ఏఐ డ్రీమ్ జెనరేటర్' అనే ఇంటరాక్టివ్ డిజిటల్ టూల్ ప్రారంభించబడింది, దీని ద్వారా చిన్నారులు తమ కలలను ఆర్ట్, క్రాఫ్ట్ లేదా సాహితీ ద్వారా ఆవిష్కరించవచ్చు. ఈ సాధనం ద్వారా పిల్లలు కారు, జంతువులు, మరియు భవిష్యత్తు నగరాల వంటి సృజనాత్మక కలలను విస్తరించవచ్చు.

పోటీ ముగింపులో, ఆరు జాతీయ విజేతలు ₹1 లక్ష, ఆరు జాతీయ రన్నర్–అప్‌లు ₹50,000 ఇస్తారు. వీరి కళాకృతి బెంగళూరు మ్యూజియం ఆఫ్ ఆర్ట్ అండ్ ఫోటోగ్రఫీ (మ్యాప్)లో ప్రదర్శించబడుతుంది. టాప్ 40 మంది అర్హులైన విద్యార్థులు ఇక్సిగో మరియు అమెరికన్ టూరిస్టర్ వంటి భాగస్వామి బ్రాండ్ల నుండి ఉచిత గూడీస్, వౌచర్లు పొందనున్నారు.

# హైదరాబాద్‌లో ఫిన్నిష్ ఎడ్యుకేషన్‌తో హెవ్స్ కొత్త క్యాంపస్

హొరిజన్ ఎక్స్‌పీరియన్షియల్ వరల్డ్ స్కూల్ (హెవ్స్) ఫిన్లాండ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ తో భాగస్వామ్యం కుదుర్చుకొని హైదరాబాద్‌లోని కొల్లూరు లో సౌత్ ఇండియాలో మొదటి ఫిన్నిష్ క్యాంపస్‌ను ప్రారంభించింది. టిసిసి క్లబ్‌లో జరిగిన ప్రారంభోత్సవంలో, ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి పొందిన ఫిన్నిష్ పెడగాజికల్ మోడల్‌ను తెలంగాణ విద్యార్థుల ముందుకు తీసుకురావడం లక్ష్యంగా ఉంచారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ నాయకులు, ఇన్నోవేటర్లు, ఆరోగ్య నిపుణులు పాల్గొని, విద్యా విధానంలో రూట్–బేస్డ్ లెర్నింగ్ నుండి ఎక్స్‌పీరియన్షియల్, చైల్డ్–సెంట్రిక్ ఎకోసిస్టమ్‌కు మార్పు అవసరాన్ని గుర్తుచేశారు. ప్రధాన అతిథులు, విద్యార్థులకు భవిష్యత్తు సిద్ధమైన విద్యను అందించడానికి ఇన్నోవేషన్–ఫస్ట్ మైండ్‌సెట్ అవసరాన్ని హైలైట్ చేశారు. శ్రీనివాస రావు ఎం, భారతదేశంలో అతిపెద్ద స్టార్టప్ ఇన్క్యుబేటర్‌ను నడిపిన అనుభవాన్ని సూచిస్తూ, హెవ్స్ కేవలం స్కూల్ కాకుండా, గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్ల కోసం ఇన్క్యుబేటర్‌గా పనిచేస్తుందని అన్నారు. డా. జోహన్ స్టోర్‌గార్డ్,




ఫిన్లాండ్‌లోని ఫిన్నిష్ విలువలను హైలైట్ చేస్తూ, హెవ్స్‌ భాగస్వామ్యం ప్రతి విద్యార్థికి హై–ట్రస్ట్, లో–స్ట్రెస్ వాతావరణంలో అకడమిక్ ఎక్సలెన్స్ అందించేలా చేస్తుందని చెప్పారు.

క్యాంపస్ డిజైన్, గ్లోబల్ స్టాండర్డ్స్ మరియు విద్యార్థుల సంక్షమంపై దృష్టి పెట్టబడింది. దివాకర్ చింతల, సింప్లిసిటీ ఫంక్షనాలిటీతో క్యాంపస్‌ను రూపొందించగా, ప్రతి క్లాస్‌రూమ్ మరియు కారిడార్‌లో క్యూరియాసిటీ, ప్రాబ్లమ్–సాల్వింగ్‌ను రేత్తించేలా చేశారు. రైతా మోచెర్ల, గ్లోబల్ కంపిటెన్స్‌పై దృష్టి పెట్టి, ఫిన్నిష్ భాగస్వామ్యం భారతీయ విద్యా ప్రమాణాలకు కొత్త ఇంటర్నేషనల్ బెంచ్‌మార్క్‌ను సృష్టిస్తుందని తెలిపారు. డా. లావణ్య, మెంటల్ హెల్త్ మరియు ఫిజికల్ యాక్టివిటీ పై ఫోకస్ చేసిన ఫిన్నిష్ మోడల్ 'ప్రివెంటివ్ మెడిసిన్ల లాగా పనిచేస్తుందని చెప్పారు. కొల్లూరు హెవ్స్ క్యాంపస్ 2026–27 అకడమిక్ సెషన్ కోసం తెరుచుకోనుంది. ఇది భారతీయ సాంస్కృతిక విలువలను ఫిన్నిష్ ఎక్స్‌పీరియన్షియల్ టెక్నిక్స్‌తో మిళితం చేసిన కరికులమ్ అందిస్తుంది. అడ్వాన్స్‌డ్ టెక్ ల్యాబ్స్, స్పెషలైజ్డ్ స్పోర్టింగ్ జోన్స్ వంటి వరల్డ్–క్లాస్ సౌకర్యాలతో, తల్లిదండ్రులు విద్యా భవిష్యత్తును ప్రత్యక్షంగా చూడమని హెవ్స్ ఆహ్వానిస్తుంది.

# ఆన్‌లైన్‌లో యెజ్డీ మోటార్సైకిల్‌లు లభ్యం



జవా యెజ్డీ మోటార్సైకిల్‌లు 2025 యెజ్డీ అడ్వెంచర్ మరియు రోడ్స్టర్ మోడళ్ళను ఆన్‌లైన్‌లో ఆమాజాన్ మరియు ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులోకి తీసుకొచ్చాయి. ఇప్పటికే షోరూమ్‌లలో విపరీతమైన అమ్మకాలతో ఆకట్టుకున్న ఈ మోడళ్లు ఇప్పుడు ఇంటి నుంచి ఆర్డర్ చేయవచ్చు. ప్రధాన మార్కెట్లలో మరింత సులభంగా అందుబాటులోకి రావడం ద్వారా సాహసభరిత రైడింగ్‌లో ఆసక్తి ఉన్న వాహనప్రియులందరికీ యెజ్డీ అనుభవాన్ని చేరుస్తుంది.

ఆన్‌లైన్ కొనుగోలు విధానం సరళంగా ఉంటుంది. వినియోగదారులు షోరూమ్ బుకింగ్ మొత్తాన్ని ఆమాజాన్ లేదా ఫ్లిప్‌కార్ట్‌లో చెల్లిస్తారు. స్థానిక అధికారిక డీలర్ ఆర్డర్‌ను ధృవీకరించి, రిమైండర్ ఆన్‌రోడ్ చెల్లింపులో సహాయం చేస్తారు. రిజిస్ట్రేషన్ మరియు ఇన్సూరెన్స్ పూర్తి అయిన తర్వాత డీలర్ ద్వారా చివరి హ్యాండ్ ఓవర్ జరుగుతుంది. యాక్సెసరీస్ మరియు అదనపు అంశాలు డీలర్ వద్దే లభిస్తాయి.

విభిన్న ఆన్‌లైన్ ఆఫర్లు వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి. ఆమాజాన్‌లో క్రెడిట్ కార్డు క్యాష్‌బ్యాక్, ప్రైమ్ సభ్యులకు అదనపు రాయితీ, నో–కాస్ట్ ఈఎంఐ వంటి ఆఫర్లు ఉన్నాయి. ఫ్లిప్‌కార్ట్‌లో బ్యాంక్ ఆఫర్లు మరియు క్రెడిట్ కార్డు క్యాష్‌బ్యాక్ అవకాశాలు లభిస్తాయి. జవా యెజ్డీ పరిధిలో అడ్వెంచర్, రోడ్స్టర్ మోడళ్ళతో పాటు 350, 42, 42 ఎఫ్టీ, 42 బొబర్, పిరాక్ మోడళ్ళు కూడా ఆన్‌లైన్‌లో లభ్యం.

జవా యెజ్డీ యజమానులకు విశ్వాస భరోసా కార్యక్రమం అందిస్తుంది. నాలుగు సంవత్సరాలు లేదా 50,000 కిలోమీటర్ల స్టాండర్డ్ వారంటీ, ఆరు సంవత్సరాల వరకు పొడిగింపు, ఏ సమయంలోనైనా రెండు సంవత్సరాల వారంటీ, ఒక సంవత్సరం రోడ్స్ సాయ సహాయం, ఐదు సంవత్సరాల ఏఎంసీ ప్యాకేజీ వంటి అనేక ప్రయోజనాలు యజమానులను నిరంతర సురక్షిత అనుభవంతో కలుస్తాయి. ఈ కార్యక్రమం ద్వారా యెజ్డీ మోటార్సైకిళ్లు నమ్మదగినవి అని నిరూపించబడుతుంది.

## వైబ్రెంట్ గుజరాత్ విభాగీయ సదస్సు ఆహ్వానం




మార్వాడి యూనివర్సిటీ గుజరాత్ రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధికి ₹1,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు మౌలిక సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదన సమర్పించింది. కుచ్–సౌరాష్ట్ర ప్రాంతంలో నిర్వహించబడే వైబ్రెంట్ గుజరాత్ విభాగీయ సదస్సులో దేశీయ, అంతర్జాతీయ సంస్థలు, మంత్రులు, పెట్టుబడిదారులు పాల్గొని విద్య, పరిశ్రమ, స్టార్టప్‌లు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై చర్చించనున్నారు. రెండు రోజుల సదస్సులో సెమినార్లు, ప్రదర్శనలు, అవగాహన ఒప్పందం సంతకాలు, బిజినెస్ సమావేశాలు, కొత్త సాంకేతికత పరిచయ కార్యక్రమాలు నిర్వహించబడి గుజరాత్‌ను ప్రపంచ స్థాయిలో ఆర్థిక, విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం.

## హైదరాబాదు 2025లో ఆహారం ఆర్డర్లు




2025లో హైదరాబాదు ఆహార ప్రియులకు స్విగ్గీ ద్వారా విప్లవాత్మక అనుభవం ఏర్పరిచింది. నగరం 175 లక్షల బిర్యానీలు, 39.9 లక్షల వెజ్ దోసాలను ఆర్డర్ చేసింది. చికెన్ బిర్యాని, వెజ్ దోస, ఇడ్లీ ప్రధానంగా ఆహార ప్రాధాన్యాల్లో ముందున్నారు. స్నాక్స్, డెసర్ట్స్, ప్రీమియం భోజనం, లేట్ నైట్ ఆర్డర్లు అన్ని విభాగాల్లో హైదరాబాదీయులు సరసమైన రుచులను ఆస్వాదించారు. హై ప్రోటీన్ ఆర్డర్లు 22.13 లక్షలు చేరి దేశంలో మూడో స్థానం సాధించాయి. స్విగ్గీ డైనౌట్ ద్వారా నగర వార్షికంగా ₹114.8 కోట్లు ఆదా చేశారు. బోల్ట్ ద్వారా వేగవంతమైన డెలివరీ, గ్రూప్ ఆర్డర్లు, ప్రైవేట్ ఆర్డర్లు, పెద్ద పార్టీలుఅన్నీ హైదరాబాదు ఆహార సంస్కృతిని ప్రతిబింబించాయి.

## అద్భుత కెమెరా డిజైన్‌తో రియల్‌మీ కొత్త స్మార్ట్‌ఫోన్లు




రియల్‌మీ 16 ప్రో సిరీస్ భారతీయ యువతకు ప్రత్యేకంగా లాంచ్ అయింది, ఇందులో ఫ్లాగ్‌షిప్ రియల్‌మీ 16 ప్రో మరియు ప్లస్ బుల్ రియల్‌మీ 16 ప్రో ఉంది. సిరీస్‌లో 200ఎంపీ లుమాకలర్ పోర్ట్రెయిట్ కెమెరా, 3.5ఎక్స్ పెరిస్కోప్ టెలిఫోటో లెన్స్, హెయిర్–లెవల్ బ్లర్, 3డి డెప్త్ ఫీచర్లు, మరియు ఏఐ–ఆధారిత వైబ్ మాస్టర్ మోడ్ వంటి ఫోటోగ్రఫీ సౌకర్యాలు ఉన్నాయి. అర్బన్ వైల్డ్ డిజైన్ ద్వారా నేచురల్ టెక్చర్స్ మరియు షహరిఅవైభోగం కలిపి ఎర్గోనామిక్ హ్యాండ్‌ఫీల్ మరియు సౌందర్యాన్ని అందిస్తుంది. 8.49 మిమీ స్లిమ్ ప్రొఫైల్, ఐపి69 వాటర్ డస్ట్ రెసిస్టెన్స్, మరియు కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7ఐ తో దీర్ఘకాలిక దీర్ఘాయుష్యాన్ని నిర్ధారిస్తుంది.

## ఇన్‌స్టామార్ట్-వైఎస్ఐయూ భాగస్వామ్యం




తెలంగాణ రాష్ట్ర యువతకు ఉద్యోగోపయోగ నైపుణ్యాలు అందించేందుకు ఇన్‌స్టామార్ట్ మరియు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కలిసి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా ఐదువేలకుపైగా యువతకు త్వరిత వాణిజ్య రంగంలో ఉపాధి అవకాశాలకు సిద్ధం చేసే శిక్షణ ఇవ్వనున్నారు. సరఫరా శృంఖల నిర్వహణ నిల్వ కేంద్రాల నిర్వహణ వినియోగదారుల సేవలు మరియు పంపిణీ వ్యవస్థలపై ప్రాయోగిక అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపొందించబడింది. తరగతి బోధనతో పాటు క్షేత్రస్థాయి అనుభవం అందించడం ద్వారా యువతను నేరుగా ఉద్యోగాలకు సిద్ధం చేస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలతో కూడిన బలమైన మానవ వనరులను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## హృదయ ఆరోగ్యం కోసం నేచురల్ సప్లిమెంట్






న్రూట్ కంపెనీ తాజాగా హృదయ ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ప్రత్యేకమైన సప్లిమెంట్ హార్టిసేఫ్‌ను ప్రవేశపెట్టింది. ఈ సప్లిమెంట్‌లో ఫ్రూట్‌ఫ్లో (టమాటో నుంచి తీసుకున్న ప్రత్యేక సారాన్ని) మరియు ద్రాక్ష గింజా సారం కలిపి ఉంటుంది. సాధారణంగా హృదయ ఆరోగ్యం కోలెస్ట్రాల్ మరియు రక్తపోటుపై ఆధారపడితే, హార్టిసేఫ్ రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడం ద్వారా హృదయాన్ని రక్షిస్తుంది. ఫ్రూట్‌ఫ్లో అనేది రక్తపోటు తగిన స్థాయిలో ఉంచడంలో సహాయపడే ఏకైక నేచురల్ యాంటిప్లేట్‌లెట్, ఇది జుఖీరూ ఆమోదం పొందిన ఆరోగ్య లాభం కలిగినది. ద్రాక్ష గింజా సారం రక్తనాళాల కట్టుదిట్టతను బలపరుస్తుంది. న్రూట్ జజూా నిమిష్ థకర్ సూచించినట్టు, భారతదేశంలో హృదయ సంబంధ వ్యాధుల తీవ్రత ఎక్కువగా ఉన్నందున, నిరోధక పరిష్కారాలు అవసరం. హార్టిసేఫ్ రోజువారీ రెండు కాప్సూల్‌లుగా తీసుకోవడం ద్వారా రక్తప్రవాహాన్ని సక్రమంగా ఉంచి హృదయ ఆరోగ్యాన్ని కాపాడవచ్చు. ఉత్పత్తి త్వరగా పనిచేస్తుంది, 1.5 గంటల్లో ప్రారంభమై 18 గంటలు కొనసాగుతుంది, మరియు ఇప్పుడు న్రూట్ వెబ్‌సైట్ మరియు కొన్ని రీటైల్ స్టోర్లలో లభిస్తుంది.

## అమెజాన్ పే ఫిక్స్ డిపాజిట్లు ప్రారంభం




అమెజాన్ పే ఇప్పుడు భారతదేశంలో తన ఆర్థిక సేవల విభాగాన్ని విస్తరించుతూ ఫిక్స్ డిపాజిట్లను ప్రవేశపెట్టింది. శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్ వంటి రెండు ప్రముఖ ఎన్‌బిఎఫ్‌సీలు మరియు శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, సౌత్ ఇండియన్ బ్యాంక్, స్లైస్, ఉత్తర్‌కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వంటి ఐదు భాగస్వామి బ్యాంకుల ద్వారా, కేవలం ₹1,000 నుండి డిపాజిట్ ప్రారంభించి, వార్షికంగా 8% వరకు వడ్డీ పొందవచ్చు. వృద్ధుల కోసం అదనంగా 0.5% వడ్డీ అందించబడుతుంది, అలాగే మహిళా పెట్టుబడిదారులకు శ్రీరామ్ ఫైనాన్స్ అదనంగా 0.5% వడ్డీ అందిస్తుంది. ఫిక్స్ డిపాజిట్లు అత్యల్ప రిస్క్, గ్యారంటీ ఉన్న రిటర్న్‌లతో ప్రజాదరణ పొందాయి, మరియు డిఐసిజిసి కింద బ్యాంకు వారీగా ₹5 లక్ష వరకు భద్రత పొందుతాయి. కస్టమర్లు అమెజాన్ పే ద్వారా భాగస్వామి సంస్థల ప్రతిపాదనలను పోల్చి, ఇష్టమైన బ్యాంక్ లేదా ఎన్‌బిఎఫ్‌సీ, కాలవ్యవధిని ఎంచుకొని, మొత్తం ప్రక్రియను డిజిటల్‌గా పూర్తి చేయవచ్చు. అమెజాన్ పే ఇప్పటివరకు పేమెంట్ ప్లాట్‌ఫారమ్ నుంచి పూర్తి ఆర్థిక సేవల భాగస్వామిగా అభివృద్ధి చెందింది, ఇందులో యుపిఐ, క్రెడిట్, బిల్లు చెల్లింపులు, ట్రావెల్ బుకింగ్స్, మరియు ఇప్పుడు పెట్టుబడుల ఉత్పత్తులు ఉన్నాయి.

## స్కూట్ జనవరి ప్రత్యేక సెల్




సింగపూర్ ఎయిర్‌లైన్స్‌లోని తక్కువ ఖర్చు ఎయిర్‌లైన్ స్కూట్, 7ఉ12 జనవరి 2026 మధ్య ప్రత్యేక జనవరి సేల్ ప్రకటించింది. భారతదేశం నుండి సింగపూర్ వరకు వన్వే ఎకనమీ టిక్కెట్లు కేవలం ₹5,900 నుండి ప్రారంభమవుతాయి. ఈ ప్రమోషనల్ టిక్కెట్లు 28 జనవరి 2026 నుండి 24 అక్టోబర్ 2026 వరకు ప్రయాణానికి వర్తిస్తాయి, అందులో బ్యాంకాక్, ఫుకెట్, బాలి, హాంకాంగ్, సియోల్, సిడ్నీ వంటి ఆహ్లాదకరమైన గమ్యస్థానాలు ఉన్నాయి. అమృత్‌సర్, చెన్నై, తిరువనంతపురం, విశాఖపట్నం, తిరుచిరాపల్లి మరియు కోయంబటూరు నుండి ప్రయాణికులు తక్కువ ధరలో రోమాంచక ప్రయాణాలు ఆస్వాదించవచ్చు. స్కూట్‌ప్లస్ ద్వారా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్‌లో ప్రాధాన్య చెక్–ఇన్, విశాలమైన సీట్లు, 15 కిలోల క్యాబిన్, 30 కిలోల చెక్ బాగేజ్, 30ఎంబి వై–ఫై వంటి సౌకర్యాలు పొందవచ్చు, ధర ₹14,900 నుండి ప్రారంభం. క్రిస్‌ఫ్లయర్ సభ్యులు ఈ సెల్‌లో టిక్కెట్లు బుక్ చేస్తే మైళ్ళు కూడా పొందవచ్చు. స్కూట్ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకుని, 60కి పైగా గమ్యస్థానాల నెట్‌వర్క్‌లో ప్రయాణం చేసి, వివిధ సాంస్కృతిక అనుభవాలు, భోజనం, మరియు ట్రావెల్ బైట్‌లిస్ట్‌ను ఆస్వాదించవచ్చు.




# భారత ప్రధాని మోడీ నాపట్ల సంతోషంగా లేరు



● భారత్ టారిఫ్‌లపై మరోసారి మాట్లాడిన ట్రంప్ ● అధిక సుంకాల కారణంగా మోడీలో ఆందోళన
● నావల్లే రష్యా నుంచి చమురు కొనుగోలను చాలా వరకు తగ్గించింది ● మా ఆంక్షలు రష్యాను తీవ్రంగా బాధిస్తున్నాయంటూ ట్రంప్ వ్యాఖ్యలు

వాషింగ్టన్ : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తనకు ఉన్న అనుబంధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీతో తనకు మంచి సంబంధం ఉందని, కానీ అధిక సుంకాల కారణంగా ఆయన సంతోషంగా లేరని అన్నారు. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం వాషింగ్టన్ డీసీలో జరిగిన హౌస్ జీఓపీ మెంబర్ రిట్రీట్లో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'ప్రధాని మోదీ నన్ను కలవడానికి వచ్చిన తర్వాత 68 అపాచీ హెలికాప్టర్లు ఆర్టర్ చేశారు. మోదీతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. కానీ అమెరికాకు భారత్ ఎక్కువ సుంకాలు చెల్లిస్తున్నందున మోదీ నాతో సంతోషంగా లేరు. కానీ, ఇప్పుడు వారు రష్యా నుంచి చమురు కొనుగోలను చాలా వరకు తగ్గించారు' అని ట్రంప్ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ వస్తువులపై అమెరికా 50 శాతం సుంకాలు విధిస్తోంది. అందులో రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేస్తుందనే కారణంగా భారత్పై అమెరికా 25 శాతం పన్ను విధించింది.రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుండటంపై తాను సంతోషంగా లేనని, భారత్పై అమెరికా అతి త్వరలో సుంకాలను పెంచే అవకాశముందని ప్రధాని మోదీకి తెలుసునని ఇటీవల ట్రంప్ పేర్కొన్నారు. 'నన్ను సంతోషపెట్టాలని వాళ్లు (భారత్) అనుకుంటున్నారు. ప్రధాని మోదీ మంచి చాలామంచి వ్యక్తి. నేను సంతోషంగా లేనన్న విషయం ఆయనకు తెలుసు. నన్ను సంతోషపెట్టడం చాలా ముఖ్యం. వారు రష్యాతో వ్యాపారం కొనసాగిస్తే మేం సుంకాలను పెంచుతాం. అది వారికి ఏమాత్రం బాగోదు. మా ఆంక్షలు రష్యాను తీవ్రంగా బాధిస్తున్నాయి' అని ట్రంప్ పేర్కొన్నారు. భారత్–అమెరికా మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్న వేళ టారిఫ్లు పెంచుతానని ట్రంప్ బెదిరింపులు రావడం గమనార్హం. కొన్ని నెలల కిందట ప్రధాని మోదీ తనతో మాట్లాడుతూ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపేస్తానని హామీ ఇచ్చినట్లు ప్రకటించి ట్రంప్ సంచలనం వ్యాఖ్యలు చేశారు.

రష్యా చమురు కొనుగోళ్లపై భారత్ వాదన : ఇదిలా ఉండగా, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ సమర్థించుకుంటూ వస్తోంది. దేశీయ ఇంధన అవసరాల దృష్ట్యా తక్కువ ధరకు లభిస్తున్న చమురును కొనుగోలు చేయడం తప్పనిసరి అని దిల్లీ స్పష్టం చేస్తోంది. ఉక్రయిన్ యుద్ధం తర్వాత రష్యా చమురుపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించడంతో, భారత్ రాయితీ ధరలకు చమురును దిగుమతి చేసుకుంటోంది. అయితే దీనిపై అమెరికా అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. భారత్ రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగించడం అమెరికా ఆంక్షల ప్రభావాన్ని తగ్గిస్తున్నాయన్న వాదన వినిపిస్తోంది.

రష్యా నుంచి రూ.15 లక్షల కోట్ల చమురు దిగుమతి : ఉక్రయిన్తో యుద్ధం మొదలైన దగ్గరి నుంచి రష్యా చమురును భారత్ ఇప్పటి వరకు 144 బిలియన్ యూరోల (రూ.15 లక్షల కోట్ల విలువైన) దిగుమతి చేసుకుంది. దిగుమతి చేసుకున్న మొత్తం శిలాజ ఇంధనాల విలువ 162.5 బిలియన్ యూరోలుగా ఉంటుందని ఐరోపా సంస్థ సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్‌ఎయిర్ (జ=జూా) వెల్లడించింది. అలాగే ఫిబ్రవరి, 2022 (యుద్ధం మొదలైన ఏడాది) నుంచి ప్రపంచ దేశాలకు చమురు అమ్మడం ద్వారా రష్యా ఒక ట్రిలియన్ యూరోల ఆదాయాన్ని పొందిందని తెలిపింది. రష్యా రాయితీ ధరలకు చమురును విక్రయించడం ప్రారంభించడంతో చైనా తర్వాత మన దేశం అతిపెద్ద దిగుమతిదారుగా ఉంది. ఫలితంగా మొత్తం మన చమురు దిగుమతుల్లో రష్యా వాటా 1% నుంచి 40 శాతానికి చేరింది. ఇక చైనా 210.3 బిలియన్ అలాగే ఫిబ్రవరి, 2022 (యుద్ధం మొదలైన ఏడాది) నుంచి ప్రపంచ దేశాలకు చమురు అమ్మడం ద్వారా రష్యా ఒక ట్రిలియన్‌యూరోల చమురును కొనుగోలు చేసిందని సీఆర్ఈఏ వెల్లడించింది. గ్యాస్, బొగ్గు దిగుమతులతో కలిపి ఆ మొత్తం 293.7 బిలియన్ యూరోలుగా ఉందని తెలిపింది.

# వెనెజువెలా ప్రజల శ్రేయస్సును భారత్ కోరుకుంటోంది

●అక్కడి పరిణామాలు ఆందోళనకరం ●'అమెరికా, వెనెజువెలా ప్రభుత్వాలు చర్చించాలి
● ప్రజల శ్రేయస్సు, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి ● భారత విదేశాంగ మంత్రి జైశంకర్ సూచన

న్యూఢిల్లీ : వెనెజువెలాలో జరుగుతున్న పరిణామాల పట్ల భారత్ తీవ్ర ఆందోళన చెందుతోందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. అమెరికా, వెనెజువెలా ప్రభుత్వాలు చర్చించి ప్రజల శ్రేయస్సు, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నట్లు స్పష్టంచేశారు. వెనెజువెలాపై అమెరికా సైనిక చర్య చేపట్టిన అనంతరం భారత్ నుంచి వచ్చిన మొదటి ప్రకటన ఇదే కావడం గమనార్హం.ల్బంబర్గ్ ఉపప్రధాని, విదేశాంగ మంత్రి అయిన జేవియర్ బెట్టెల్తో జైశంకర్ సమావేశమయ్యారు. ఇరుదేశాల ద్వైపాక్షక సంబంధాలు, భవిష్యత్ సహకారంపై ఇద్దరు నేతలు మాట్లాడారు. భారత్, ల్బంబర్గ్ 78 సంవత్సరాల దౌత్య సంబంధాలను పూర్తి చేసుకున్నట్లు జైశంకర్ తెలిపారు. ఐరోపా సమాఖ్యలో ల్బంబర్గ్ను కీలక భాగస్వామిగా భారత్ చూస్తుందని అన్నారు. అనంతరం విలేకరులోతో మాట్లాడుతూ, వెనుజువెలాలో జరుగుతున్న పరిణామాలపై ఆయన మాట్లాడారు."వెనెజువెలాలో జరుగుతున్న పరిణామాలపై మేము ఆందోళన చెందుతున్నాం. అక్కడి ప్రజల సంక్షమం, భద్రత దృష్ట్యా, అన్ని పక్షలు చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని మేము కోరుతున్నాం. వెనెజువెలాతో భారత్కు దశాబ్దాలుగా మంచి సంబంధాలు ఉన్నాయి. ఆ దేశ ప్రజలు ఈ క్లిష్ట పరిస్థితుల నుంచి క్షమంగా బయటపడాలని మేము ఆకాంక్షస్తున్నాము." – జై శంకర్, భారత విదేశాంగ మంత్రి అంతకు ముందు భారత విదేశాంగ శాఖ (ఎంఈఏ) కూడా వెనెజువెలా పరిస్థితుల స్పందిస్తూ 'శాంతియుత చర్చల ద్వారా అమెరికా, వెనెజువెలాలు సమస్యలను పరిష్కరించుకోవాలి' అని సూచించింది. "వెనెజువెలాలోని తాజా పరిస్థితులను మేము నిశితంగా గమనిస్తున్నాం. ఇది తీవ్ర ఆందోళన కలిగించే అంశం. ప్రాంతీయ శాంతి, సుస్థిరత కోసం అందరూ సంయమనం పాటించాలని భారత్ కోరుతోంది" అని ఆదివారం ఎంఈఏ ప్రకటించింది. కారకాస్లోని భారత రాయబార కార్యాలయం అక్కడ ఉన్న భారతీయులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, వారికి అన్ని విధాలా అవసరమైన సాయం అందిస్తామని తెలిపింది.

భారతీయలకు హెచ్చరిక : ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, అత్యవసరమైతే తప్ప వెనెజువెలాకు ప్రయాణం చేయవద్దని భారత పౌరులను కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. ఇప్పటికే అక్కడ ఉన్నవారు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించింది. కారకాస్లోని భారత రాయబార కార్యాలయంతో టచ్లో ఉండాలని కోరింది.

మాజీ రాయబారి ఏమంటున్నారంటే?

వెనెజువెలా మాజీ భారత రాయబారి వై..సిన్హా మాట్లాడుతూ, వెనెజువెలాపై అమెరికా సైనిక దాడి పట్ల, భారత ప్రభుత్వం చాలా జాగ్రత్తగా, ఆలోచనాత్మకంగా స్పందించిందని అన్నారు. అమెరికాతో ఉన్న ద్వైపాక్షక సంబంధాలను దృష్టిలో ఉంచుకొని భారత్ ఈ నిర్ణయం తీసుకుందని అభిప్రాయపడ్డారు. రష్యా, చైనాలు చాలా తీవ్రంగా అమెరికా దాడిని తీవ్రం ఖండించగా, భారత్ మాత్రం చాలా సంయమనంతో కూడిన ప్రకటన చేసిందని ఆయన గుర్తు చేశారు. మొత్తంగా చూసుకుంటే అంతర్జాతీయ సమాజం కూడా అమెరికా చర్యలను మద్దతు ఇవ్వడం లేదని ఆయన చెప్పారు. ఇజ్రాయెల్, అర్జెంటీనా లాంటి కొన్ని దేశాలు మాత్రమే అమెరికాకు మద్దతుగా నిలిచాయన్నారు.



అమెరికా దురాక్రమణ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆజ్ఞతో, యూఎస్ దళాలు వెనెజువెలాపై దాడులు చేసి, ఆ దేశాధ్యక్షుడైన నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్ను అదుపులోకి తీసుకున్నారు. వారిద్దరినీ నార్కో–టెర్రరిస్టులుగా పేర్కొంటూ, న్యూయార్క్లోని బ్రూక్లిన్ జైలులో ఉంచారు. అయితే తమపై మోపిన డ్రగ్స్, ఆయుధాల అక్రమ రవాణా కేసులను మదురో దంపతులు ఖండించారు. తాము నిర్దోషులమని అమెరికన్ కోర్టులో వాదించారు. అమెరికా నార్కో టెర్రరిజం, అక్రమ ఆయుధాల సరఫరా లాంటి కారణాలు చెబుతున్నప్పటికీ, వెనెజువెలాలోని అపారమైన చమురు నిక్షపాలను దోచుకోవడానికే ఈ దాడికి పాల్పడినట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# గ్రీన్లాండ్‌పై సైనిక చర్యకూ వెనుకాడబోం

ఐరోపా దేశాలు వ్యతిరేకించినా ఆ ద్వీపం తమకు కావాలంటున్న యూఎస్



వాషింగ్టన్ : డెన్మార్క్ ఆధీనంలో ఉన్న గ్రీన్లాండ్ దక్కించుకోవడానికి అమెరికా అన్ని రకాల మార్గాలను అన్వేషిస్తోంది. ఈ క్రమంలో బుధవారం వైట్హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. అమెరికా జాతీయ భద్రతా ప్రయోజనాల దృష్ట్యా గ్రీన్లాండ్ను స్వాధీనం చేసుకోవడం తమకు అత్యంత అవసరమని పేర్కొన్నారు. అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనకాడబోమని ఆమె స్పష్టం చేశారు. గ్రీన్లాండ్ అంశం అమెరికా భద్రత విషయంలో చాలా కీలకమని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భావిస్తున్నారని చెప్పారు. ఆర్కటిక్ ప్రాంతంలో రష్యా, చైనా వంటి ప్రత్యర్థులను నిరోధించడానికి ఇది అత్యంత కీలకమన్నారు. కమాండర్ ఇన్ చీఫ్గా అధ్యక్షుడికి అందుబాటులో ఉన్న అన్ని మార్గాల్లో సైనిక చర్య కూడా కూడా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.ఆర్కటిక్ ప్రాంతంలో రష్యా, చైనా తమ సైనిక, వాణిజ్య ఉనికిని వేగంగా పెంచుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో గ్రీన్లాండ్ వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన ప్రాంతంగా మారిందని అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు వ్యాఖ్యానించారు. ఆర్కటిక్లో భద్రతను బలోపేతం చేయడానికి గ్రీన్లాండ్పై నియంత్రణ అవసరమని అమెరికా భావిస్తోంది."గ్రీన్లాండ్ను దక్కించుకోవడం అమెరికా జాతీయ భద్రతకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని ప్రెసిడెంట్ ట్రంప్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఆర్కిటిక్ ప్రాంతంలో శత్రువులను నిరోధించడానికి ఇది ఎంతో కీలకం. ఈ విదేశీ విధాన లక్ష్యన్ని చేరుకోవడానికి అధ్యక్షుడు, ఆయన బృందం చర్చిస్తున్నారు. ఈ క్రమంలో, కమాండర్ ఇన్ చీఫ్ (అధ్యక్షుడు) అధికార పరిధిలో అమెరికా సైనిక బలగాలను ఉపయోగించే ఆప్షన్ ఆయనకు ఉంది" అని వైట్హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ చెప్పారు.

యూరోపియన్ దేశాల అభ్యంతరం :గ్రీన్లాండ్ స్వాధీనం చేసుకుంటామని అమెరికా పదే పదే చేస్తున్న వ్యాఖ్యలపై యూరోపియన్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం యూరోప్ దేశాల నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఆర్కటిక్ ప్రాంత భద్రతను ఒక దేశం నిర్ణయించలేదని, నాటో మిత్రదేశాల సహకారంతో, ఐక్యరాజ్యసమితి ఛార్టర్ సూత్రాలకు అనుగుణంగా సమిష్టిగా పరిష్కరించాల్సిందేనని స్పష్టం చేశారు. అంతేకాకుండా, గ్రీన్లాండ్ అనేది అక్కడి ప్రజలదని తేల్చి చెప్పారు. 'గ్రీన్లాండ్ అక్కడి ప్రజలది. డెన్మార్క్, గ్రీన్లాండ్కు సంబంధించిన అంశాలపై నిర్ణయం తీసుకునే హక్కు వారికే మాత్రమే ఉంది" – యూరోపియన్ నేతలు అన్నారు.వెనిజువెలా ప్రెసిడెంట్ నికోలస్ మదురోను అరెస్టు చేసిన తర్వాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్లాండ్ స్వాధీనంపై వ్యాఖ్యలు చేయడం అంతర్జాతీయంగా చర్చకు దారితీసింది. అంతకుముందు కూడా ట్రంప్ పలు సందర్భాల్లో గ్రీన్లాండ్ అమెరికాకు కావాలని బహిరంగంగానే ప్రకటించారు. ఇటీవల కూడా ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ప్రయాణిస్తున్న సమయంలో మీడియాతో మాట్లాడిన ట్రంప్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'మాకు గ్రీన్లాండ్ అవసరం. ప్రస్తుతం అది అత్యంత వ్యూహాత్మక ప్రాంతం. అక్కడ రష్యా, చైనా నౌకలు విస్తృతంగా ఉన్నాయి. జాతీయ భద్రత కోణంలో గ్రీన్లాండ్ చాలా ముఖ్యం. డెన్మార్క్ ఒంటరిగా దీనిని నిర్వహించలేరు' అని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో యూరప్ దేశాలు కూడా తనకు మద్దతు ఇస్తున్నాయని ట్రంప్ పేర్కొనడం గమనార్హం. ట్రంప్ కామెంట్స్ తర్వాత యూరోపియన్ నేతలు స్పందించారు. ట్రంప్ మాటలకు బిన్నంగా ప్రకటన విడుదల చేశారు.ఆర్కటిక్ ప్రాంతం సైనిక, ఆర్థిక, వ్యూహాత్మకంగా ప్రాధాన్యత పెరిగిన నేపథ్యంలో గ్రీన్లాండ్పై అమెరికా వ్యాఖ్యలు అంతర్జాతీయ రాజకీయాల్లో కొత్త ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. ఇదిలా ఉండగా, ఒకవైపు అమెరికా 'సైనిక చర్య' అని హెచ్చరిస్తుండగా, మరోవైపు ఐరోపా దేశాలు 'అంతర్జాతీయ చట్టాలను' ప్రస్తావిస్తున్నాయి.

# చట్టాలను ఉల్లంఘిస్తే సాగనంపుతాం

●భారతీయ విద్యార్థులకు అమెరికా హెచ్చరిక ● వీసా అంటే ప్రయోజనమే తప్ప, హక్కు కాదని వెల్లడి
● చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తే వీసా రద్దు చేస్తామని స్పష్టీకరణ ● విదేశీ విద్యార్థులపై ట్రంప్ సర్కారు కఠిన వైఖరి

వాషింగ్టన్ : భారతీయ విద్యార్థులకు భారత్లోని అమెరికా రాయబార కార్యాలయం బుధవారం కీలక హెచ్చరిక జారీ చేసింది. అమెరికాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అరెస్టు అయినా వెంటనే భారత్కు తిరిగి పంపిస్తామని వార్నింగ్ ఇచ్చింది. అలాంటి విద్యార్థుల వీసాలను రద్దు చేస్తామని వెల్లడించింది. చట్ట వ్యతిరేక ప్రవర్తనా శైలిని కలిగిన స్టూడెంట్స్కు భవిష్యత్తులోనూ అమెరికా వీసాలు దొరకవని స్పష్టం చేసింది. అమెరికా వీసా అనేది ఒక ప్రయోజనమే తప్ప, హక్కు కాదని అమెరికా రాయబార కార్యాలయం తేల్చి చెప్పింది. అమెరికా చట్టాల ఉల్లంఘనకు పాల్పడితే విద్యార్థులు తీవ్ర పర్యవసానాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఈమేరకు సందేశంతో ఎక్స్ వేదికగా ఒక ట్వీట్ చేసింది.

వారం క్రితమూ ఓ హెచ్చరిక : హెచ్–1బీ, హెచ్–4 వర్క్ వీసాలపై గతవారం కూడా భారత్లోని అమెరికా ఎంబసీ కీలక హెచ్చరిక చేసింది. వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ప్రొఫైల్స్, ఆన్లైన్ కార్యకలాపాలను డిసెంబరు 15 నుంచి తాము ముమ్మరంగా తనిఖీ చేస్తున్నామని వెల్లడించింది. ఈనేపథ్యంలో అభ్యర్థులకు వీసా ఇంటర్వ్యూల నిర్వహణలో జాప్యం జరుగుతుందని తెలిపింది. అమెరికా వలస చట్టాలను ఉల్లంఘించే వారిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు పెడతామని వార్నింగ్ ఇచ్చింది. అలాంటి వారికి అమెరికాలోకి అడుగుపెట్టే అవకాశం దొరకదని పేర్కొంది.

భారతీయ విద్యార్థులపై ట్రంప్ నిర్ణయాల ఎఫెక్ట్ : ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ సారథ్యంలోని అమెరికా సర్కారు అక్రమ వలసలకు అడ్డుకట్ట వేయడంపై ప్రధాన ఫోకస్ పెట్టింది. ఈక్రమంలోనే ప్రభుత్వ వలస విధానాలను కఠినతరం చేస్తోంది. భారతీయ టెక్ నిపుణులు, సాఫ్ట్వేర్ ఇంజినీర్లు అమెరికా గడ్డపైకి అడుగు పెట్టేందుకు అత్యంత ముఖ్యమైన హెచ్–1బీ వీసా ఫీజును అమాంతం రూ.89 లక్షలకు ట్రంప్ పెంచారు. 2025 సెప్టెంబరు 21 తర్వాత హెచ్–1బీ వీసాకు దరఖాస్తు చేసిన వారంతా ఈ ఫీజును కట్టాల్సి ఉంటుంది. విదేశీ విద్యార్థులు అమెరికాలో ఉండాల్సిన వ్యవధిపై పరిమితిని విధించాలనే ప్రతిపాదన కూడా ట్రంప్ సర్కారు పరిశీలనలో ఉంది. ఈ అంశాలు ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లాలి అనుకునే భారతీయ విద్యార్థులను పునరాలోచనలో పడేస్తున్నాయి. కొందరు అమెరికాకు ప్రత్యామ్నాయంగా ఇతర దేశాల్లోని యూనివర్సిటీలు, పరిశోధనా సంస్థల వైపు చూస్తున్నారు.

స్టూడెంట్ వీసాలపైనా ఎక్స్ట్రా బాదుడు: 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ చట్టం'పై 2025 జులై 4న అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ సంతకం చేశారు. అమెరికా పన్ను చట్టాలు, ప్రభుత్వ వ్యయ విధానాలలో మార్పులు చేయడమే ఈ బిల్లు ప్రధాన లక్ష్యం. ఈ చట్టం వల్ల రూ.21,463 విలువ చేసే 'వీసా ఇంటిగ్రిటీ ఫీజు' అమల్లోకి వచ్చింది. ఫామ్ ఐ–94 కోసం తప్పనిసరిగా రూ.2,060 ఛార్జీని చెల్లించాలనే నిబంధనను తీసుకొచ్చారు. అమెరికాలోని విదేశీయుల కదలికలను ట్రాక్ చేసేందుకు సంబంధించిన డాక్యుమెంట్ ఐ–94. విదేశీ విద్య కేటగిరీలోని ఎఫ్ (అకడమిక్), ఎం (ఒకేషనల్), జే (ఎక్స్ఛేంజ్) వీసాలు తీసుకునే వారూ ఈ ఛార్జీలను తప్పకుండా చెల్లించాల్సి ఉంటుంది. తద్వారా అమెరికా ఖజానా నిండనుంది. ట్రంప్ సర్కారు కోరుకుంటోంది కూడా అదే. ఈవిధంగా జమయ్యే డబ్బుతో అమెరికన్ల కోసం పలు సంక్షమ పథకాలను అమెరికా ప్రభుత్వం ప్లాన్ చేసింది. 'ట్రంప్ అకౌంట్స్'ను పేరుతో అమెరికాలోని బాలల కోసం పన్ను మినహాయింపు కలిగిన పొదుపు ఖాతాలను మంజూరు చేస్తారు. ఆ ఖాతాలలో అమెరికా ప్రభుత్వం రూ.90వేలను (1000 డాలర్లు) జమ చేస్తుంది. 2025 నుంచి 2028 మధ్య జన్మించే బాలలకే ఈ స్కీం వర్తిస్తుంది. పిల్లలు కలిగిన ఏటా 'చైల్డ్ ట్యాక్స్ క్రెడిట్'ను చెల్లిస్తుంటారు.




# కుక్కలొక్కటే మూగజీవులా?

● కోళ్లు, మేకలవి ప్రాణాలు కావా
● వీధికుక్కల అంశంపై సుప్రీం వ్యాఖ్యలు ● పెద్ద మొత్తంలో పిటిషన్లు దాఖలు అవుతుండడంపై అసహనం

ఢిల్లీ : వీధి కుక్కల వివాదంపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వీధి కుక్కల రక్షణపై పెద్ద మొత్తంలో పిటిషన్లు దాఖలు అవుతుండడంపై అసహనం వ్యక్తం చేసింది. "అందరూ కుక్కల గురించే ఆలోచిస్తుంటే..ఇతర జంతువుల జీవితాల సంగతేంటి? కోళ్లు, మేకల గురించి ఎందుకు మాట్లాడరు?వాటివి ప్రాణాలు కావా" అని ఈ కేసులో కుక్కల రక్షణపై వాదించిన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ను ప్రశ్నించింది. కుక్కలు కరవబోతున్నాయా లేదా అనే విషయాన్ని అవి దగ్గరకు వచ్చేంతవరకు తెలుసుకోలేమని వ్యాఖ్యానించింది. ఈ సమస్యకు చికిత్స కంటే నివారణే ముఖ్యమన్న అభిప్రాయం వ్యక్తం చేసింది.రోడ్లు, పాఠశాలల వద్ద కుక్కల వల్ల ప్రమాదాలు జరగడంపై సుప్రీం కోర్టు (ాబజూతీవఎవ జశీబతీ) ఆందోళన వ్యక్తం చేసింది. విద్యాసంస్థలు, ఆస్పత్రులు, రైల్వే స్టేషన్లు తదితర ప్రదేశాల్లో కుక్కలు కరుస్తోన్న ఘటనలు పెరిగిపోతున్న నేపథ్యంలో వీధి కుక్కలకు సంతాన నిరోధక శస్త్రచికిత్సలు చేయాలని అధికారులను ఆదేశించింది. దీనిపై న్యాయవాది కపిల్ సిబల్ స్పందిస్తూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాల్లో కుక్కలకు టీకాలు వేయడం, స్టెరిలైజ్ చేయడం, షెల్టర్లు నిర్మించడం వంటి పద్ధతులతో వీధి కుక్కల సమస్య తగ్గుతోందని తెలిపారు. చెత్త విపరీతంగా పేరుకుపోవడంతో వీటి బెడద తీవ్రమవుతోందన్నారు.



# పొలంలోని చెత్తతో 'బయో-బిటుమెన్ణ ఉత్పత్తి

● ఇక తగలబెట్టాల్సిన పనిలేదు వేల కోట్లు.. సంపాదించొచ్చు
● ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలచిన భారత్ ● కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ : రైతులు పంట కోశాక మిగిలిన గడ్డిని, చెత్తను ఏం చేయాలో తెలియక తగలబెడుతుంటారు. కానీ ఇకపై అదే చెత్త రైతులకు కాసుల వర్షం కురిపించబోతోంది. గడ్కరీ చెప్పిన ఆ గుడ్ న్యూస్ ఏంటంటే.. వాణిజ్య అవసరాల కోసం 'బయో–బిటుమెన్ణ ను ఉత్పత్తి చేయడంలో భారతదేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలిచిందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. భారత రోడ్డు మౌలిక సదుపాయాల రంగంలో ఈరోజు ఒక చారిత్రాత్మక మైలురాయి నమోదైందన్నారు.ఈ అద్భుతమైన ఆవిష్కరణ వెనుక ఉన్న కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (జూ×=) శాస్త్రవేత్తలకు గడ్కరీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. "వ్యవసాయ వ్యర్థాల నుండి రోడ్డు వరకు: పైరోలిసిస్ ద్వారా బయో–బిటుమెను అనే వారి పరిశోధన.. రైతుల పొలాల్లో మిగిలిపోయే వ్యర్థాలను ఎలా జాతీయ వనరుగా మార్చవచ్చో నిరూపించిందన్నారు. ఈ ప్రయోగం విజయవంతం కావడంలో కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్ అందించిన సహకారం మరువలేనిదని కొనియాడారు. ఆదా కానున్న రూ. 4,500 కోట్లు సాధారణ బిటుమెన్ (తారు)లో 15 శాతం మేర ఈ బయో–బిటుమెన్ను కలపడం ద్వారా భారతదేశానికి ఏటా సుమారు రూ. 4,500 కోట్ల విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందని గడ్కరీ వెల్లడించారు. దీనివల్ల విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ముడి చమురుపై ఆధారపడటం గణనీయంగా తగ్గుతుందన్నారు.

వ్యవసాయ వ్యర్థాలను ఇలా రోడ్ల నిర్మాణానికి వాడటం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, రైతులకు కొత్త ఆదాయ మార్గాలు (జీవనోపాధి) లభిస్తాయని చెప్పారు. మోదీ ప్రభుత్వం కలలుగంటున్న 'వికసిత్ భారత్–2047' సాధనలో, వృత్తాకార ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఇదొక విప్లవాత్మక ముందడుగు అని ఆయన అభివర్ణించారు.

**బిటుమెన్ అంటే ఏమిటి?**

బిటుమెన్ అంటే మనం రోడ్లు వేయడానికి వాడే నల్లటి 'తారు'. సాధారణంగా దీనిని ముడి చమురు (జతీబనవ ాఱశ్రీ) శుద్ధి చేసేటప్పుడు తీస్తారు. కానీ, ఇప్పుడు సరికొత్తగా వ్యవసాయ వ్యర్థాలు, గడ్డి నుంచి ఈ బయో–బిటుమెన్ ను తయారు చేస్తున్నారు. దీనివల్ల పర్యావరణానికి మేలు జరగడమే కాకుండా, రోడ్ల నాణ్యత, మన్నిక కూడా తగ్గి, మన రైతులకు ఆదాయం లభిస్తుంది.

# పెట్టుబడి వీడియోలు నకిలీవి

●నిర్మలాసీతారామన్ పేరిట సామాజిక మాధ్యమాలలో ప్రచారం
●కేంద్రం కానీ, ఆర్థిక మంత్రికానీ ప్రోత్సహించడం లేదనివెల్లడి



ఢిల్లీ : కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేరిట కొన్ని పెట్టుబడి వీడియోలు వైరల్ అవుతున్నాయి ఆమె కొన్ని పెట్టుబడి పథకాలకు ప్రచారం కల్పిస్తున్నట్టుగా వాటిల్లో ఉంది. దీనిపై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోకు చెందిన ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పందించింది. "సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోన్న ఆ వీడియోలు నకిలీవి. ఎలాంటి పెట్టుబడి పథకాలను కేంద్రం కానీ, ఆర్థిక మంత్రికానీ ప్రోత్సహించడం లేదు. అధికారిక పోర్టళ్లు, ఆర్బీఐ, సెబీ వంటి నియంత్రణ సంస్థల ద్వారా ఇలాంటి ప్రచారంలోని నిజానిజాలను ధ్రువీకరించుకోవాలి. అలాంటి ప్రకటనల్లో కనిపించే లింక్ను క్లిక్ చేసేముందు పరిశీలించుకోవాలి. ఎవరికీ ఓటీపీ, బ్యాంకింగ్కు సంబంధించిన వ్యక్తిగత వివరాలను షేర్ చేయొద్దు" అని ప్రజలను హెచ్చరించింది.

# హిజాబ్, బురాలను ధరిస్తే గోల్డ్ షాపుల్లోకి నో ఎంట్రీ
ఖ

● ఆల్ ఇండియా జ్యువెలర్స్ అండ్ గోల్డ్ ఫెడరేషన్ కొత్త రూల్
●దొంగతనాలను అరికట్టడానికే కొత్త నిబంధనలని వెల్లడి
● తనిఖీ జరిగాకే షాప్లోకి అనుమతిస్తారని ప్రకటన
● ఈ నియమం మహిళలతోపాటు పురుషులకు వర్తింపు



పట్నా : బిహార్లో జ్యువెలరీ షాపుల్లో దొంగతనాలకు చెక్ పెట్టడానికి ఆల్ ఇండియా జ్యువెలర్స్ అండ్ గోల్డ్ ఫెడరేషన్ ఓ కొత్త రూల్ను తీసుకొచ్చింది. బిహార్లో ఏ మహిళ అయిన హిజాబ్ లేదా బురా?ను ధరించి గోల్డ్ కొనడానికి వస్తే వాళ్లని షాప్లోకి అనుమతించకూడదనే నియమాన్ని తీసుకొచ్చింది.పురుషులకు సైతం వర్తిస్తుంది: ఆల్ ఇండియా జ్యువెలర్స్ అండ్ గోల్డ్ ఫెడరేషన్ ఆదేశాల ప్రకారం మహిళలతో పాటు పురుషులకు సైతం ఈ నియమం వర్తిస్తుందని తెలిపారు. ఏ పురుషుడైన వారి ముఖాన్ని స్కార్ఫ్ లేదా హెల్మెట్తో కవర్ చేసుకుని వస్తే వారిని కూడా దుకాణం లోపలికి అనుమతించకూడదని తెలిపారు. వారి ముఖాన్ని తనిఖీ చేసిన తర్వాతే బంగారం కొనడానికి అనుమతినివ్వాలని కోరారు.బురా?లను ధరించి నేరాలు: అయితే ఇలాంటి కొత్త రూల్ను మొట్టమొదటి సారిగా బిహార్లోనే అమలు చేశారు. బంగారం దుకాణాల్లో తరచూ జరుగుతున్న చోరిలా వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆల్ ఇండియా జ్యువెలర్స్ అండ్ గోల్డ్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడైన అశోక్ కుమార్ వర్మ తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో దొంగలు బురా?ను ధరించి జ్యూవెలరీ షాప్స్లో నేరాలు చేస్తున్నారని, కొన్ని సందర్భాల్లో దుకాణదారులను కూడా కాల్చుతున్నారని అందుకే ఈ నిబంధలను తీసుకొచ్చామని అశోక్ కుమార్ వర్మ వెల్లడించారు.ముఖాలను చూపించాకే ఎంట్రీ: ఈ నిర్ణయంతో మొత్తం బురా?లనే బ్యాన్ చేయలనేది తన ఉద్దేశం కాదన్నారు. దానికి బదులుగా ఎవరైతే హిజాబ్ గాని బురా?ను ధరించి గోల్డ్ షాప్కు వస్తే వారి ముఖాలను తప్పక చూపించాలని అంతే కాక ఈ నిర్ణయాన్ని ప్రజలంతా సమ్మతించి వారికి సహకరించాలని కోరారు. భద్రతా దృష్ట్యా ఈ నియమాన్ని తీసుకుని వచ్చుమన్నారు. ఇది మహిళలతో పాటుగా పురుషులకు కూడా వర్తిస్తుందని అశోక్ కుమార్ వర్మ అన్నారు.ముస్లిం మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ బురా?కు నేను వ్యతిరేకం కానని, ఇలా చేయడంతో కస్టమర్ అలాగే షాప్కీపర్ మధ్య మంచి సంబంధాలు ఏర్పాడతాయని అన్నారు. ఈ రూల్ ప్రత్యేకంగా ఒక్క కమ్యూనిటీకే కాకుండా ప్రతి ఒక్కరికీ వర్తిస్తుందని తెలిపారు. "నేను పాట్నా సెంట్రల్ ఎస్పీతో మాట్లాడాను. ఆయన ఈ నిర్ణయానికి సరే అన్నారు. ఇలాంటి కఠినమైన నిర్ణయం తీసుకోవడంలో బిహార్ మొదటి రాష్ట్రంగా నిలిచింది. అయితే ఈ రూల్ అనేక రాష్ట్రాల్లోని జిల్లాల్లో ముందు జాగ్రత్త చర్యగా అమలులో ఉంది". అని అశోక్ కుమార్ వెల్లడించారు.

ఎలాంటి వివాదానికి తావు లేదు: అయితే ఈ నిర్ణయం తీసుకోవడంపై రాష్ట్రంలో వ్యతిరేకత వచ్చే అవకాశాలు ఉన్నందున అశోక్ వర్మ ఈ విషయంపై మాట్లాడారు. " ఈ విషయంలో వ్యతిరేకత అంటూ ఏమి లేదు. మా సిబ్బందిలోని మహిళలు, పురుషులు కూడా హిజాబ్ను తీస్తారు. అలా చేయమని మేము వారిని అభ్యర్థిస్తామన్నారు. కేవలం భద్రతా కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని దీంట్లో ఎలాంటి వివాదానికి తావు లేదని అశోక్ వర్మ తెలిపారు.

ఆ ఘటన జరిగిన తర్వాత: డిసెంబర్ 15న పాట్నాలో బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ఆయుష్ డాక్టర్లకు లెటర్లను అందిస్తున్న సమయంలో హిజబ్ ధరించి ఉన్న ఓ ముస్లిం మహిళ మోహంపై హిజాబ్ను తొలగించాడు. ఇది రాష్ట్రంలో వివాదంగా చేలరేగింది. దీనికి సంబంధించిన వీడియో వైరల్ మారింది. సోషల్ మీడియాలో ఈ విషయంపై దేశామంతటా చర్చలు అయ్యాయి. ఈ ఘటన జరిగిన నెల రోజుల తర్వాత రాష్ట్రంలో ఈ రూల్ని తీసుకుని వచ్చారు.

ఉత్తరప్రదేశ్లోనూ సేమ్ రూల్: ఉత్తర్రప్రదేశ్లోని సిప్రి బజార్ ప్రాంతంలో కూడా బంగారు షాపుల్లో తరచూ దొంగతనాల బెడద పెరుగుతున్నందున అక్కడి దుకాణదారులు ఇదే తరహా నియమాన్ని తీసుకొచ్చారు. ముఖాన్ని కవర్ చేసుకున్న వారిని షాప్లోకి అనుమతించమని దీనికి సంబంధించిన బోర్డును వారి షాప్ లోపల పెట్టుకున్నారు.

# రష్యా నుంచి భారత్‌కు భారీగా చమురు

రూ.15 లక్షల కోట్ల చమురు దిగుమతి అయిందన్న ఐరోపా సంస్థ




న్యూఢిల్లీ : ఉక్రయిన్తో యుద్ధం మొదలైన దగ్గరి నుంచి డిస్కౌంట్ ధరకు లభిస్తోన్న రష్యా చమురును భారత్ కొనుగోలు చేస్తోన్న సంగతి తెలిసిందే . అప్పటినుంచి 144 బిలియన్ యూరోల (రూ.15 లక్షల కోట్ల విలువైన) క్రూడ్ ఆయిల్ను దిగుమతి చేసుకుంది. దిగుమతి చేసుకున్న మొత్తం శిలాజ ఇంధనాల విలువ 162.5 బిలియన్ యూరోలుగా ఉంది. ఈ మేరకు ఐరోపా సంస్థ సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్‌ఎయిర్ వెల్లడించింది. అలాగే ఫిబ్రవరి, 2022 (యుద్ధం మొదలైన ఏడాది) నుంచి ప్రపంచ దేశాలకు చమురు అమ్మడం ద్వారా రష్యా ఒక ట్రిలియన్ యూరోల ఆదాయాన్ని పొందిందని అంచనా వేసింది.రష్యా ) రాయితీ ధరలకు చమురును విక్రయించడం ప్రారంభించడంతో చైనా తర్వాత మన దేశం అతిపెద్ద దిగుమతిదారుగా మారింది. ఫలితంగా మొత్తం మన చమురు దిగుమతుల్లో రష్యా వాటా 1% నుంచి 40 శాతానికి చేరింది. ఇక చైనా 210.3 బిలియన్ యూరోల చమురును కొనుగోలు చేసిందని సీఆర్ఈఏ వెల్లడించింది. గ్యాస్, బొగ్గు దిగుమతులతో కలిపి ఆ మొత్తం 293.7 బిలియన్ యూరోలుగా ఉందని తెలిపింది. ఈ దిగుమతులపై అమెరికా ( దాని మిత్ర దేశాలు గగ్గోలు పెడుతోన్న సంగతి తెలిసిందే. ఈ కొనుగోళ్ల ద్వారా ఉక్రయిన్తో యుద్ధంలో రష్యాకు భారత్ ఆర్థికంగా సహకరిస్తుందని మిత్ర దేశాలు ఆరోపించాయి. పుతిన్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఆయిల్ ఉత్పత్తిదారులైన లుకోయిల్, రాస్నెఫ్ట్లపై అమెరికా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే.

# కవిత కొత్త పార్టీ మనుగడ కష్టం

● 'చిరంజీవి, దేవేందర్ గౌడ్‌ల పార్టీలు ఏమయ్యాయో చూశాం కదా ? ● శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ జాగృతిని రాజకీయ పార్టీగా మార్చనున్న కవిత ప్రకటనపై శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్పందించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో కొత్త పార్టీ స్థాపించి నిలబెట్టుకోవడం కష్టమని, గతంలో చిరంజీవి, దేవేందర్ గౌడ్ వంటి వారి పార్టీలు స్థాపించి ఎలాంటి అనుభవాలను ఎదుర్కొన్నారో చూశామని గుర్తుచేశారు. కవిత రాజీనామాను వ్యక్తిగత నిర్ణయంగా ఆమోదించినట్లు తెలిపారు. కవిత రాజీనామాకు గల కారణాలు చెప్పలేదు అని తెలిపారు. తెలంగాణ జాగృతిని రాజకీయ పార్టీగా మారుస్తానంటూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉగాది నాటికి కొత్త పార్టీపై ప్రకటన చేస్తానని తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కవిత కొత్త పార్టీ అంశంపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ స్థాపించి... మనుగడ సాధించడం కష్టమన్నారు. ఇప్పటికే చాలా రాజకీయ పార్టీలున్నాయని... పార్టీలు పెట్టి నిలబెట్టుకోవడం అంత సులభం కాదన్నారు. గుత్తా సుఖేందర్ రెడ్డి బుధవారం నాడు మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తా మాట్లాడుతూ... 'ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ స్థాపించి... దాన్ని నిలబెట్టుకోవడం సామాన్యమైన అంశం కాదు. గతంలో చిరంజీవి, దేవేందర్ గౌడ్ పార్టీలు పెడితే ఏమయ్యాయో చూశాం కదా' అన్నారు. అలానే కవిత రాజీనామాపై స్పందిస్తూ... రాజీనామా 'ఇన్‌పర్సన్' (వ్యక్తిగతంగా) ఇస్తే ఆమోదం తెలుపుతామన్నారు. సభ్యులు కాకుండా ఇతరులు ఇస్తే ఆమోదం తెలపలేమన్నారు. కవిత ఇన్‌పర్సన్ ఇచ్చారు. అందుకే ఆమోదం తెలిపాను," అని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు . 'ముందుగా ఆమె తన పీఏ ద్వారా రాజీనామా పంపారు. దీని గురించి మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు. ఇలా చేస్తే రాజీనామా ఆమోదించలేము అన్నారు. ఆ తర్వాత ఆమె నేరుగా కలిసి రాజీనామా ఆమోదించాలని కోరారు. అలానే తనకు ఒక్కసారి మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరారు. రాజీనామా చేసే వారి ఎవరికైనా మాట్లాడే అవకాశం ఇవ్వాలి. కవిత విషయంలో కూడా అదే చేశామన్నారు' గుత్తా సుఖేందర్ రెడ్డి. రాజీనామాకు గల కారణాలను కవిత చెప్పలేదన్నారు గుత్తా. 'ఆమె రాజీనామాను నేను అడ్డుకోను... అది ఆమె వ్యక్తిగత అభిప్రాయం. అయితే ఇదివరలే సెషన్‌కి రమ్మన్నప్పుడు... ఒకసారి ఆలోచించుకోమని సూచించాను. కానీ కవిత అందుకు అంగీకరించలేదు, తన రాజీనామాను ఆమోదించాలని కోరారు. ఆమె నిర్ణయం మేరకే కవిత రాజీనామాను ఆమోదించాను'అని తెలిపారు. మంగళవారం కవిత రాజీనామా ఆమోదించారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేస్తే
# కఠిన చర్యలు తప్పవు

● అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి
● తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



సంగారెడ్డి, మెజర్‌న్యూస్ (ప్రతినిధి).... : ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులు, పోలీస్ మరియు రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలను సత్వరంగాపరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు. జాప్యం చేసినట్లు దృష్టికి వస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద వివిధ శాఖల ద్వారా వెచ్చిస్తున్న నిధులు, ఇతరత్ర అంశాలపై జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేదలకు సేవ చేయాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని, ఎస్సీ, ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతోపనిచేయాలనిసూచించారు.పరిశ్రమలు, రోస్టర్ అమలులో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే సహించబోమని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.కార్పొరేషన్ల ద్వారా అమలవుతున్న పథకాలు అర్హులైన పేదలకు చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.అట్రాసిటీ కేసులలో బాధితులకు చెల్లించాల్సిన పెండింగ్ నిధుల కోసం వెంటనే ప్రతిపాదనలు పంపాలని, అలాగే కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహకం, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద కావలసిన నిధులకు ప్రతిపాదనలు పంపితే వాటిని మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎస్‌ఆర్‌ఈజీఎస్ కింద ప్రతి గ్రామంలో అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాలు, గోదాము, మహిళా భవనము, పాఠశాల కాంపౌండ్ నిర్మాణాలకు తక్షణమే మంజూరులు పొందాలని సూచించారు. జిల్లాలో నిధులు అందుబాటులో ఉన్నందున మంజూరులు తీసుకొని పలనిన బాధ్యత ఎంపీడీవోలదని పేర్కొన్నారు. అనంతరం పటాన్ చెరు మండలం ఇంద్రేశం గ్రామానికి చెందిన పది మంది ఎస్సీ రైతులకు డ్రాఫ్ట్ పాస్‌బుక్‌లను అందజేశారు. పలువురు ఎస్సీ, ఎస్టీలు తమ సమస్యలపై అందజేసిన ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, అదనపు ఎస్పీ రఘునందన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి, వివిధశాఖల జిల్లాధికారులు,డీఎస్పీలు,ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

● బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ● బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో నూతన ప్రజా ప్రతినిధులకు సన్మానాలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని, మానవ సమాజం మనుగడ కోసం అనాదిగా సేవ చేస్తున్న పద్మశాలీయులు రాజకీయంగా ఎదగాలని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు, ఈ రోజు కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్, గన్నేరువరం, మానకొండూరు మండలాల్లో నూతనంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లుగా ఎన్నికైన పద్మశాలి సమాజానికి చెందిన నాయకులకు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వోద్నాల రవీందర్ తో కలిసి సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు, ఆయా గ్రామాల కు వెళ్లి పద్మశాలి కులస్తులతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజాప్రతినిధులను సన్మానం చేశారు. తదనంతరం జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర జనాభాలో 28 లక్షలకు పైబలుకు ఉన్న పద్మశాలి కులస్తులు విద్యారంగంలో వైద్యరంగంలో వస్త్ర ఉత్పత్తి రంగంలో సేవ చేస్తున్నారని, అలాగే వివిధ రంగాలలో శ్రామికులుగా ఉన్నారని, ఎంతో నైపుణ్యతతో పనిచేసే పద్మశాలి కులస్తులు ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పద్మశాలి కులానికి ఎలాంటి సహకారం లేదని 28 లక్షల మంది ఈ రాష్ట్రంలో ఉన్నప్పటికీ రాజకీయంగా కొద్దిమంది మాత్రమే ఉన్నారని కేవలం ఒకే ఒక్క ఎమ్మెల్యే ఉండడం పద్మశాలి కుల వెనుకబాటుతనానికి నిదర్శనమని గ్రామీణ ప్రాంతాల్లో వారి సేవా దృక్పథంతో ముందుకు వచ్చి వార్డు సభ్యులుగా సర్పంచులుగా ఉపసర్పంచులుగా ఎన్నికైన పద్మశాలి ప్రజాప్రతినిధులకు జిల్లా వ్యాప్తంగా సన్మానాలు చేస్తున్నామని ద్వారా వారికి రాజకీయ స్ఫూర్తిని తీసుకురావడమే లక్ష్యంగా పద్మశాలి ఐక్యత కోసం పనిచేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి వోద్నాల రవీందర్, పద్మశాలి సంఘం గన్నేరువరం మండల అధ్యక్షులు గుంటుక లింగయ్య, తిమ్మాపూర్ మండల ప్రధాన కార్యదర్శి కోమటి రుషికేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలలో బీసీ రిజర్వేషన్లపై చర్చ ఏది?

● బీసీ రిజర్వేషన్లను పెంచకుండా ఏ ఎన్నికలు జరిపిన ఒప్పుకోం
● స్థానిక ఎన్నికలపై అసెంబ్లీలో చర్చిస్తామన్న సీఎం హామీ ఎక్కడ ?
● బీసీ రిజర్వేషన్లపై తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి
● బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: స్థానిక సంస్థల ఎన్నికలపై అసెంబ్లీ సమావేశాలలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఏమైందని, ఐదు రోజులు అసెంబ్లీ సమావేశాలు నడిపినప్పటికీ బీసీ రిజర్వేషన్లపై కనీసం చర్చించకపోవడం చాలా బాధాకరమని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం అసెంబ్లీ వేదికగా చర్చించి రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచడానికి అసెంబ్లీ ఒక రాజకీయ కార్యాచరణ ప్రకటించాలని మొదటి నుండి బీసీలు డిమాండ్ చేస్తున్న అన్ని రాజకీయ పార్టీల నేతలు కలిసి విజ్ఞప్తి చేసిన అసెంబ్లీలో మాత్రం అధికారపక్ష ప్రతిపక్షలు అడగకుండా మౌనం పాటించాలని, బాధ్యతగల అధికార పార్టీ చేయాల్సిన బాధ్యత మర్చిపోయిందని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించిన బీసీ సమాజం ఒప్పుకునే పరిస్థితి లేదని, బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే మున్సిపల్ ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు బీసీ రిజర్వేషన్లపై ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష పార్టీలు బీసీ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని, బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఒకవైపు న్యాయపోరాటం, ఇంకొక వైపు రాజకీయ పోరాటం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన కోరారు. బీసీల ఆకాంక్షలు విస్మరిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బీసీలు తిరుగుబాటు చేస్తారని, వచ్చే ఎన్నికల్లో బీసీ వ్యతిరేక పార్టీలకు బుద్ధి చెప్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

# జీఎస్టీపై సంఖ్యల చర్చ కాదు

● విధానాల వెనుక ఉద్దేశాన్ని పట్టించిన గ్రంథం ● బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జీఎస్టీపై ఇప్పటికే ఎన్నో పుస్తకాలు మార్కెట్లో ఉన్నాయి. అయితే వాటిలో చాలా వరకు పన్ను రేట్లు, చట్ట సవరణలు, రిటర్న్ విధానాల చుట్టూనే తిరుగుతాయి. అలాంటి గ్రంథ సరసన ఈ పుస్తకాన్ని ఉంచడం తగదు. "జీఎస్టీ సంస్కరణలు & సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం & సమగ్ర అభివృద్ధి దిశగా" అనే ఈ రచన, పన్ను వ్యవస్థను ప్రభుత్వ ఆదాయ సాధనంగా మాత్రమే కాకుండా, సమాజాన్ని ప్రభావితం చేసే ఒక కీలక ప్రజా విధానంగా చూడటానికి ప్రయత్నిస్తుంది. ఈ గ్రంథంలో గణాంకాలు ఉన్నాయి. అధికారిక నివేదికల ప్రస్తావన ఉంది. కానీ రచయిత వాటిని యథాతథంగా పెట్టరు అని అన్నారు.. ప్రతి సంఖ్య వెనుక ఉన్న నిర్ణయాన్ని ప్రశ్నిస్తారు. ఆ నిర్ణయం ఎందుకు తీసుకున్నారు? దాని ప్రభావం వినియోగదారుడిపై ఎలా పడింది? చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు ఏమి మారింది? అనే అంశాలను స్పష్టంగా విశ్లేషిస్తారు. అందుకే ఇది అకౌంటింగ్ పుస్తకంలా కాకుండా, విధానాల వెనుక రాజకీయఆర్థికసామాజిక అర్థాన్ని చెప్పే విశ్లేషణాత్మక రచనగా నిలుస్తుంది. జీఎస్టీ అమలుకు ముందు పరిస్థితులు, అమలయ్యాక వచ్చిన మార్పులుఈ రెండింటిని ఎదురెదురుగా పెట్టి చూడటం ఈ పుస్తకానికి ప్రధాన బలం. భారతీయ జీఎస్టీ వ్యవస్థను అంతర్జాతీయ వ్యాట్/జీఎస్టీ నమూనాలతో సరిపోల్చి, మన దేశంలో తీసుకున్న నిర్ణయాల వెనుక ఉన్న విధానపరమైన ఆలోచనను రచయిత వివరించారు. ఎక్కడా తీర్పులు చెప్పరు, పాఠకుడికే ఆలోచించేట్టు చేస్తారు. ఇదే ఆంధ్రజ్యోతి తరహా పాఠకుడికి కావాల్సిన స్పష్టత. ఈ గ్రంథంలో జీఎస్టీ సంస్కరణలను ప్రజాకేంద్రిత, బాధ్యతాయుత, పారదర్శక పాలన అనే కోణంలో పరిశీలించారు. అవసర వస్తువులపై పన్ను భారం తగ్గించడం, చిన్న వ్యాపారాలకు నిబంధనల సరళీకరణ, వ్యవస్థలో పారదర్శకత పెంపుఇవన్నీ కేవలం ఆర్థిక చర్యలే కాకుండా, సామాజిక సమతుల్యత కోసం తీసుకున్న విధాన నిర్ణయాలు అని రచయిత స్పష్టంగా చెబుతారన్నారు. పుస్తకం త్రిభాషా రూపంలో రావడం మరో విశేషం. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ఒకే విషయాన్ని అందించడం ద్వారా, జీఎస్టీ పై చర్చను నిపుణుల గదుల నుంచి బయటకు తీసుకొచ్చే ప్రయత్నం ఇది. విధాన చర్చ ప్రజలకు చేరాలన్న ఉద్దేశం ఇందులో కనిపిస్తుంది. ఈ గ్రంథాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఆవిష్కరించడం కూడా పుస్తకానికి ఒక స్థాయి గుర్తింపుగా మారింది. ఇది సాధారణ ఆవిష్కరణ కార్యక్రమం కాదు. ఇందులో చర్చించిన అంశాలు ప్రజా విధాన చర్చల్లో నిలబడగలవని సూచించే రాజకీయఆర్థికపాలనా గుర్తింపుగా దీనిని చూడవచ్చు అని అన్నారు. రచయిత డా. వకుళాభరణం కృష్ణ మోహన్ రావు తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ మాజీ చైర్మన్. జీఎస్టీ వంటి సాంకేతిక పన్ను అంశం ఆయన ప్రత్యక్ష నైపుణ్య రంగం కాకపోయినా, ఈ పుస్తకంలో కనిపించేది ఆలోచనా స్పష్టత, విధానపరమైన అవగాహన. సంఖ్యల కంటే ప్రభావాన్ని, విధానాల కంటే ప్రజలను ముందు పెట్టే దృష్టి ఆయన రచనలో కనిపిస్తుంది. రాజకీయ నేపథ్యం తెలిసినప్పటికీ, ఈ గ్రంథం ఎక్కడా ప్రచార రచనగా మారదు. మోదీ ప్రభుత్వ సంస్కరణలను వ్యక్తిపూజగా కాకుండా, వాటి ఫలితాల ఆధారంగా విశ్లేషిస్తుంది. ప్రశంస ఉన్న చోట ప్రశంస ఉంటుంది; అదే సమయంలో విశ్లేషణలో సంయమనం కనిపిస్తుంది. జీఎస్టీ అనేది కేవలం ప్రభుత్వ ఆదాయం కాదు. అది ప్రజల ఖర్చులు, వ్యాపారాల నిలకడ, సమాజ సమతుల్యతను ప్రభావితం చేసే వ్యవస్థ. ఆ వాస్తవాన్ని స్పష్టంగా, దాచిపెట్టకుండా, విశ్లేషణాత్మకంగా చెప్పిన పుస్తకం ఇది.పన్నులపై ఆసక్తి ఉన్నవారికే కాదు ఎ ప్రభుత్వ విధానాలు ప్రజల జీవితాలను ఎలా మలుస్తున్నాయో తెలుసుకోవాలనుకునే ప్రతి ఒక్కరూ చదవదగిన గ్రంథం అని పేర్కొన్నారు..

## పర్యావరణ పరిరక్షణ, ఇంధన ఆదా..

● ప్రభుత్వ ఉద్యోగులకు ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలులో 20 శాతం రాయితీ
● రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఉద్యోగుల ధన్యవాదాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ, ఇంధన ఆదా మరియు స్థిరమైన రవాణా విధానాల దిశగా తీసుకున్న నిర్ణయాలు అభినందనీయం అని ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై 20 శాతం రాయితీ ప్రకటించడం దూరదృష్టి గల ప్రజాహిత నిర్ణయంగా ప్రభుత్వ ఉద్యోగుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగానికి మరింత ప్రోత్సాహం పొందడమే కాకుండా, వాయు కాలుష్య నియంత్రణ, కార్బన్ ఉద్గారాల తగ్గింపు మరియు పర్యావరణ పరిరక్షణకు గణనీయమైన తోడ్పాటు అందించింది. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విధానాల విస్తరణకు ఈ నిర్ణయం కీలకంగా నిలుస్తుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎలక్ట్రిక్ వాహనాలపై 20 % రాయితీ కల్పించినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ విధానం పై నిర్ణయం తీసుకున్నందుకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి టి ఎన్ జి ఓ ఎస్ రాష్ట్రాధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని , సహాధ్యక్షులు కస్తూరి వెంకట్, కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్ ,ఉపాధ్యక్షులు చిలక నర్సిహా రెడ్డి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గ్యారెడి పరమేశ్వర్లు ప్రత్యేకంగా కలసి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అందరి తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే ఈ సదవకాశాన్ని అందరు ఉద్యోగులు వినియోగించుకొని రాష్ట్రాన్ని కాలుష్య రహితంగా మార్చ గలరని ఈ మార్పునకు రాష్ట్ర ఉద్యోగులు తోడ్పాడాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాల ఇష్టారాజ్యం

● సంక్రాంతి సందర్భంగా భారీగా చార్జీల పెంపు ● పలు రూట్లలో నాలుగు రెట్ల పెంపు ● డిమాండ్‌ను సొమ్ము చేసుకుంటున్న పరిస్థితి
● అనుమతి, ఫిట్‌నెస్ లేకున్నా రాకపోకలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పండుగ వేళ సొంతూళ్లకు వెళ్లి అయిన వారితో సంతోషంగా గడపాలనుకుంటున్న నిరీక్షణలకు చుక్కలు కనిపిస్తున్నాయి. టిక్కెట్ బుకింగ్ సమయంలోనే వారి ఆనందం ఆవిరవుతోంది. డిమాండ్ ఎక్కువగా ఉండటంతో ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానికి టిక్కెట్ ధరలు పెంచుతున్నాయి. సాధారణ రోజులతో పోల్చితే మూడు, నాలుగు రెట్లు.. కొన్ని ట్రావెల్స్ ఐదు రెట్లు అంతకంటే ఎక్కువ మొత్తం వసూలు చేస్తున్నాయి. దీంతో పండుగకు వెళ్లేవారి ప్రయాణం ఆర్థిక భారంగా మారుతోంది. రెండు నెలల ముందు రైళ్లలో టిక్కెట్ బుకింగ్ మొదలు కాగా, పది రోజుల్లోనే పూర్తయ్యాయి. నెలరోజుల వాలా రైళ్లలో బుకింగ్ రిగ్రెట్‌గా చూపుతోంది. దీంతో మెజార్టీ ప్రయాణికులు బస్సులే దిక్కయ్యాయి. దీంతో ప్రైవేట్ ట్రావెల్స్ యజమాన్యాలు ఇష్టానికి దోచుకుంటున్నాయి. సంక్రాంతి ఈ నెల 14, 15, 16 తేదీల్లో మూడు రోజులపాటు ఉంది. విద్యార్థులకు ఈ నెల 10వ తేదీ నుంచి సెలవులు ఉన్నాయి. దీంతో 9వ తేదీన స్వగ్రామాలకు వెళ్లేందుకు మెజార్టీ ప్రయాణికులు ఆసక్తి చూపుతున్నారు. దీంతో ఆ వారం రోజులపాటు టిక్కెట్ ధరల్లో భారీ పెరుగుదల కనిపిస్తోంది. సాధారణ రోజుల్లో బస్సు కేటగిరిని బట్టి హైదరాబాద్ నుంచి కాకినాడకు రూ.800 నుంచి రూ.3,299 వరకు ఉండే టిక్కెట్ ధరలు ఇప్పుడు రూ.1,500 నుంచి రూ.7 వేలు, 8 వేలకు చేరుకున్నాయి. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే ఏసీ స్లీపర్ కోచ్‌లో టిక్కెట్ ధరలు రూ.2,222 నుంచి రూ.5099 వరకు ఉన్నట్లు తెలుస్తోంది.

## నగరంలోని ఆ 50 ఎకరాల్లో
# ఉర్దూ వర్సిటీ విస్తరణ

● రెండు నెలల్లో మాస్టర్ ప్లాన్ సిద్ధం ● ఉర్దూ వర్సిటీకి రంగారెడ్డి కలెక్టర్ నోటీసులు ● ఖాళీగా ఉన్న 50 ఎకరాల స్థలంపై వివరణ ఇవ్వాలని ఆదేశాలు
● ఆ స్థలంలో వర్సిటీ విస్తరిస్తున్నామని తెలిపిన యాజమాన్యం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం విస్తరణకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ జారీ చేసిన షోకాజ్ నోటీసుపై స్పందించింది. మణికొండ జాగీర్‌లోని 50 ఎకరాల భూమిలో భవిష్యత్ అవసరాల కోసం అకడమిక్ భవనాలు, హాస్టళ్లు నిర్మించనున్నట్లు విశ్వవిద్యాలయం తెలిపింది. ఈ పనులకు సంబంధించిన సమగ్ర నివేదిక సిద్ధమవుతోందని, నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపుతామని.. అందుకు రెండు నెలల సమయం గడువు ఇవ్వాలని సమాధానం ఇచ్చింది. గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీ విస్తరణపై ముందడుగు పడింది. వర్సిటీ క్యాంపస్ విస్తరణ, భవిష్యత్ అవసరాలపై వర్సిటీ యాజమాన్యం దృష్టి సారించింది. వర్సిటీకి కేటాయించిన భూములపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ జారీ చేసిన షోకాజ్ నోటీసుకు వర్సిటీ సానుకూలంగా స్పందించింది. వర్సిటీకి కేటాయించిన భూముల్లో... మణికొండ జాగీర్ పరిధిలోని 50 ఎకరాల భూమిని ఎందుకు వినియోగించుకోవడం లేదంటూ... రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కొన్ని రోజుల క్రితం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దీనిపై వర్సిటీ తాజాగా స్పందిస్తూ... ఆ స్థలంలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను వెల్లడించింది. పూర్తి స్థాయి నివేదికను సమర్పించేందుకు రెండు నెలల గడువు ఇవ్వాలని వర్సిటీ రిజిస్ట్రార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ షోకాజ్ నోటీసులపై 'మనూ' రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్కే ఇంతియాజ్ అహ్మద్ స్పందిస్తూ... జనవరి 1న లేఖ రాశారు. వర్సిటీ విస్తరణ కోసం కేటాయించిన ఆ 50 ఎకరాల భూమి ఖాళీగా లేదని... దాన్ని భవిష్యత్ విస్తరణ కోసం రిజర్వ్ చేసినట్లు తెలిపారు. ఈ స్థలంలో అవసరమైన కొత్త అకడమిక్ భవనాలు, విద్యార్థుల కోసం హాస్టళ్లు, సిబ్బంది నివాస సముదాయాల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు. ఈ స్థలంలో చేపట్టబోయే ప్రాజెక్టులకు సంబంధించిన సీపీడబ్ల్యూడీ హైదరాబాద్ విభాగం 'సమగ్ర ప్రాజెక్టు నివేదిక' (డీపీఆర్)ను సిద్ధం చేస్తోందని వివరించారు. ఆ నివేదిక రాగానే నిధుల మంజూరు కోసం కేంద్ర విద్యాశాఖ, హెచ్‌ఆ కు ప్రతిపాదనలు పంపుతామని లేఖలో పేర్కొన్నారు. అందుకే రెండు నెలల గడువు ఇవ్వాలని కోరారు.

# నాంపల్లి పారిశ్రామిక ప్రదర్శనలో అటవీ శాఖ స్టాల్ ప్రారంభం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ప్రధాన అటవీ సంరక్షకులు డా. సువర్ణ, ఐఎఫ్ఎస్, నాంపల్లి అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో ఏర్పాటు చేసిన అటవీ శాఖ స్టాల్‌ను ఈరోజు ప్రారంభించారు. అటవీలు, పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్యం మరియు వన్యప్రాణుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు తెలంగాణ అటవీ శాఖ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ప్రదర్శించడమే ఈ స్టాల్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం.ఈ అటవీ శాఖ ప్రదర్శనలో అటవీ సంరక్షణ, వన్యప్రాణి నిర్వహణ, పరిశోధన, సమాజ భాగస్వామ్యం వంటి విభాగాల్లో శాఖ చేపడుతున్న కార్యక్రమాలను సమగ్రంగా చూపిస్తున్నారు. వివిధ నమూనాలు, పోస్టర్లు, సమాచార ఫలకాలు మరియు ఇంటరాక్టివ్ అంశాల ద్వారా అటవీ వ్యవస్థలు సందర్శకులకు అటవీల ప్రాముఖ్యత, పర్యావరణ సమతుల్యతలో వాటి పాత్ర గురించి అవగాహన కల్పించేలా ఏర్పాటు చేశారు. ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ , నెహ్రూ జూలాజికల్ పార్క్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, అలాగే వెదురు ఉత్పత్తుల విభాగాల ద్వారా ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ స్టాళ్లలో పరిశోధన కార్యకలాపాలు, వన్యప్రాణి సంరక్షణ చర్యలు, ఈకో టూరిజం కార్యక్రమాలు మరియు అటవీ ఆధారిత జీవనోపాధుల అభివృద్ధిపై సమాచారం అందిస్తున్నారు. వెదురు ఉత్పత్తుల ప్రదర్శన ద్వారా అటవీ ఆధారిత ఉత్పత్తులకు విలువ జోడించడం, అటవీ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించడం పై శాఖ దృష్టిని తెలియజేస్తోంది. ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా తయారైన సన్నపైన తేనె విక్రయం ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఇది సహజ అటవీ ఉత్పత్తుల ప్రోత్సాహం మరియు శాస్త్రీయ తేనెటీగల పెంపకం పట్ల అటవీ శాఖ చేస్తున్న కృషికి ప్రతీకగా నిలుస్తోంది.పిల్లలు మరియు కుటుంబాల కోసం ప్రత్యేకంగా పక్షుల మినీ జూ ఏర్పాటు చేయబడింది. దీని ద్వారా చిన్నారులు పక్షుల వైవిధ్యాన్ని దగ్గరగా చూసి తెలుసుకునే అవకాశం కలుగుతోంది. అంతేకాకుండా అటవీ శాఖ కార్యకలాపాలు, వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమాలు, రాష్ట్రవ్యాప్తంగా సాధించిన విజయాలను చూపించే వీడియోలను నిరంతరం ప్రదర్శించే ఏర్పాటు చేశారు. జంతువుల ప్రతిరూపాలతో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయడం ద్వారా సందర్శకులను ఆకట్టుకునేలా, అలాగే వన్యప్రాణి సంరక్షణ సందేశాన్ని సృజనాత్మకంగా అందించేలా ప్రత్యేక ఆకర్షణలు కల్పించారు.ఈ ప్రారంభ కార్యక్రమంలో రత్నాకర్ జౌహారి, ఐఎఫ్ఎస్, ప్రధాన అటవీ సంరక్షకులు; శ్రీమతి ప్రియాంక వర్గీస్, ఐఎఫ్ఎస్, అటవీ సంరక్షకులు; మరియు శ్రీ కృష్ణ, ఐఎఫ్ఎస్, అటవీ సంరక్షకులు (పరిశోధన & అభివృద్ధి) పాల్గొన్నారు. వారి హాజరు ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో మరియు అటవీ శాఖ కార్యకలాపాలను విస్తృతంగా చేరవేయడంలో శాఖ కట్టుబాటును చాటింది.

## ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

అభినందనలు తెలిపిన ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్, టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ క్యాలెండర్ ను టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూకీ చేతుల మీదుగా తన చాంబర్ నందు, ఆదేవిధంగా తెలంగాణ ప్రభుత్వ విద్యుత్ ప్రధాన తనిఖీ అధికారి కే నందకుమార్ చేతుల మీదుగా నూతన సంవత్సరం క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఆదేవిధంగా తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్ గారి ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ వై.రిజారెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరము నూతన సంవత్సర డైరీ ని ఆవిష్కరించినట్లు తెలిపారు. కాంట్రాక్టర్ల సమస్యల పైన దృష్టి కేంద్రీకరించాలని రాష్ట్ర కమిటీ ప్రతిపాదించింది. అందులో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా ఏ స్టోర్ లో కూడా సరియైన మెటీరియల్ లేక కాంట్రాక్టర్లు చాలా ఇబ్బందులు గురవుతున్నారని ఈ విషయంపై దృష్టి కేంద్రీకరించాలని. అదేవిధంగా రోజుకొక నూతన పాలసీ విధానాన్ని ప్రవేశపెట్టడంతో ఆందోళన కలిగిస్తున్నాయని ఈ విషయం పైన కూడా సీఎండీ దృష్టికి తీసుకువచ్చినట్లు సంగం తెలిపారు. ఈ విషయంపై ఎమ్మెల్యే స్పందించి సిఎండి గారు ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేసినారు. వర్క్ ఆర్డర్లు తొందరలో మగించి ఎల్ ఓ సి లో తొందరగా ఇవ్వాలని సిఎండి ముందు ప్రతిపాదించినట్లు. ఇప్పుడు కొత్త విధానాన్ని తీసుకొచ్చిన సిఎండి. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి కాంట్రాక్టర్లు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్కే మాజీద్. రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డ్ మాజీ సభ్యులు పి సదానంద గౌడ్. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెంగాల.సుజీత్ కుమార్. ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్.వర్మశాలు. మరియు మరియు ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి జిజాక్ మరియు అసోసియేషన్ సభ్యులు. తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ ముఖ్య సలహాదారుడు తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డు సభ్యులు నక్క యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

'లంచ్ అవర్' నిరసన తెలిపిన ఉద్యోగులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సమస్యలను యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ మింట్ కాంపౌండ్‌లోని టీజీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం ఎదుట తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ & ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'లంచ్ అవర్' నిరసన కార్యక్రమం నిర్వహించారు. 2004కు ముందు నియామకమైన ఉద్యోగులకు జీపీఎఫ్ వర్తింపజేయాలని, పెండింగ్‌లో ఉన్న మెడికల్ మరియు అత్యవసర బిల్లులను వెంటనే పరిష్కరించాలని కోరారు. సమస్యల పై ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ యాజమాన్యం స్పందించలేదని... ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం అని స్పష్టం చేశారు. గతంలో జరిగిన పి.ఎ.సి సమావేశాల్లో అంగీకరించిన అంశాలను ఇప్పటికీ అమలు చేయకపోవడంతో ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు ఆనంద్ బాబు తెలిపారు. ఈ నేపథ్యంలో యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేసినట్లు వెల్లడించారు. ప్రమోషన్లలో రిజర్వేషన్లు, కాన్ఫిడెన్షియల్ సీనియారిటీ అంశాలపై కోర్టు కేసుల్లో కావాలనే జాప్యం జరుగుతోందని ఆరోపించారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు న్యాయమైన పదోన్నతులు కల్పించకపోవడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. అధికారులపై విజిలెన్స్ కేసులు, సస్పెన్షన్లు కొనసాగుతున్నాయని, ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల పైన వేధింపులను వ్యతిరేకంగా, ఎస్సీ, ఎస్టీ ల హక్కుల పరిరక్షణ కోసం పూర్తి సమయం అనుమతి కీ వ్యతిరేకంగా 'లంచ్ అవర్' నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ ఉద్యోగుల అధ్యక్షుడు ఆనంద్ బాబు, గూడెం బీచ్చల్ కంపెనీ జనరల్ సెక్రెటరీ, రామచంద్రు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, సోమ్లా నాయక్, ఎం రవీందర్, సిహెచ్ కృష్ణ, నరసింహ, ఆర్ కృష్ణమూర్తి, దొంతుల శ్రీనివాస్, కట్ల శ్రీకాంత్, మహేష్, రఘునాథ్, సురేష్, గంగాధర్, మధుసూదన్, స్వామి దాస్, కనకయ్య మొదలగు రాష్ట్ర నాయకులు కంపెనీ నాయకులు జిల్లాలను వివిధ జిల్లాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.





# నారా లోకేష్

# నవ్యాంధ్ర ఆర్కిటెక్ట్

## స్వర్ణ ఆంధ్రగా రూపొందించే పనిలో తండ్రికి చేదోడు

## జనం ఆకాంక్షల తీర్చే దిశగా అడుగులు వేస్తున్న నాయకుడు

**ఏపీ విద్యా,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నవ్యాంధ్ర ఆర్కిటెక్ట్. ఈ పదం చూడగానే చాలా మంది ఇదేదో నారా లోకేష్ మీద ఫ్యాన్ రాసింది అనుకో వచ్చు. కానీ, అది అసత్యం. గత కొన్నేళ్లుగా నారా లోకేష్ ని,ఆయన పనితీరుని సునిశితంగా గమనించిన వారు ఎవరైనా దీనితో ఏకీభవిస్తారు. ఎందుకంటే అది సాక్ష్యాలతో సహా నిరూపితం అవుతోంది మరిన్ని వివరాలలోకి వెళితే...**





నారా లోకేష్ 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, స్వర్ణ ఆంధ్రగా రూపొందించాలని ఆకాంక్షిస్తున్నారు. సాంకేతికత, ఆవిష్కరణ, స్థిరమైన వృద్ధిని ఒక సమతుల్య సంక్షేమ-అభివృద్ధి విధానంతో సాధించడం ఆయన లక్ష్యం. ఏఐ, పునర్వినియోగ శక్తి, నైపుణ్య శిక్షణ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశ డేటా, టెక్ హబ్‌గా స్థాపించడం మీద లోకేష్ దృష్టి పెట్టారు. వన్ స్టేట్, వన్ క్యాపిటల్, ఒక విజన్ అనే విధానంతో, విశాఖపట్నం ను డెవలప్ మెంట్ ఇంజన్‌గా, అమరావతిని పునరుజ్జీవనం చేయడంపై దృష్టి సారించారు. ఈ ఫ్రేమ్‌వర్క్ రూపొందించడం అంటే సులభం కాదు. స్టాన్‌ఫోర్డ్ నేపథ్యం, వరల్డ్ బ్యాంక్ అనుభవం నుండి ప్రేరణ పొంది, సమగ్రమైన, సాంకేతికత ఆధారాలను ఆధారంగా చేసుకుంటేనే సాధ్యం.

నారా లోకేష్ విజన్.. వరల్డ్ విజన్ ని బేస్ చేసుకున్నట్టు కనిపిస్తోంది. ఏఐని పాలన సామర్థ్యం కోసం ఉపయోగించడం, ఆరోగ్య సంరక్షణ, వాతావరణం లో అసమానతలను పరిష్కరించడం ఆయన లక్ష్యం. ఉదాహరణకు, 2030 నాటికి ఏఐ 19.9 ట్రిలియన్ డాలర్ల వ్యాపారంగా ప్రపంచానికి కొత్త రూపు ఇవ్వబోతోంది. అలాగే, 2028 నాటికి భారతదేశంలో 2.8 మిలియన్ ఉద్యోగాలను సృష్టించే అంచనాలున్నాయి. దీన్ని ఆధారంగా చేసుకునే లోకేష్ స్మార్ట్ ఇండస్ట్రీల కోసం పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నారు. తక్కువ ధరకే భూమి, విద్యుత్, పారిశ్రామిక ప్రోత్సాహకాలను ఉపయోగించి ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం ఈ దూరదృష్టికి నిదర్శనం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కూడా అందులో భాగమే.

లోకేష్ హయాంలో 16 నెలల్లో 10 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులను సాధించారు. 8.5 లక్షల ఉద్యోగ అవకాశాలను సృష్టించారు. విశాఖపట్నంలో 1 జిగా వాట్స్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ కోసం గూగుల్‌తో 15 బిలియన్ డాలర్లతో ఐదేళ్లలో 1.88 లక్షల ఉద్యోగాలను సృష్టించే ఒప్పందం ఒక సంచలన విజయం. ఈ ప్రాజెక్ట్ విశాఖను భారతదేశం ఏఐ ఎపిక్ సెంటర్ గా మార్చనుంది. గూగుల్ తర్వాత ఇప్పుడు మెటా కూడా ఏపీలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతోంది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ మీద ప్రతిపక్షాల నుంచి ఎన్ని విమర్శలు వచ్చినా కూడా వెనక్కి తగ్గకపోవడానికి కారణం ఈ దూరదృష్టే. నవ్విన నాపచేను పండినట్టే.. ఈ రోజు విమర్శించిన వారు, వారి పిల్లలు రేపు అదే విశాఖలో గూగుల్, మెటా సంస్థలకు అనుబంధంగా వచ్చే కంపెనీల్లో ఉద్యోగాలు చేయవచ్చు.

నారా లోకేష్ ఆస్ట్రేలియా టూర్ కి ఒక స్పెషాలిటీ ఉంది. ఇన్నాళ్లూ తండ్రిచాటు బిడ్డలా చంద్రబాబు వెంట వెళ్లి ఆయన వెనక మాత్రమే నిలబడిన నారా లోకేష్ ఇప్పుడు స్వతంత్రంగా విదేశాల్లో పర్యటిస్తూ గ్లోబల్ ఎక్స్ పోజర్ పెంచుకుంటున్నారు. అది రేపటి భవిష్యత్తుకు అవసరం. అది నారా లోకేష్ భవిష్యత్తు అయినా. ఏపీ భవిష్యత్తు అయినా. లోకేష్ ఆస్ట్రేలియా పర్యటనలో స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రామ్ కింద సహకారాలను పెంచారు. వెస్ట్రన్ సిడ్నీ విశ్వవిద్యాలయంతో ఆంధ్ర వ్యవసాయ ఆధునీకరణ కోసం ప్రెసిషన్ ఫార్మింగ్, ఏఐ ఆధారిత ఇరిగేషన్ పైన చర్చలు జరిపారు. సీఫుడ్ ఇండస్ట్రీతో చర్చల వల్ల అమెరికా విధించే సుంకాల సమస్యకు పరిష్కారాన్ని తీసుకొచ్చారు. 7.4 బిలియన్ డాలర్ల (66,000 కోట్ల రూపాయలు) విలువైన ఎగుమతులకు గ్రీన్ సిగ్నల్ సాధించారు. సిడ్నీలో జరిగిన సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ రోడ్‌షోలో పాల్గొన్నారు. నవంబర్ 14,15వ తేదీల్లో విశాఖపట్నం సమ్మిట్ కోసం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే థీమ్‌తో పెట్టుబడిదారులను ఏపీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించారు. ఆ సమ్మిట్ లో లోకేష్ దే కీలకపాత్ర అని చెప్పవచ్చు. సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం భావించింది. అయితే అంతకు మించిన స్పందన లభించింది.సుమారు రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులు వెల్లువెత్తాయి.






తాజాగా రూ. 1,25,000 కోట్లతో ఒక గిగావాట్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడానికి రిలయన్స్ సంస్థ ముందుకొచ్చింది. ఇటీవల ఆ సంస్థ ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది. రిలయన్స్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటు చేయడంలో లోకేష్ దే కీలకపాత్ర అని చెప్పవచ్చు.

నారా లోకేష్ ఇంటర్నేషనల్ ఎక్స్ పోజర్ ఒక్కటే కాదు. దేశీయంగా కూడా తన పరిధిని, ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను విస్తృతంగా పెంచుతున్నారు. 2024లో స్వర్ణ ఆంధ్ర 2047 టాస్క్‌ఫోర్స్‌కు అధ్యక్షత వహించారు. టీసీఎస్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ వంటి నాయకులతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎంఎస్ఎంఈలు, నైపుణ్యాలపై దృష్టి సారించారు. ఈ ఏడాది జూన్ లో ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 4.0ను ప్రారంభించి, క్లస్టర్లు, ఆర్ అండ్ డీ హబ్‌ల ద్వారా స్వావలంబన సాధించే లక్ష్యాన్ని నిర్దేశించారు. విద్యా సంస్కరణల్లో స్కిల్ సెన్సస్, 9-12 తరగతులకు వృత్తి శిక్షణ, ఏఐ ఆధారిత అంచనాలతో అక్షరాస్యత, ఉపాధి సామర్థ్యాన్ని పెంచారు. దేశంలో, అంతర్జాతీయంగా తిరగడం, పెట్టుబడుల కోసం అన్వేషించడం ఒక ఎత్తు. కానీ, జనాలకు కూడా దగ్గరగా ఉండడం మరో ఎత్తు. అప్పుడే జనం గుర్తుపెట్టుకుంటారు. ఆ విషయంలో కూడా లోకేష్ చాతుర్యం కనిపిస్తోంది. మంత్రి అయిన తర్వాత 65 పబ్లిక్ దర్బార్‌ల ద్వారా ఫిర్యాదుల పరిష్కరించారు. పాలనలో చురుకైన విధానాన్ని ప్రదర్శించారు. ఒక రకంగా లోకేష్ ఐడియాలజీ అనేది టీడీపీని ఎన్టీ.రామారావు వారసత్వంలో రూట్ చేస్తూ, డిజిటల్ యుగం వైపు పయనించేలా కనిపిస్తోంది.టీడీపీ ప్రధాన కార్యదర్శిగా కోటిమందికి పైగా టీడీపీ సభ్యత్వాన్ని పెంచడం అసామాన్యమైన అంశం. ఫ్యూచరిస్టిక్ ఆలోచనలతో ఉన్న లోకేష్ పార్టీలో కూడా యువ శక్తికి ప్రాధాన్యత కల్పించడం కూడా అందులో భాగమే.

మరో వైపు మంగళగిరి ప్రజల కోసం నారా లోకేష్ 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నారు. ఉండవల్లి తన నివాసంలో ప్రజలను లోకేష్ కలుసుకుంటున్నారు. ఎన్నికల ప్రచారంలో మంగళగిరి ప్రజల కోసం తమ ఇంటి ద్వారాలు తెరిచే ఉంటాయని చెప్పారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నారు.నియోజకవర్గంలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ఆయన కృషి చేస్తున్నారు. ప్రజాదర్బార్ కు నియోజకవర్గం నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు పెద్దఎత్తున తరలివస్తున్నారు. ప్రతి ఒక్కరి సమస్యను ఓపిగ్గా లోకేష్ వింటూ...నేను ఉన్నానని ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు.

ఎక్కడ నెగ్గాలో కాదు. ఎక్కడ తగ్గాలో తెలియడం కూడా చాలా ముఖ్యం. అది నారా లోకేష్ లో చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ఏపీలో బీజేపీ మైనర్ పార్టనర్ అయినప్పటికీ కూడా ఆయన కేంద్రంలో మోదీతో వ్యవహరించే తీరు ఒక ఉదాహరణ. అలాగే, పొత్తులో ఉన్న జనసేనతో కూడా నారా లోకేష్ వ్యవహరించే తీరు క్లాసిక్. పవన్ కళ్యాణ్ విషయంలో పవర్ స్టార్ వాల్యూ ఎక్కడా తగ్గనివ్వకుండా.. అలాగే, తన ప్రాధాన్యత కూడా ఎక్కడా తగ్గకుండా వ్యూహచతురతతో నారా లోకేష్ అడుగులేస్తున్న తీరు ఒక అద్భుతం. మల్టీ టాస్కింగ్ చేస్తూ ఏపీని మల్టీ మిలియన్ డాలర్ల పెట్టుబడుల కోసం కృషి చేస్తున్న లోకేష్ కచ్చితంగా రాబోయే కాలానికి నవ్యాంధ్ర ఆర్కిటెక్ట్ అనడంలో సందేహం లేదు.

**ఐనం ప్రసాద్ - 9848928787**

### ప్రజా నాడి పట్టిన లోకేష్.!



ఉండవల్లిలో గల వారి నివాసం వద్ద వారు అందుబాటులో ఉన్న రోజుల్లో.. ప్రజా దర్బార్ దిగ్విజయంగా కొనసాగడం, వారి వారి సమస్యలు పరిష్కాం ్మైన సామాన్యుల.. ముఖాల్లో ఆనందాలు వెళ్ళువిరియడం నిత్యంచూస్తు న్నాము. గత 16నెలలు రోజులుగా...ప్రజాదర్బారు నిర్వహిస్తూ.. నాటి యువగలంమాటలను నిజం చేస్తూ..ప్రజల కోసం ప్రజలలో మమేకమవు తూ...నాటి నేటి రాజకీయనాయకులకు..ఓ దిక్సూచిలా ముందుకు సాగుతున్నారు.అధికారం వచ్చేవరకు ప్రజల్లో తిరుగుతూ.. అధికారంలోకి వచ్చేక ప్యాలస్సుల్లో ఉన్న సంస్కృతికి.. సెండ్ ఆఫ్ ఇచ్చేశారు. తొలుత మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవాలని, పరిష్కరించాలని ఉత్సాహంతో ప్రారంభించిన ప్రజాదర్బారు అనతికాలంలో రాష్ట్ర స్థాయిలో సమస్యలు వందలాదిగా రోజు వస్తున్నాయి.అంతేకాకుండా వాట్సాప్ ద్వారా, ఈ-మెయిల్ ద్వారా, పోస్టు ద్వారా.. వేలాదిగా ప్రజా సమస్యలు వచ్చి పడుతున్నా.. వాటన్నిటి పై ఎప్పటికప్పుడు విభాగాలకు ,అధికారులకు స్పష్టమైన సూచనలు చేసి వాటిని పరిష్కరించే ప్రయత్నం జరుగుతుంది,అయితే గత ఐదు సంవత్సరాలలో ప్రజా ప్రభుత్వం గా గత పాలకులు చెప్పుకున్నకాలంలో..సామాన్య ప్రజల చిన్న చిన్న సమ స్యలు కూడా తీర్చని స్థితిలో గత పాలన ఉందని, ఎవరైనా ప్రజాసమస్యల పై ప్రశ్నిస్తే వారి గొంతునొక్కే విధంగా గత పాలకుల తీరుందని ప్రజల అబిప్రాయంలా ఉంది. దూరప్రాంతాల వారు ఈ-మెయిల్ ద్వారా వారి సమ స్యలను వారి దృష్టికి తీసుకొస్తే ఖచ్చితంగా వాటి పరిష్కారానికి కృషి చేస్తా నని నారా. లోకేష్ హామీ ఇస్తున్నారు.

కువైట్లో ఇరుక్కుపోయి తీవ్ర ఆందోళనతో, నరకయాతన పడిన మదనపల్లికి చెందిన శివ మంత్రిలోకేష్ చొరవతో స్వగ్రామానికి క్షేమంగా చేరుకున్నారు.ప్రజాదర్బార్‌లో వారికి నేటి వరకు వచ్చిన చాలా సమస్యల్లో.. ప్రజా సమ స్యల్లో.. చాలా వరకు ఎప్పటికప్పుడు పరిష్కారం అవుతూ ఉండడం చూస్తూ ఉంటే..ముచ్చటేస్తుంది.గతఐదు సంవత్సరాల్లో వేలాది వృక్షాలు,చెట్లు మాయ మైనాయి., తద్వారా వాతావరణంలో కాలుష్య ప్రభావం మరింత పెరిగింది.!

ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో యూనివర్సిటీల్లో కాలేజీల్లో పాఠశాలలో కచ్చి తంగా మొక్కలు నాటించి పెంచే చర్యలు చేపట్టాల్సిందిగా గత 5 సంవ త్సరాల్లో రోడ్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది, ముఖ్యమైన రహదారు లను మరమ్మత్తులు చేయించండని ప్రజలు మంత్రి నారా.లోకేష్ ని కోరుతు న్నారు.ముఖ్యమైన నామినేట్ పోస్టుల్లో సమర్థులైన వారిని నియమించి, పారదర్శకంగా నియమకాలు జరపాలని వారి అభిమానులు కోరుతున్నారు.అటు మంగళగిరిలో గల ఎన్టీఆర్ భవన్లో వేలాది ఫిర్యాదులు,సమస్యలు ప్రజల ద్వారా నేరుగా తెలుసుకుంటూ.. సాధ్యమైన సమస్యలు అప్పటికప్పుడే పరిష్కరిస్తున్న.. నవ యువ నాయకుడు లోకేష్, రాష్ట్రంలో ముఖ్యమైన నామినేటెడ్ పోస్టుల్లో.. హక్కుల కమిషన్,సమాచార హక్కు కమిషన్,పబ్లిక్ సర్వీస్ కమిషన్,బీసీ కమిషన్ వంటి వాటిలో సమర్థులను ఎంపిక చేసి, నియమించేలా చూడాలని యువగలం స్ఫూర్తిగా ప్రజలు కోరుతున్నారు.ఏది ఏమైనా అనతి కాలంలోనేనారా. లోకేష్, ప్రజల మన్ననలు పొందు తూ... ప్రజలలో, ప్రజలతో మమేకమవుతూ... తండ్రికి తగ్గ తనయుడనిపిం చుకుంటున్న.. లోకేష్. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ప్రజలకు మరింత చేరువవుతారని కోట్లాది తెలుగు ప్రజలు భావిస్తున్నారు.

టేకి సురేష్ కుమార్. 8500962989

# యువనేత కు పట్టాభిషేకం ఎప్పుడు?



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తరువాత తెలుగుదేశం పార్టీ పగ్గాలు చేపట్టబోయేది నారా లోకేష్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. అదేసమయంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టబోయేది కూడా నారా లోకేషే అని కచ్చితంగా చెప్పవచ్చు. 2027 లోనే నారా లోకేష కు ముఖ్యమంత్రిగా పట్టాభిషేకం జరగభోతుందనే వార్తలు ఇటీవల బలంగా షికారు చేస్తున్నాయి. అందుకు ఎన్.డి.ఏ లో జరుగుతున్న అనేక పరిణామాలు కూడా ఊతం ఇస్తున్నాయి. వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విశాఖపట్నం కు విచ్చేసిన ప్రధాని నరేంద్రమోదీ ఆప్యాయంగా నారా లోకేష్ ను పలకరించి మన ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు గడిచినా డిల్లీకి వచ్చి నన్ను కలవ లేదంటూ నీపై కంప్లైంట్ ఉందంటూ చలోక్తులు విసరడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ లతో పాటూ అక్కడ ఉన్న కూటమి నాయకులందరిని ఆశ్చర్య పరచింది. అమరావతి రాజధాని పునఃనిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి మళ్ళీ రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన ప్రధాని నరేంద్ర మోదీ ఈ పర్యాయం కూడా నారా లోకేష్ పట్ల ప్రత్యేకమైన అభిమానాన్ని కనబరచారు. కుటుంబ సమేతంగా డిల్లీకి రమ్మని గుర్తుచేయడం గమనార్హం. రెండవ పర్యాయం కూడా ప్రధాని ప్రత్యేకంగా విందుకు ఆహ్వానించడంతో అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో తన ప్రతిష్ట పెంచుకునేందుకు తన శ్రీమతి నారా బ్రాహ్మణి, కుమారుడు నారా దేవాన్స్ లతో కలసి నారా లోకేష్ డిల్లీ వెళ్ళి ప్రధాని నరేంద్ర మోదీ ఆతిధ్యం స్వీకరించడం జరిగింది. . గతంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో, ప్రస్తుతం ప్రధానిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ సమయంలో ఏ ఇతర నాయకుని కుటుంబానికి మోదీ తన నివాసంలో ఆతిధ్యం ఇచ్చి వారికి అంత అధిక సమయం కేటాయించిన దాఖలాలు లేవని జాతీయ స్థాయి రాజకీయ విశ్లేషకులు వెల్లడిస్తూ ఉండడం గమనార్హం. అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రధాని నరేంద్ర మోదీ నారా లోకేష్ ఒక్కరికే సొంతం అంటూ యువనేత కృషిని పొగడ్తలతో ఆకాశానికి ఎత్తేశారు. ప్రధానితో మంచి అనుభందం ఏర్పడడంతో రాష్ట్రానికి సంభందించి కేంద్ర పరిదిలో పెండింగ్ లో ఉన్న వివిధ అంశాల ప్రామాణికంగా డిల్లీలోని కేంద్ర మంత్రులందరినీ నారా లోకేష్ పదే పదే కలుస్తున్నారు. . అదేసమయంలో జాతీయ భారతీయ జనతా పార్టీతో పాటూ, ఎన్.డి.ఏ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న అమిత్ షా, జె.పి.నడ్డా, అశ్వినీ కుమార్ వైష్ణవ్, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ, రాజ్ నాధ్ సింగ్, ధర్మేంద్ర ప్రదాన్,శివరాజ్ సింగ్ చౌహాన్, గజేంద్ర సింగ్ షెకావత్, జై శంకర్, జె.డి. కుమార స్వామి లాంటి ప్రాధాన్యత కలిగిన మంత్రులతో పాటూ కేంద్ర మంత్రి వర్గంలోని మంత్రులందరినీ కలుస్తూ వారితో సన్నిహత సంబందాలు నారా లోకేష్ ఏర్పరచుకుంటూ ఉండడం ముఖ్య పరిణామంగా భావింపవచ్చు . ఇంట గెలిచి రచ్చ గెలవాలనేది సహజం. అందుకు తగ్గట్టుగా ఇప్పటికే నారా లోకేష్ ప్రభుత్వంలో, పార్టీలో పూర్తి స్థాయి పట్టు సాధించారనడంలో ఎటువంటి సందేహం లేదు. రాష్ట్రపతి, ఉప రాష్టపతి, ప్రధాని లాంటి ప్రముఖులు రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన సమయంలో, అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించిన సమయంలో, మొంధా తుఫాను సంభవించినప్పుడు, సి.ఐ.ఐ భాగస్వామ్య సదస్సులో, పుట్టపర్తి సాయిబాబా శత జయంతి ఉత్సవాల సమయంలో లోకేష్ ఒక్కరే అంతా తానై నిర్వహించిన బాధ్యతలే అందుకు నిదర్శనం. న అధికారం వచ్చాక ప్రజా దర్బార్ ల పేరుతో నిత్యమూ ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపుతూ ఉన్నారు. కూటమిలో ముఖ్యమైన భాగస్వామిగా ఉన్న జనసేనాని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో సొంత సోదరునిగా సంబందాలు కొనసాగిస్తున్నారు. మరో భాగస్వామ్య పార్టీ అయిన బిజెపి నేతలతో కూడా లోకేష్ సఖ్యతతో వ్యవహరిస్తూ ఉన్నారు. ఈ పరిణామాలు ఆతని పట్టమాభిషేకం వైపుకు అడుగులు వేయిస్తున్నట్టే కనిపిస్తెంది. నిశితంగా పరిశీలిస్తే లోకేష్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడం ఖాయంగా కనిపిస్తూ ఉంది.

**కైలసాని శివప్రసాద్ - 9440203999**

# జిన్సన్ జాన్సన్‌కు వీడ్కోలు



ఆసియా క్రీడల్లో స్వర్ణం సాధించిన భారత మిడిల్-డిస్టెన్స్ రన్నర్ జిన్సన్ జాన్సన్ 15 ఏళ్ల_రీర్ తర్వాత క్రీడల నుండి తన పదవీ విరమణను ప్రకటించారు. ఆసియా క్రీడల్లో మూడు పతకాలు గెలిచి, రియో 2016 ఒలింపిక్స్లో కూడా పాల్గొన్న జాన్సన్, తన ప్రయాణాన్ని వివరిస్తూ ఒక పోస్ట్ ద్వారా తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో పదవీ విరమణను ప్రకటించారు."ఒక కలతో ప్రయాణం ప్రారంభించిన ఒక బాలుడు కోల్కతా నుండి ప్రయాణించి హాంగ్జౌ 2023లో ఆసియా క్రీడల పోడియంకు చేరుకున్నాడు. అథ్లెటిక్స్కు ధన్యవాదాలు," అని జాన్సన్ ఇన్స్టాగ్రామ్లో రాశారు."కొన్ని ప్రయాణాలను మీటర్లు మరియు సెకన్లలో కొలుస్తారు. మరికొన్నింటిని కన్నీళ్లు, త్యాగాలు, విశ్వాసం మరియు మిమ్మల్ని ఎప్పటికీ కిందపడనీయని వ్యక్తులతో కొలుస్తారు."ఆసియా క్రీడల్లో పతకాలు పెరుగుతున్న వయస్సులో 200 మీటర్ల పరుగు జిన్సన్కు ఇష్టమైన ఈవెంట్, కానీ చివరికి అతను ఎక్కువ దూరం పరుగులకు మారి, ఖండాంతర స్థాయిలో తన విభాగంలో ఆధిపత్యాన్ని ప్రదర్శించాడు. అతను 2018 జకార్తా ఆసియా క్రీడల్లో 3 నిమిషాల 44.72 సెకన్ల సమయంలో 1500 మీటర్ల పరుగులో స్వర్ణం సాధించాడు. అదే ఈవెంట్లో రజత పతకాన్ని కూడా గెలుచుకున్నాడు. 34 ఏళ్ల ఈ కేరళ అథ్లెట్ అక్టోబర్ 2023లో హాంగ్జౌ ఆసియా క్రీడల్లో 1500 మీటర్ల పరుగులో కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. అలాగే, అతను 2015 మరియు 2017 ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్లలో వరుసగా రజత మరియు కాంస్య పతకాలను గెలుచుకున్నాడు.800 మీటర్లు మరియు 1500 మీటర్ల జాతీయ రికార్డులు ఈ కేరళ అథ్లెట్ తన విశిష్ట_రీర్లో రెండు రికార్డులను సొంతం చేసుకున్నాడు - 800 మీటర్లు మరియు 1500 మీటర్లు. 2018లో, అతను గౌహతిలో జరిగిన జాతీయ అంతర్-రాష్ట్ర ఛాంపియన్షిప్లో 800 మీటర్ల పరుగులో 1 నిమిషం 45.65 సెకన్ల సమయంలో శ్రీరామ్ సింగ్ నెలకొల్పిన రికార్డును బద్దలు కొట్టాడు. అలాగే, 2018 కామన్వెల్త్ క్రీడల్లో పాల్గొంటూ 3 నిమిషాల 37.86 సెకన్ల సమయంలో బహదూర్ ప్రసాద్ యొక్క 23 ఏళ్ల 1500 మీటర్ల జాతీయ రికార్డును బద్దలు కొట్టి 1500 మీటర్ల పరుగులో కూడా రికార్డు పుస్తకాల్లో తన పేరును లిఖించుకున్నాడు.ఒలింపిక్స్కు అర్హత సాధించి చరిత్ర సృష్టించినా, ఐదో స్థానంతో సరిపెట్టుకున్నాడు రియో 2016 ఒలింపిక్స్లో జాన్సన్ పోడియంపై నిలవకపోయినప్పటికీ, ఆ క్రీడలకు అర్హత సాధించి చరిత్ర సృష్టించాడు. శ్రీరామ్ సింగ్ తర్వాత 1980 తర్వాత 800 మీటర్లకు అర్హత సాధించిన మొదటి రన్నర్ అయ్యాడు.కోచ్లు మరియు అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకత్వం కోసం ధన్యవాదాలు జాన్సన్ తన కోచ్లు, తోటి అథ్లెట్లు, ప్రభుత్వం మరియు అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ూఖీ×) మార్గదర్శకత్వం మరియు మద్దతు కోసం ధన్యవాదాలు తెలిపాడు."ఈ ప్రయాణం ఎప్పుడూ నాది కాదు. తెర వెనుక అవిశ్రాంతంగా పనిచేసిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు - తరచుగా కనిపించదు, కానీ ఎల్లప్పుడూ అనిపిస్తుంది ... ప్రతిరోజూ నన్ను ముందుకు నెట్టినందుకు మరియు పోరాటాన్ని బలంగా మార్చారు.



## యాషెస్‌లో బెథెల్ సెంచరీ




ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య సిడ్నీ క్రికెట్ గ్రౌండ్లో జరుగుతున్న ఐదవ యాషెస్ టెస్ట్ నాలుగో రోజున ఇంగ్లాండ్ బ్యాటర్ జాకబ్ బెథెల్ సెంచరీ సాధించాడు. ఈ ఇంగ్లాండ్ ఆల్రౌండర్ రికార్డుల పుస్తకాల్లో తన పేరును లిఖించుకున్నాడు, ఆస్ట్రేలియా మరియు ఇంగ్లాండ్ మధ్య ఈ ప్రతిష్టాత్మక పోరులో సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కులైన బ్యాటర్లలో ఒకడిగా నిలిచాడు.మూడవ స్థానంలో బ్యాటింగ్ చేసిన బెథెల్, కేవలం 162 బంతుల్లోనే తన తొలి టెస్ట్ సెంచరీని పూర్తి చేశాడు. వైడ్ లాంగ్-ఆన్ మీదుగా శక్తివంతమైన షాట్తో అతను ఈ మైలురాయిని చేరుకున్నాడు.అతను చరిత్ర సృష్టించాడు, 21వ శతాబ్దంలో యాషెస్ సెంచరీ నమోదు చేసిన రెండవ అతి పిన్న వయస్కుడైన బ్యాటర్గా నిలిచాడు, ఈ జాబితాలో మాజీ ఇంగ్లాండ్_ప్టెన్ అలిస్టర్ కుక్ మాత్రమే అతని కంటే ముందున్నాడు. అలాగే, 2006 తర్వాత యాషెస్ సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడైన బ్యాటర్గా కూడా అతను నిలిచాడు. బెథెల్ 22 సంవత్సరాల 78 రోజుల వయస్సులో సెంచరీ సాధించగా, కుక్ 2006లో పెర్త్లో 21 సంవత్సరాల 357 రోజుల వయస్సులో సెంచరీ చేశాడు.వరుసగా ఆరు ఇన్నింగ్స్లో యాభై పరుగులు చేయడంలో విఫలమైన పోప్ స్థానంలో బెథెల్ మూడవ స్థానంలోకి వచ్చాడు. మెల్బోర్న్లో జరిగిన బాక్సింగ్ డే టెస్ట్లో అతను 1 మరియు 40 పరుగులు చేశాడు. ఈ ఐదవ యాషెస్ టెస్ట్, మూడవ స్థానంలో బెథెల్కు ఐదవ టెస్ట్ కూడా.ఈ సెంచరీతో, జోనాథన్ ట్రాట్ తర్వాత 14 ఏళ్లలో యాషెస్ సెంచరీ సాధించిన తొలి ఇంగ్లాండ్ నెం.3 బ్యాటర్గా నిలిచాడు. 2001 నుండి యాషెస్లో మూడవ స్థానంలో బ్యాటింగ్ చేస్తూ సెంచరీ సాధించిన ఇతర బ్యాటర్లు మాజీ_ప్టెన్ మైఖేల్ వాన్ మరియు మార్క్ బుచర్ మాత్రమే. బెథెల్ =జదీ ప్రస్థానంరాబోయే ఐపీఎల్ సీజన్లో బెథెల్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులో భాగం కానున్నాడు మరియు ఇప్పటివరకు అతను జట్టుకు కీలక ఆటగాడిగా ఉన్నాడు. గత సీజన్లో వారు తమ తొలి ఐపీఎల్ టైటిల్ను గెలుచుకున్నప్పుడు అతను ఆ ఫ్రాంచైజీ తరపున కేవలం రెండు మ్యాచ్లు మాత్రమే ఆడాడు. ఎం. చిన్నస్వామి స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్తో జరిగిన రెండో మ్యాచ్లో అతను 33 బంతుల్లో 55 పరుగుల ఆకట్టుకునే ఇన్నింగ్స్ ఆడాడు.

# బీసీబీ అభ్యర్థనపై ఐసీసీ స్పందన



బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) తమ టీ20 ప్రపంచ కప్ మ్యాచ్లను భారతదేశం వెలుపలకు మార్చాలని చేసిన అభ్యర్థనపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నుండి స్పందన వచ్చిందని తెలిపింది. భారతదేశంలో ఆడటంపై ఉన్న భద్రతాపరమైన ఆందోళనలను పరిష్కరించడానికి ఐసీసీ తమతో కలిసి పనిచేస్తుందని ఒక అధికారిక ప్రకటనలో బీసీబీ పేర్కొంది.రాబోయే టీ20 ప్రపంచ కప్ ఫిబ్రవరి 7 నుండి ప్రారంభమవుతుంది మరియు బంగ్లాదేశ్ తన నాలుగు మ్యాచ్లను కోల్కతా మరియు ముంబైలో ఆడనుంది."ఐసీసీ టీ20 ప్రపంచ కప్ కోసం భారతదేశంలో బంగ్లాదేశ్ జాతీయ క్రికెట్ జట్టు యొక్క భద్రత మరియు రక్షణపై బోర్డు వ్యక్తం చేసిన ఆందోళనలు, అలాగే జట్టు మ్యాచ్లను వేరే చోటికి మార్చాలన్న అభ్యర్థనపై ఐసీసీ నుండి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు స్పందన అందింది" అని బీసీబీ ఒక ప్రకటనలో తెలిపింది. తన సమాచారంలో, ఈ టోర్నమెంట్లో బంగ్లాదేశ్ జట్టు పూర్తి మరియు నిరంతరాయంగా పాల్గొనేలా చూడటానికి తాము కట్టుబడి ఉన్నామని ఐసీసీ పునరుద్ఘాటించింది. లేవనెత్తిన ఆందోళనలను పరిష్కరించడానికి బీసీబీతో కలిసి పనిచేయడానికి ఐసీసీ తన సుముఖతను తెలియజేసింది మరియు ఈ ఈవెంట్ కోసం వివరణాత్మక భద్రతా ప్రణాళికలో భాగంగా బోర్డు సూచనలను స్వాగతిస్తామని, వాటిని సముచితంగా పరిగణిస్తామని హామీ ఇచ్చిందని అది పేర్కొంది.ఇటీవల, 2026 టీ20 ప్రపంచ కప్లో భారతదేశంలో జరగాల్సిన తమ మ్యాచ్లను మార్చాలన్న బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) అభ్యర్థనను ఐసీసీ తిరస్కరించిందని వార్తలు వచ్చాయి. అయితే, ఆ వార్తలన్నీ అవాస్తవమని బీసీబీ పేర్కొంది. భారతదేశంలో ఆడేటప్పుడు భద్రతాపరమైన ఆందోళనలను పరిష్కరించడానికి ఐసీసీ తమతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని వారు మరింతగా తెలిపారు.బీసీసీ ఆదేశాల మేరకు ఐపీఎల్ ఫ్రాంచైజీ కోల్కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ముస్తాఫిజుర్ రెహమాన్ను తమ జట్టు నుండి విడుదల చేయడంతో ఇరు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలు దెబ్బతిన్నాయి. గత సంవత్సరం దుబాయ్లో జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో ఈ ఫ్రాంచైజీ అతని సేవలను పొందింది. ఈ చర్యకు భారత క్రికెట్ బోర్డు స్పష్టమైన కారణం చెప్పనప్పటికీ, బంగ్లాదేశ్లో హిందువులపై జరిగిన మత హింస నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు భావించారు.ఐపీఎల్ నుండి ముస్తాఫిజుర్ను విడుదల చేసినందుకు ప్రతిస్పందనగా, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) భద్రతా కారణాలను చూపుతూ తమ మ్యాచ్లను భారతదేశం వెలుపలకు మార్చాలని ఐసీసీని అభ్యర్థించింది.ఐసీసీ నుండి ఎలాంటి హెచ్చరిక లేదు అంతకుముందు, బంగ్లాదేశ్ గానీ భారతదేశంలో ఆడాలి లేదా ఆ మ్యాచ్ల నుండి సంపాదించే పాయింట్లను కోల్పోవాల్సి ఉంటుందని ఐసీసీ చెప్పిందని వార్తలు వచ్చాయి. అయితే, ఇరు పక్షల మధ్య అలాంటి సంభాషణ ఏదీ జరగలేదని చెబుతూ బీసీబీ ఆ వాదనలన్నింటినీ ఖండించింది."ఈ విషయంలో బోర్డుకు ఒక అల్టిమేటం జారీ చేయబడిందని మీడియాలోని ఒక వర్గంలో ప్రచురించిన కొన్ని నివేదికలను కూడా బీసీబీ గమనించింది. అటువంటి వాదనలు పూర్తిగా అవాస్తవమైనవి, నిరాధారమైనవి మరియు ఐసీసీ నుండి అందిన సమాచారం యొక్క స్వభావం లేదా విషయానికి అవి ప్రతిబింబించవని బీసీబీ స్పష్టంగా పేర్కొంది," అని అది నొక్కి చెప్పింది.తాము "సహకార మరియు వృత్తిపరమైన పద్ధతిలో" "నిర్మాణాత్మక సంబంధాన్ని" కొనసాగించడానికి ఎదురుచూస్తున్నామని కూడా వారు తెలిపారు.

గ్రూప్ డిలో బంగ్లాదేశ్ బంగ్లాదేశ్ వెస్టిండీస్, ఇంగ్లాండ్, ఇటలీ మరియు నేపాల్లతో పాటు గ్రూప్ డిలో ఉంది. ఈ జట్టు ఫిబ్రవరి 7న వెస్టిండీస్తో, ఫిబ్రవరి 9న ఇటలీతో మరియు ఫిబ్రవరి 14న ఇంగ్లాండ్తో తలపడుతుంది. ఫిబ్రవరి 17న నేపాల్తో తమ చివరి గ్రూప్ దశ మ్యాచ్ ఆడుతుంది.

## ఫాఫ్ 12,000 టి20 పరుగులు




కేప్ టౌన్ లో జరిగిన ూా20 మ్యాచ్ లో జోబర్గ్ సూపర్ కింగ్స్ తరపున దక్షిణాఫ్రికా అనుభవజ్ఞుడైన ఫాఫ్ డు ప్లెసిస్ అద్భుతమైన ఫామ్ లో ఉన్నాడు. అతను 21 బంతుల్లో 44 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్ ఈ కుడిచేతి వాటం బ్యాట్స్ మెన్ ౨20 క్రికెట్ లో 12000 పరుగులు దాటడానికి సహాయపడింది. అతి తక్కువ ఫార్మాట్ లో 12000 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు సాధించిన ప్రపంచవ్యాప్తంగా 10వ ఆటగాడిగా నిలిచాడు.తన అద్భుతమైన ౨20_రీర్ లో, దక్షిణాఫ్రికా ఓపెనర్ 406 ఇన్నింగ్స్ లలో ఎనిమిది సెంచరీలు మరియు 82 అర్ధ సెంచరీలు సాధించాడు. 40 ఏళ్లు దాటిన తర్వాత అతను 12000 ౨20 పరుగుల మైలురాయిని చేరుకున్నాడు, దీనిని కొంతమంది మాత్రమే సాధించారు.ఫాఫ్ డు ప్లెసిస్ రికార్డు పుస్తకాలలో తన పేరును నమోదు చేసుకున్నాడు 41 ఏళ్ల ఈ వ్యక్తి 12000 ౨20 పరుగుల మైలురాయిని చేరుకున్న అతి పెద్ద క్రికెటర్ అయ్యాడు.అతను ఇప్పటివరకు జోహన్నెస్బర్గ్ సూపర్ కింగ్స్ తరపున నాలుగు సీజన్లు ఆడాడు.ఫాఫ్ డు ప్లెసిస్ రీర్ దక్షిణాఫ్రికా బ్యాటర్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో నాలుగు ఫ్రాంచైజీల తరపున ఆడాడు. అతను 41 సంవత్సరాల 178 రోజుల వయసులో పాకిస్తాన్కు చెందిన షోయబ్ మాలిక్ను ఓడించి ఈ ఘనత సాధించాడు. మాలిక్ 40 సంవత్సరాల 315 రోజుల వయసులో ఈ మైలురాయిని చేరుకున్నాడు. క్రిస్ గేల్ 39 సంవత్సరాల 31 రోజుల వయసులో ఈ మైలురాయిని చేరుకున్నాడు. దక్షిణాఫ్రికా బ్యాటర్ కలిగి ఉన్న ఫిట్నెస్ను పరిగణనలోకి తీసుకుంటే, అతను ట20 క్రికెట్కు వీడ్కోలు పలికే ముందు మరికొన్ని పరుగులు జోడించవచ్చు.డు ప్లెసిస్ ట20లో 38 మ్యాచ్లు ఆడి, 31.93 సగటు మరియు 143.27 స్ట్రైక్ రేట్తో 990 పరుగులు చేశాడు. అతను ఒక సెంచరీ మరియు ఏడు హాఫ్ సెంచరీలు చేశాడు. అతను ఇప్పటివరకు జోహన్నెస్బర్గ్ఇన్నింగ్స్ను ప్రారంభించేటప్పుడు అగ్రస్థానంలో కొన్ని ఘనమైన ప్రారంభాలను ఇచ్చాడు.అయితే, రాబోయే సీజన్ కోసం మినీ వేలంలో తన పేరును నమోదు చేయకూడదని నిర్ణయించుకున్నాడు, సూపర్ కింగ్స్ తరపున నాలుగు సీజన్లు ఆడాడు.ఫాఫ్ డు ప్లెసిస్ రీర్ దక్షిణాఫ్రికా బ్యాటర్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో నాలుగు ఫ్రాంచైజీల తరపున ఆడాడు. ప్రపంచంలోని టాప్ ౨20 లీగ్లో, అతను 147 ఇన్నింగ్స్లో 35.09 సగటు మరియు 135.78 స్ట్రైక్ రేట్తో 4773 పరుగులు సాధించాడు. అలాగే, అతను టోర్నమెంట్లో 39 అర్ధ సెంచరీలు చేశాడు. అతను తన_రీర్లో ఎక్కువ భాగం జూఖలో గడిపాడు, ఇన్నింగ్స్ను ప్రారంభించేటప్పుడు అగ్రస్థానంలో కొన్ని ఘనమైన ప్రారంభాలను ఇచ్చాడు.అయితే, రాబోయే సీజన్ కోసం మినీ వేలంలో తన పేరును నమోదు చేయకూడదని నిర్ణయించుకున్నాడు,దానిని తన సోషల్ మీడియా హ్యాండిల్లో ప్రకటించాడు."ఖూలో 14 సీజన్ల తర్వాత, ఈ సంవత్సరం వేలంలో నా పేరును ఉంచకూడదని నేను నిర్ణయించుకున్నాను. ఇది ఒక పెద్ద నిర్ణయం, మరియు చాలా కృతజ్ఞతతో వస్తుంది.

# ఐవరీ కోస్ట్ క్వార్టర్స్‌లోకి

సోమవారం జరిగిన మ్యాచ్లో ఐవరీ కోస్ట్ బుర్కినా ఫాసోను 3-0 తేడాతో ఓడించి, 2010 తర్వాత క్వార్టర్ ఫైనల్కు చేరిన తొలి ఆఫ్రికా కప్ ఆఫ్ నేషన్స్ డిఫెండింగ్ ఛాంపియన్గా నిలిచాడు. డియల్లో తొలి గోల్ కొట్టి, హాఫ్ టైమ్కు ముందే యాన్ డియోమాండేకు రెండవ గోల్ చేశాడు. ప్రత్యామ్నాయ ఆటగాడు బజౌమానా టూరే మర్రకేష్లో చివరి నిమిషాల్లో స్కోరింగ్ పూర్తి చేశాడు. ఐవరీ కోస్ట్ ఇప్పుడు దక్షిణాన మొరాకో తీరప్రాంత నగరం అగాదిర్కు ప్రయాణిస్తుంది, అక్కడ వారు శనివారం సెమీఫైనల్ స్థానం కోసం రికార్డు స్థాయిలో ఏడుసార్లు ఛాంపియన్గా నిలిచిన ఈజిప్ట్ను ఎదుర్కొంటారు.16 సంవత్సరాల క్రితం అంగోలాలో ఈజిప్ట్ విజయవంతంగా టైటిల్ను నిలబెట్టుకున్నప్పటి నుండి, ఏడుగురు టైటిల్ హోల్డర్లు చివరి ఎనిమిది స్థానాలకు చేరుకోలేకపోయారు.కామెరూన్ మరియు సెనెగల్ చివరి-16 స్థానాల నుండి నిష్క్రమించాయి, జాంబియా, ఐవరీ కోస్ట్ మరియు అల్జీరియా గ్రూప్ దశ తర్వాత నిష్క్రమించాయి మరియు ఈజిప్ట్ మరియు నైజీరియా టోర్నమెంట్కు అర్హత సాధించలేకపోయాయి.డియల్లోను ఫౌల్ చేసినందుకు బుర్కినాబే డిఫెండర్ అడామో నాగలోకు కేవలం ఐదు నిమిషాల తర్వాత పసుపు కార్డు లభించింది. అయితే, రెడ్ డెవిల్ ఫలితంగా వచ్చిన ఫ్రీ-కిక్ నుండి నిరాశ చెందాడు, ఇబ్బందికరంగా వైడ్ చేశాడు.ఐవరీ కోస్ట్ ఆధిపత్యం చెలాయిస్తోంది మరియు్_ప్టెన్ ఫ్రాంక్_స్సీ గోల్ కొట్టి నెట్ పైకప్పులోకి షాట్ కొట్టడానికి ప్రయత్నించినప్పుడు అతను లక్ష్యం నుండి చాలా దూరంలో లేడు.టైటిల్ హోల్డర్లు 20 నిమిషాల్లో ముందుకు వెళ్ళినప్పుడు అనివార్య భావన ఉంది. డయల్లో అనేక మంది డిఫెండర్లను దాటి గోల్ కీపర్ హెర్వ్ కోఫీని దాటి బంతిని కొట్టాడు.బుర్కినా ఫాసో గోల్ నిరాకరించాలని కోరుకున్నాడు, నాగలోను ఇవాన్ గెస్సాండ్ బాడీ చెక్ చేశాడని పేర్కొన్నాడు,ఔట్టారా తక్కువ క్రాస్తో బౌలింగ్కు గురయ్యాడు మరియు ఫోఫానా అతని సమీప పోస్ట్ వద్ద వేగంగా స్పందించి బంతిని ప్రమాదం నుండి దూరంగా నెట్టాడు.బుర్కినా ఫాసో 20 నిమిషాలు మిగిలి ఉండగానే సన్డర్ల్యాండ్ స్ట్రైకర్ బెర్ట్రాండ్ ట్రోర్ను పరిచయం చేశాడు. అతని ూాఖీజూచీ అరంగేట్రం 2012లో 16 ఏళ్ల వయస్సులో జరిగింది మరియు అతను టోర్నమెంట్లో ఆరోసారి పోటీ పడుతున్నాడు.ఐవోరియన్ ఎదురుదాడి ద్వారా మార్క్ చేయని డయల్లో మళ్లీ గోల్ చేయడానికి గొప్ప అవకాశం లభించింది, కానీ కోఫీ తన కాలును ఉపయోగించి కార్నర్ను కోల్పోయి క్లోజ్-రేంజ్ షాట్ను బ్లాక్ చేశాడు.సబ్స్టిట్యూట్ టూరే 87 నిమిషాల్లో తన సొంత హాఫ్ నుండి పరిగెత్తుకుంటూ వచ్చి, ఆపై కోఫీని దాటుకుని బంతిని కొట్టడం కానీ వాూ= సమీక్ష దానిని ఇవ్వడానికి సుడానీస్ రిఫరీ నిర్ణయాన్ని ధృవీకరించింది.వుడ్ వర్క్ ఔట్టారాను ఓడించింది ఐవోరియన్ల నియంత్రణ ఎంతగా ఉందంటే, అట్లాస్ పర్వత శ్రేణి దిగువన చల్లని, పొడి రాత్రి 32 నిమిషాలలో వారు తమ ఆధిక్యాన్ని పెంచుకున్నప్పుడు ఆశ్చర్యం లేదు.ఈసారి డయల్లో ప్రదాత. బాక్స్ మీదుగా బంతిని 19 ఏళ్ల డియోమాండేకి పాస్ చేయడం, అతని అద్భుతంగా వంగిన షాట్ కోఫీకి ఎడమ మూలలోకి వెళ్లే అవకాశం ఇవ్వలేదు.అరుదైన దాడిలో, బ్రెంట్ఫోర్డ్ స్ట్రైకర్



డాంగో ఔటారా కుడివైపు నుండి కట్ చేసి పోస్ట్ యొక్క బేస్ను తాకడంతో బుర్కినా ఫాసో లోటును దాదాపు సగానికి తగ్గించింది. ఉపశమనం పొందిన గోల్ కీపర్ యాహియా ఫోఫానా రీబౌండ్ను పట్టుకున్నాడు.ఆట సమయం సమీపిస్తున్న కొద్దీ బుర్కినా ఫాసో కోచ్ బ్రామా ట్రోర్ నాగలోను తొలగించి, అతని స్థానంలో మిడ్ఫీల్డర్ బ్లాటి టూర్ను నియమించాడు. విరామ సమయంలో మరో మార్పు ఏమిటంటే, స్ట్రైకర్ లాస్సినా ట్రోర్ స్థానంలో జార్జి మినోంగౌ జట్టులోకి వచ్చాడు.ప్రారంభ 45 నిమిషాల్లో పోసెషన్ లేకపోవడంతో, ఆట తిరిగి ప్రారంభమైనప్పుడు బుర్కినాబే జట్టు ఎక్కువ విజయాన్ని సాధించింది మరియు గంట మార్కులో స్కోరింగ్కు దగ్గరగా వచ్చింది.ఔట్టారా తక్కువ క్రాస్తో బౌలింగ్కు గురయ్యాడు మరియు ఫోఫానా అతని సమీప పోస్ట్ వద్ద వేగంగా స్పందించి బంతిని ప్రమాదం నుండి దూరంగా నెట్టాడు.బుర్కినా ఫాసో 20 నిమిషాలు మిగిలి ఉండగానే సన్డర్ల్యాండ్ స్ట్రైకర్ బెర్ట్రాండ్ ట్రోర్ను పరిచయం చేశాడు. అతని ూాఖీజూచీ అరంగేట్రం 2012లో 16 ఏళ్ల వయస్సులో జరిగింది మరియు అతను టోర్నమెంట్లో ఆరోసారి పోటీ పడుతున్నాడు.ఐవోరియన్ ఎదురుదాడి ద్వారా మార్క్ చేయని డయల్లో మళ్లీ గోల్ చేయడానికి గొప్ప అవకాశం లభించింది, కానీ కోఫీ తన కాలును ఉపయోగించి కార్నర్ను కోల్పోయి క్లోజ్-రేంజ్ షాట్ను బ్లాక్ చేశాడు.సబ్స్టిట్యూట్ టూరే 87 నిమిషాల్లో తన సొంత హాఫ్ నుండి పరిగెత్తుకుంటూ వచ్చి, ఆపై కోఫీని దాటుకుని బంతిని కొట్టడం ద్వారా చాలా మ్యాచ్లలో తన రెండవ గోల్ చేశాడు.

# సంక్రాంతికి భర్త మహాశయులకు విజ్ఞప్తితో సరదగా గోలగోల చేద్దాం



మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో, సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ భర్త మహాశయులకు విజ్ఞప్తి జనవరి 13న గ్రాండ్‌గా విడుదల కానుంది. డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ కథానాయికలుగా నటించిన ఈ చిత్రం, ఇప్పటికే టీజర్, మొదటి మూడు పాటలతో హ్యూజ్ బజ్‌ను సృష్టించింది. ఈ జోష్ ని కొనసాగిస్తూ, చిత్ర బృందం ఇప్పుడు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేసింది. ట్రైలర్ రవితేజ యాక్షన్ సినిమాలు చాలు అనే ఆకట్టుకునే డైలాగ్‌తో ప్రారంభమవుతుంది. ఇది ప్రేక్షకులు చాలా కాలంగా మిస్ అవుతున్న ఫ్యామిలీ జోన్‌కు అతను తిరిగి వస్తున్నాడనే ఫన్ ఇండికేషన్. ఫారిన్ టూర్‌లో ఆషిక రంగనాథ్‌పై ప్రేమ కలగడంతో, డింపుల్ హయతితో అతని వైవాహిక జీవితం ఊహించని విధంగా మారడంతో కథ మొదలవుతుంది. ఇద్దరు మహిళల, రెండు విభిన్న ప్రశ్నల మధ్య నలిగిపోతున్న అతని ప్రయాణం హిలేరియస్‌గా, అదే సమయంలో ఎమోషనల్ సాగుతుంది. కుటుంబ కథలను అద్భుతంగా హ్యాండిల్ చేసే డైరెక్టర్ కిశోర్ తిరుమల, ఈసారి తన ట్రేడ్‌మార్క్ ఫ్రెష్‌నెస్ తో, హ్యూమర్ ని మరింతగా పెంచాడు. కథను ముందుకు నడిపించే ప్రధాన శక్తిగా కామెడీ, సినిమాకు లైవ్లీగా ఫీల్-గుడ్ వైబ్‌ను అందిస్తుంది. చివరి సీక్వెన్స్‌లో రవితేజ ఆత్మే తన క్లిష్ట పరిస్థితిని చూపించే తీరు సినిమాను పర్ఫెక్ట్‌గా హ్యూమర్ టోన్ సెట్ చేసింది. మాస్, యాక్షన్ పాత్రల తర్వాత రవితేజను క్లీన్, ఫ్యామిలీ-ఫ్రెండ్లీ అవతార్‌లో చూడటం ఫ్రెష్ నెస్ కలిగిస్తుంది. స్వాగ్‌కు క్లాస్‌ను కలిపి, అద్భుతమైన కామిక్ టైమింగ్‌తో ప్రతి సన్నివేశాన్ని ఎలివేట్ చేశారు. అతని యాక్టింగ్ చార్మ్‌తో, నేచురల్‌గా అదిరిపోయింది.

# కానిస్టేబుల్ కనకం2 సీజన్ 1 కంటే అద్భుతంగా ఉంటుంది-వర్ష బొల్లమ్మ



వర్ష బొల్లమ్మ ప్రధాన పాత్రలో నటించిన బ్లాక్ బస్టర్ సిరీస్ కానిస్టేబుల్ కనకం. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వం వహించారు. మేఘ లేఖ, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ అవసరాల కీలక పాత్రలు పోషించారు. కోవెలమూడి సత్య సాయిబాబా, వేమూరి హేమంత్ కుమార్ నిర్మించారు. ఈ సిరీస్‌కి కొనసాగింపుగా 'కానిస్టేబుల్ కనకం 2' ఈ నెల 8న ఈటీవీ విన్‌లో రాబోతుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ... కానిస్టేబుల్ కనకం నాకు చాలా ప్రత్యేకం. ఇంత అద్భుతమైన ఎమోషన్ ఉన్న స్టోరీకి నన్ను ఎంపిక చేసినందుకు డైరెక్టర్ ప్రశాంత్‌కి థాంక్యూ. సీజన్ 3 కూడా చేయాలని కోరుకుంటున్నాను. సాయిబాబాగారు, హేమంత్ లాంటి ప్రొడ్యూసర్స్ ఇండస్ట్రీలో ఉంటే చాలా అద్భుతంగా ఉంటుంది. వాళ్లు మరింత అద్భుతమైన కంటెంట్ చేయాలని కోరుకుంటున్నాను. ఈటీ వీలో భాగం కావడం చాలా గర్వంగా ఉంది. ఒకప్పుడు ఈటీవీ విన్ సబ్స్క్రైబ్ చేయమని అడిగే వాళ్ళం. కానీ అందరి ఇంట్లో ఈటీవీ విన్ ఉంది. అది ఇది గొప్ప సక్సెస్ గా భావిస్తున్నాను. మేఘలేఖ పర్ఫామెన్స్ ఈ సీజన్లో అదిరిపోతుంది. సురేష్ మ్యూజిక్ అద్భుతంగా ఉంటుంది. సీజన్ 2 అద్భుతంగా ఉం టుంది. జనవరి8 నుంచి స్ట్రీమ్ అవుతుంది. డెఫినెట్ గా చూడండి. చాలా ఎంజాయ్ చేస్తారు. చంద్రిక ఎక్కడ అని అందరూ అడుగుతున్నారు. నేను సహస్ర ఎవరు అని అడుగుతున్నాను. జనవరి 8న ఈటీవీ విన్‌లో కానిస్టేబుల్ కనకం 2 రిలీజ్ అవుతుంది. తప్పకుండా అందరూ చూడాలని కోరుతున్నాను.

## వరలక్ష్మి శరత్ కుమార్ స్వీయ దర్శకత్వంలో సరస్వతి

వెర్సటైల్ పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ స్వీయ దర్శకత్వంలో, తన సోదరి పూజా శరత్ కుమార్‌తో కలిసి దోస డైరీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న చిత్రంసరస్వతి. హై-కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తు



న్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ పోస్టర్ ప్రేక్షకులలో క్యురియాసిటీ పెంచింది. తాజాగా ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ చిత్రంతో తొలిసారిగా దర్శకురాలిగా మారిన వరలక్ష్మి శరత్ కుమార్, తానే ప్రధాన పాత్రలో నటిస్తూ పక్కా ప్లానింగ్, క్లియర్ విజన్‌తో అనుకున్న సమయానికి షూటింగ్‌ను పూర్తిచేశారు. ఫైనల్ అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. సరస్వతి చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండబోతోంది. ఈ సందర్భంగా వరలక్ష్మి శరత్ కుమార్ మాట్లాడుతూ.. సరస్వతి చిత్ర షూటింగ్‌ను విజయవంతంగా పూర్తి చేశాం. ఈ ప్రయాణంలో నాకు పూర్తి సహకారం అందించిన ప్రతి ఒక్క ఆర్టిస్ట్‌కు, టెక్నీషియన్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకమైనది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్‌ను ప్రారంభించబోతున్నాం. ఈ చిత్రంలో జీవా, ప్రకాష్ రాజ్, నాజర్, ప్రియమణి, రాధిక వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

# పాంచాలి పంచ భర్తృక టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్

రాయల్ త్రోన్ ప్రొడక్షన్స్, ఓం సాయి రామ్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం పాంచాలి పంచ భర్తృక. ఈ చిత్రంలో వెంకట్ దుగ్గిరెడ్డి, రాజ్ పవన్, జెమినీ సురేష్, ర్యాప్ సింగర్ రోల్ రిడా హీరోలుగా నటిస్తున్నారు. నట కిరీటి రాజేంద్రప్రసాద్, పృథ్వీరాజ్, శ్రీకాంత్ అయ్యంగార్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. పాంచాలి పంచ భర్తృక చిత్రాన్ని



వెంకట్ దుగ్గిరెడ్డి (యూఎస్ఏ) నిర్మిస్తున్నారు. శ్రీకాంత్ శెట్టివారి, సాయినాథ్ మన్యం సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. లెస్ లాజిక్, మోర్ మ్యాజిక్ అనే క్యాప్షన్‌తో ట్రెండీ కామెడీ మూవీగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు డైరెక్టర్ గంగ సప్తశిఖర. నటకిరీటి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా పాంచాలి పంచ భర్తృక సినిమా టైటిల్ తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ – ఒక కొత్త కథతో, కొత్త దర్శకుడు చేస్తున్న కుర్రకారు సినిమా ఇది. ఈ సినిమాలో నా క్యారెక్టర్ ఏంటి అనేది తెరపైనే చూడాలి. సరదాగా సాగే చిత్రమిది. చాలా కాలం తర్వాత ఇలాంటి మంచి కామెడీ మూవీలో నటించాను. ఈ సినిమాను ఆదరించి, కొత్త వాళ్లను సపోర్ట్ చేయండి అన్నారు. మహేశ్ నారాయణ, బిషేక్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి బాబీ కేఎస్ఆర్ కథను అందించగా, రాజ్ పవన్ స్క్రీన్‌ప్లే రాశారు. పాంచాలి పంచ భర్తృక సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.



## జనవరి 9న 'మా ఇంటి బంగారం'

స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటిస్తోన్న లేటెస్ట్ మూవీ 'మా ఇంటి బంగారం'. ఈ సినిమా టీజర్ ట్రైలర్‌ను జనవరి 9 ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ టీజర్ ట్రైలర్ ప్రేక్షకులకు పవర్ఫుల్, ఇంటెన్స్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించనుందని వారు పేర్కొన్నారు. సమంతతో ఇది వరకు 'ఓ బేబి' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని తెరకెక్కించిన డైరెక్టర్ నందినీ రెడ్డి.. మరోసారి ఈ స్టార్ హీరోయిన్‌ను 'మా ఇంటి బంగారం'లో డైరెక్ట్ చేస్తోంది. ఈ హిట్ కాంబోపై భారీ అంచనాలున్నాయి. అయితే ఈసారి మాత్రం డిఫరెంట్ ఎమోషన్స్, స్టోరీతో, బోల్డ్‌గా, గ్రిప్పింగ్ ఫ్యామిలీ యాక్షన్ డ్రామాగా మా ఇంటి బంగారం సినిమా ఉండబోతోందని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రంలో సమంత ప్రధాన పాత్రను పోషిచటంతో పాటు ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను గమనిస్తే సమంత లుక్ చాలా పవర్‌ఫుల్‌గా, ఎఫెక్టివ్‌గా కనిపించి సోషల్ మీడియాలో మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. ఆమె పాత్రలోని ఇంటెన్సిటీ, పాత్రను తీర్చిదిద్దిన తీరు స్పష్టంగా తెలుస్తోంది. రా, హై ఇంపాక్ట్ యాక్షన్‌తో మన భారతీయ శైలిని మిక్స్ చేసినట్లు సమంత పాత్ర అలరించనుంది. దీంతో ఆమె స్థాయి మరో రేంజ్‌కు చేరుకోనుంది. మరి జనవరి 9న రాబోతోన్న టీజర్ ట్రైలర్ ఎలా ఉండనుందనే ఆసక్తి అందరిలోనూ పెరిగింది. సమంత లీడ్ రోల్ చేస్తోన్న 'మా ఇంటి బంగారం' చిత్రంలో దిగంత్, గుల్షన్ దేవయ్య కీలక పాత్రల్లో నటిస్తుండగా, సీనియర్ నటి గౌతమి, మంజుషా ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు.



## నారి నారి నడుమ మురారిలో పర్శనల్ గా రిలేట్ అయ్యే క్యారెక్టర్ చేశాను

చార్మింగ్ స్టార్ శర్వా, రామ్ అబ్బరాజు దర్శకత్వంలో నటిస్తున్న హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ నారి నారి నడుమ మురారి. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై. లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేసింది. జనవరి 14న ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ సాక్షి వైద్య విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

ఏజెంట్ సినిమా జరుగుతున్న సమయంలోనే నిర్మాత అనిల్ గారు నాతో మరో సినిమా చేస్తానని చెప్పారు. ఆయన ప్రామిస్ నిలబెట్టుకున్నారు. ఈ సినిమాలో నిత్య క్యారెక్టర్ కోసం అనిల్‌గారు, డైరెక్టర్‌గారు నన్ను ఫైనల్ చేశారు. నిత్య క్యారెక్టర్, ఈ కథ చాలా నచ్చాయి. ఈ క్యారెక్టర్ నాకు పర్సనల్గా చాలా రిలేట్ అవుతుంది. తను ఇన్నోసెంట్‌గా కనిపించే అమ్మాయి. నిజాయితీగా వుంటుంది.

**శర్వా గారితో కలిసి నటించడం ఎలా అనిపించింది?**

శర్వా గారితో కలిసి పనిచేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన కామెడీ టైమింగ్ కూడా అద్భుతంగా ఉంటుంది. ఆయనతో కలిసి నటించడం చాలా మంచి ఎక్స్పీరియన్స్. అందరూ కూడా చాలా మంచి కోస్టార్స్. షూటింగ్ సమయంలో వెన్నెల కిషోర్ గారి పెర్ఫార్మెన్స్‌ని చూస్తే చాలా సర్ప్రైజింగ్ అనిపించింది. ఎందుకంటే క్యారెక్టర్ లో ఉన్నప్పుడు ఆయన కంప్లీట్‌గా ఒక డిఫరెంట్ పర్సన్‌లా కనిపించారు. అలాగే ఇందులో నరేష్ గారు క్యారెక్టర్ కూడా చాలా బాగుంటుంది. అందరితో కలిసి పని చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**తెలుగులో నటించేటప్పుడు లాంగ్వేజ్ బ్యారియర్ ఉంటుంది కదా?**

తెలుగులో మాట్లాడటం ఒక బ్యారియర్. కాకపోతే డైలాగ్ విషయానికి వచ్చేటప్పటికి ముందుగానే ప్రిపరేషన్ ఉంటుంది. డైరెక్టర్ సాయి గారు టైమింగ్ విషయంలో చాలా కేర్ తీసుకున్నారు. తగినంత సమయాన్ని ఇచ్చారు చాలా సపోర్ట్ చేశారు. సాయిగారి స్ట్రెంత్ కామెడీ. షూటింగ్ సమయంలో కూడా ఆయన చాలా సరదాగా ఉంటారు. నవ్వుతూనే ఉంటారు. అదే సినిమాలో కూడా కనిపిస్తూ ఉంటుంది.

**ఈ క్యారెక్టర్ కోసం ఎలా ప్రిపేర్ అయ్యారు?**

ఈ సినిమాలో నాకు చాలా మంచి క్యారెక్టర్ ఉంది. ఈ సినిమా కోసం దాదాపు ఒక నెల రోజులు పాటు వర్క్ షాప్ చేశాం. క్యారెక్టర్ గురించి ప్రతిదీ అర్థం చేసుకున్నాను.

## ఫ్యామిలీ ఎంటర్‌టైన్మెంట్లో సరికొత్త లేయర్స్

హెచ్ ఎన్ జి సినిమాస్ ఎల్ ఎల్ పి బ్యానర్ పై ఉదయ్ శర్మ రచన దర్శకత్వంలో మహదేవ్ గౌడ్, నాగరత్న నిర్మాతలుగా నేడు ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సఃకుటుంబానాం. రామ్ కిరణ్, మేఘ ఆకాష్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్ర ప్రసాద్, హాస్య బ్రహ్మ బ్రహ్మానందం, శుభలేఖ సుధాకర్, సత్య, రాజశ్రీ నాయర్, రచ్చ రవి, గిరిధర్, తాగుబోతు రమేష్, భద్రం తదితరులు కీలకపాత్రలో పోషిస్తున్నారు. మణిశర్మ ఈ సినిమాకు సంగీతాన్ని అందించగా మధు దాసరి డిఓపిగా పనిచేశారు. ఎడిటర్‌గా శశాంక్ మలి చేశారు. నూతన సంవత్సర దినోత్సవ సందర్భంగా విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల నుండి మంచి ఆదరణ పొందింది. ఈ చిత్రాన్ని చూసిన హీరో దీక్షిత్ శెట్టి స్పందిస్తూ... ఒక సరికొత్త కాన్సెప్ట్ తో వచ్చిన చిత్రం సఃకుటుంబానాం.





## నారి నారి నడుమ మురారి నుంచి లక్కీ నెంబర్ భల్లే భల్లే

చార్మింగ్ స్టార్ శర్వా, రామ్ అబ్బరాజు దర్శకత్వంలో నటిస్తున్న హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ నారి నారి నడుమ మురారి జనవరి 14న థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై. లిమిటెడ్‌తో కలిసి రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయు, సాక్షి వైద్య కథానాయికలుగా నటిస్తున్నారు. చిత్ర బృందం మ్యూజికల్ ప్రమోషన్స్‌ని ప్రారంభించింది. విశాల్ చంద్రశేఖర్ స్వరపరిచిన ఫస్ట్ సింగిల్ భల్లే భల్లే విడుదలైంది. ఇది యంగ్ లవ్‌లోని హ్యాపీనెస్‌ని ప్రజెంట్ చేస్తోంది. హరిచరణ్ పాడిన, రామజో గయ్య శాస్త్రి రాసిన ఈ పాట విన్న వెంటనే ఆకట్టుకుంటుంది. శర్వా, సాక్షి పాత్రల మధ్య వుండే కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పాట ఒక విజువల్ ట్రీట్‌లా వుంది. కేరళలోని పచ్చని ప్రకృతి సౌందర్యం నేపథ్యంలో చిత్రీకరించిన ఈ పాట లోని ఫ్రేమ్‌లు, జంట మధ్య వికసిస్తున్న ప్రేమ అద్భుతంగా చూపించాయి.



# సూర్య సినిమా



## 'ద్రౌపది 2' నుంచి 'తారాసుకి..' సాంగ్

నేతాజి ప్రొడక్షన్స్, జిఎం ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ల మీద రిచర్డ్ రిషి హీరోగా సోల చక్రవర్తి నిర్మిస్తోన్నభారీ బడ్జెట్ చిత్రం 'ద్రౌపది 2'. ఇప్పటికే డిఫరెంట్ ప్రమోషనల్ యాక్టివిటీస్‌తో సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయి. సినిమాలో రిచర్డ్ రిషి హీరోగా ,రక్షణ ఇందుసుదన్ హీరోయిన్‌గా నటిస్తోంది. వీరి పాత్రలకు సంబంధించిన లుక్స్‌ను, నెల రాజె.. అనే పాటను విడుదల చేయగా సూపర్బ్ రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సినిమా నుంచి 'తారాసుకి..' అనే పాటను రిలీజ్ చేశారు మేకర్స్. ఇందులో మహ్మబీన్ తుగ్లక్ పాత్రలో నటిస్తోన్న చిరాగ్ జానీపై ఈ పాటను చిత్రీకరించారు. ఈ పాట కోసం భారీ సెట్ వేసి మరీ చిత్రీకరించారు. పీరియాడిక్ టచ్‌తో సాగే ఈ పాట మంచి బీట్‌తో ఆకట్టుకుంటోంది. జిబ్రాన్ సంగీత సారథ్యంలో చిత్ర దర్శకుడు మోహన్.జి రాసిన ఈ పాటను జిబ్రాన్, గోల్డ్ దేవరాజ్, గురు హరిరాజ్ ఆలపించారు. ఇంకా ఈ చిత్రంలో నట్టి నటరాజ్ ఒక కీలక పాత్రలో నటిస్తుండగా..వై.జి. మహేంద్రన్, నడోడిగల్ బరాణి, సరవణ సుబ్బయ్య, వెల్ రామమూర్తి, సిరాజ్ జానీ, దినేష్ లాంబా, గణేష్ గౌరాంగ్, దివి, దేవయానీ శర్మ, అరుణోదయన్ తదితరులు ఇతర పాత్రల్లో అలరించనున్నారు. ఫిలిప్ ఆర్. సుందర్ సినిమాటోగ్రఫీ అందించగా, గిబ్రాన్ సంగీతాన్ని అందించారు. యాక్షన్ సంతోష్, నృత్యాలను తనిక టోనీ యాక్షన్ సన్నివేశాలను డిజైన్ చేశారు. ఎడిటర్‌గా దేవరాజ్, ప్రొడక్షన్ డిజైనర్‌గా కమల్‌నాథన్ బాధ్యతలను నిర్వహించారు. పద్మ చంద్రశేఖర్, మోహన్.జి డైలాగ్స్ రాశారు. సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ద్రౌపది 2 నుంచి త్వరలోనే ట్రైలర్ రిలీజ్ చేసి, ఆడియో లాంచ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## సీతా పయనం నుండి అస్సలు సినిమా సాంగ్



మల్టీ టాలెంటెడ్ నటుడు, దర్శకుడు యాక్షన్ కింగ్ అర్జున్ దర్శకత్వంలో రాబోతున్న కొత్త సినిమా సీతా పయనం. శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్ పై తెరకెక్కుతున్న ఈ సినిమాలో యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ ప్రధాన పాత్రలో నటించగా.. నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. యాక్షన్ కింగ్ అర్జున్ కూడా ఓ ప్రత్యేకమైన పాత్రలో నటిస్తున్నారు. అతని మేనల్లుడు యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా మరో స్పెషల్ కామియో రోల్ పోషిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాను ఫిబ్రవరి 14న రిలీజ్ చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో చిత్ర ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టిన మేకర్స్.. తాజాగా ఈ సినిమా నుంచి అస్సలు సినిమా అనే సాంగ్ రిలీజ్ చేశారు. ఆహా ఓహో అంటాడు.. అందం నీదే అంటాడు అనే పదాలతో మొదలైంది ఈ సాంగ్.

## వాలెంటైన్స్ డే సందర్భంగా కపుల్ ఫ్రెండ్లీ

సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా కపుల్ ఫ్రెండ్లీ. ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ గా నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా



వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ మూవీ గా కపుల్ ఫ్రెండ్లీ సినిమా తెరకెక్కుతోంది. కపుల్ ఫ్రెండ్లీ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. హీరో హీరోయిన్స్ సంతోష్ శోభన్, మానస వారణాసి తమ సినిమా డేట్ అనౌన్స్ చేస్తూ రిలీజ్ చేసిన వీడియో ఆకట్టుకుంటోంది. తెలుగు, తమిళంలో కపుల్ ఫ్రెండ్లీ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044